1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
సోమవారం | సెప్టెంబర్ 18, 2023 | www.navatelangana.com

సర్పంచ్ కు ఘన సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్ గ్రామ పంచాయితీకి స్వచ్ఛ సర్వేక్షన్ జిల్లా అవార్డు వచ్చిన సందర్భంగా గ్రామ సర్పంచ్ సంధ్యారాణి నర్సింగంను ఎంపిటిసి కోల మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి గుగులోతు యాకూబ్ పాషా, ఉప సర్పంచ్ పెండ్లి రమేష్, వార్డు సభ్యులు ఆదివారం సర్పంచ్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.



అభివృద్ధితో ప్రజల హృదయాలను గెలుచుకుంటున్నాం



నవతెలంగాణ-మట్టెవాడ

అభివృద్ధితో ప్రజల హృదయాలను గెలుచుకుని ముందుకు పోతున్నామని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం 35వ డివిజన్ పుప్పాలగుట్ట ప్రాంతంలో ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి నుండి రూ.రెండు కోట్ల 83 లక్షలతో సిసి రోడ్లు డ్రైనేజీలు మరియు ఇతర అభివద్ధి పనులకు కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆదివారం శంకుస్థాపనతో పనులను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ గతపాలకులు హయాంలో రైల్వే గేట్ సెకండ్ ప్లాట్ ఫామ్ ప్రాంతమంతా అభివద్ధికి నోచికొలేదని ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చాకే ఈ ప్రాంతమంతా గొప్పగా అభివద్ధి చెందుతున్నదని నేడు ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి నుండి రెండు కోట్ల 83 లక్షలతో అభివద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని పనులు త్వరిగతిన పూర్తి అవుతాయని ఈ ప్రాంతమంతా అద్భుతంగా మారిపోతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్,డివిజన్ అధ్యక్షులు కానుగంటి స్వామి,డివిజన్ ముఖ్య నాయకులు,వివిధ డివిజన్ల అధ్యక్షులు హాజరయ్యారు.

ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-వరంగల్

బల్దియా లో ఆదివారం తెలంగాణ జాతీయ సమై క్యతా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భం గా నగర మేయర్ గుండు సుధా రాణి జాతీయ పతాకాన్ని ఎగురవేసి, వందనం సమర్పించారు.తెలంగాణ రాష్ట్రం కోసం అమరు లైన అమర వీరులకు మేయర్ నివాళులు అర్పి స్తూ ఆనాటి ఉద్యమ కారులకు, ప్రముఖులకు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఈకార్యక్రమంలో డెప్యూటీ మేయర్ రిజ్వానా శమీమ్ మసూద్, కార్పొరేటర్లు పల్లం పద్మ,,గుండు చందన పూర్ణచందర్, మరుపల్ల రవి, ఇమ్మడి లోహిత, బొంగు అశోక్, రమా తేజస్విని తో పాటు అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్ పాల్గొన్నారు. అనంతరం మేయర్ మాట్లా డుతూ75 వసంతాలు పూర్తి చేసుకొని 76వ వసం తంలోకి అడుగు పెడు తున్న శుభ సందర్భంగా నిర్వహిస్తున్న తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవానికి విచ్చేసిన అంద రికి హృదయ పూర్వక తెలంగాణ జాతీయ సమై క్యత దినోత్సవ శుభాకాంక్షలు. చరిత్రలో 1948వ సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీకి ఒక విశిష్టత ఉందన్నారు. తమ అక్షరాలతో ప్రజల్లో ఉత్తేజాన్ని నెలకొల్పిన సురవరం ప్రతాపరెడ్డి, ప్రజాకవి కాళోజీ, దాశరథి కష్ణమాచార్య, సుధాల హనుమంతు, షోయ బుల్లాఖాన్, బండి యాదగిరి వంటి. -సాహి తీమూ ర్తులకు ఈ సందర్భంగా ఘనమైన నివాళు లు అర్పిస్తున్నాను. జాతీయ సమైక్యత అంటే భౌగోళిక సమైక్యత మాత్రమే కాదని, ప్రజల మధ్య సమైక్యతవిభిన్న సంస్కతుల మధ్య సమైక్యత దేశం అనుసరిస్తున్న జీవనసూత్రం భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడడమే నిజమైన దేశభక్తి,75 ఏళ్ల స్వతంత్ర్య భారతంలో తెలంగాణ 60 ఏళ్ల పాటు అస్తిత్వం కోసం ఉద్యమిoచిందని నేడు స్వరాష్ట్రం అయి అన్ని రంగాల్లో అద్భుతమైన అభివృద్ధిని సాధిస్తూ అనతికాలంలోనే దేశంలో అగ్రగామి రాష్ట్రంగా రూపుదాల్చిందన్నారు.

వజ్రోత్సవాలకు ఎమ్మెల్యేలకు ఆహ్వానం



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న వజ్రోత్సవాలకు హాజరుకావాలని ఆదివారం వరంగల్ తూర్పు, పరకాల ఎమ్మెల్యేలను ఛాంబర్ ప్రతినిధులు ఆహ్వానించారు. ఆదివారం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి లను కలిసి శాలువాతో సత్కరించి ఉత్సవాలకు ఆహ్వానించారు. కార్యక్రమంలో చాంబర్ మాజీ అధ్యక్షుడు కటకం పెంటయ్య, ఉపాధ్యక్షుడు మొగిలి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి మాదూరి వేద ప్రకాష్ కోశాధికారి అల్లే సంపత్ కార్యవర్గ సభ్యులు హరినాథ్, రాజేశ్వర రావు, సుమన్, సంపత్, శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.

గృహలక్ష్మి ఇండ్లకు శంకుస్థాపన

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న గృహలక్ష్మి పథకం కింద మంజూరైన ఇండ్లకు ఆదివారం మండలం లోని ఏనుగల్ గ్రామంలో మొద్దు లలిత మరియు నల్లపు కళారంజని ఇండ్లకు స్థానిక సర్పంచ్ ధంశెట్టి సంధ్యారాణి ముగ్గు పోసి శంకుస్థాపన చేశారు.అలాగే మండలం లోని ఇస్లా వత్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని లబ్దిదారులకు గహలక్ష్మి పథకం ద్వారా మంజూరైన ఇండ్లకు సర్పంచ్ రమేష్,ఉప సర్పంచ్ పీర్య నాయక్ లు మగ్గుపోసి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగల్ ఎంపీటీసీ కొల మల్లయ్య, ఉప సర్పంచ్ పెండ్లి రమేష్,ఆయా గ్రామాల వార్డ్ సభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అధిక ధరలకు ఎరువులు అమ్మితే చర్యలు తప్పవు

నవతెలంగాణ-నడికుడ

మండల కేంద్రంలో హనుమాన్ ట్రేడర్స్ పంచనేని భాస్కర్ రావు, ఆగ్రోస్ ప్రియరంజన్, కవిత ఫెర్టిలైజర్ ప్రభాకర్ రావు, మండలంలోని వివిధ ఫెర్టిలైజర్ షాపులను పరకాల ఏవో శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏవో శ్రీనివాస్ మాట్లాడుతూ అధిక ధరకు ఏరువులను, పురుగుమందులను అమ్మితే ముఖ్యంగా యూరియ కొరత సష్టించకూడదని, ఫెర్టిలైజర్ షాప్ కు సంబంధించిన అన్ని రికార్డులు, లైసెన్స్ మైంటైన్ చేయాలని లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఫెర్టిలైజర్ యజమాలను హెచ్చరించారు. అలాగే రైతులు మీరు తీసుకునే ప్రతి ఎరువులకైనా, పురుగుమందులకైనా తప్పనిసరిగా బిల్లులను తీసుకొని ఎవరైనా అధిక ధరలకు అమ్మినట్లయితే మా దష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు.

తెలంగాణ రాష్ట్రం యావత్ భారతదేశానికి దిక్సూచి

శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్

నవతెలంగాణ-వరంగల్

అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం యావత్ భారతదేశానికి దిక్సూచిగా నిలిచిందని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ అన్నారు. ఆదివారం వరంగల్ ఐడిఓసీ మైదానంలో తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కు రించుకొని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముఖ్య అతి థిగా పాల్గొని జాతీయ పతాకం ఆవిష్కరించి, పోలీ స్ గౌరవ వందనం స్వీకరించారు.విద్యాశాఖ ఆధ్వ ర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సాంస్క తిక కార్యక్రమాలు ఇదేరా తెలంగాణ గీసుకొండ కేజీబీవీ విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శన, అలా గే వీరులారా వందనం బాలికల పాఠశాల కరీమా బాద్ విద్యార్థినులు ప్రదర్శన అనంతరం బాలికల ఉన్నత పాఠశాల క్రిస్టియన్ కాలనీ ప్రసన్న కూచి పూడి నత్యం చూపరులను ఎంతగానో ఆకట్టు కుంది.అనంతరం సాంస్కతి కార్యక్రమాల్లో పాల్గొ న్న విద్యార్థులకు ముఖ్య అతిథులు ప్రశంసా పత్రాలు అందించారు. ఈకార్య క్రమానికి నగర మేయర్ గుండు సుధారాణి , జెడ్ పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి, పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్,జిల్లా కలెక్టర్ పీ ప్రావిణ్య ,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ తూర్పు శాసనసభ్యులు నన్నపనేని నరేం దర్, నర్సంపేట శాసనస భ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అశ్విని తానా జీ వాకాడే, అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీవత్స, ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ హాజరైయ్యారు. రైతు సంక్షే మమే ధ్యేయంగా 24 గంటల విద్యుత్ అందించి 2 79,703 ఎకరాలలో పత్తి వరి మొక్కజొన్న కంది పెసర పసుపు మిర్చి తది తర పంటలు సాగు చేయడం జరుగుతుందని చెప్పారు.2022-23 యాసంగి కాలానికి గాను 1,43,750 మంది రైతు లకు రూ.132 కోట్లను, వానాకాలంనకు గాను 1,52, 499 మంది రైతులకు రూ.137 కోట్లను జమచేయడం జరిగిందన్నారు. రైతు భీమా ఇప్పటి వరకు 397 మంది రైతు కుటుంబాలకు ఒకొక్కరికి రూ. 6 లక్షల చొప్పున రూ.20 కోట్లను వారి నామినీ బ్యాంకు ఖాతాలో జమచేయడం జరిగిందన్నా రు. జనవరి 22 నుండి ఏప్రిల్ 23 వరకు మూడు విడతలుగా పంట నష్టం 4,224 మంది రైతులకు రూ. 1.71 కోట్ల చెక్కులను సంబంధిత రైతులకు అందించడం జరిగిందని, మార్చి 2023 లో 56,843 మంది రైతులకు రూ.61 కోట్లను మంజూ రైనవని తెలిపారు. జిల్లా లో ఇప్పటి వరకు 43, 863 పట్టా పాసుపుస్త కాలు పంపిణీ చేశామని చెప్పారు. 2023-24 సంవత్సరానికి 25,95,150 మొక్కలను నాటే లక్ష్యం ఉండగా లక్ష్యాన్ని మించి 29,79,491 మొక్కలను నాటి రాష్ట్రంలోనే వరం గల్ జిల్లా



ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. 816 చెరువులు క్రింద ఖరీఫ్ గాను 65,695 ఎకరము లకు నీరు, రబీకి గాను 35,923 ఎకరముల ఆయ కట్టుకు, దేవాదుల ప్రాజెక్ట్ క్రింద ఖరీఫ్ గాను 18 వేల ఎకరములకు, పాకాల చెరువు క్రింద ఈ ఖరీఫ్ లో 18,193 ఎక రములు, రబీ కింద 23,199 ఎక రములకు సాగునీరు ఇవ్వడం జరిగిందన్నారు. మిషన్ కాకతీయ ద్వారా ఇప్పటి వరకు 135.41 కోట్లతో చెరువుల మరమ్మ త్తులు చేయడం జరి గిందని, జిల్లాలో 14 చెక్ డ్యాముల గాను 8 చెక్ డ్యాముల పనులకు గాను 14.85 కోట్ల ఖర్చు చేసా మన్నారు.మిషన్ భగీరథ పథకం ద్వారా జిల్లాలో 11 మండలాలలో 711 అవాసాలకు, 921 ఓహెచ్ఎ స్ఆర్ ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని,131 4.33 కిలోమీటర్ల పైప్ లైను వేసి 1,27,135 ఇంట్రా విలేజ్ లో భాగం గా ఇంటిం టికి నల్లాల ద్వారా గోదావరి శుద్ధి జలాలను అంది స్తున్నామని వివ రించారు. కాకతీయ మెగా టెక్స్టై ల్ పార్క్ ద్వారా జిల్లాలోని సంగెం, గీసుగొండ మం డలాల్లోని చింతల పల్లి జాంపేట గ్రామాల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వము 1200 ఎకరాల్లో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ప్రత్యక్షంగా పరోక్షంగా 1.50 లక్ష మంది కార్మికులకు ఉపాధి అందనుందన్నారు. లెవెల్ ఆర్‌టీబీ నిర్మాణ పనుల్లో భాగంగా జిల్లాలో రూ.94 కోట్ల వ్యయంతో కాజీపేట, విజయవాడ, ఊకల్ వద్ద నిర్మిస్తున్న 4వ లైన్ పనులు నిర్మిస్తు న్నామని, 1,118 పనులకు రూ.35 కోట్లు మంజూ రు కాగా, 485 పనులు పూర్తి చేశామని విద్యా శాఖ ద్వారా మొదటి విడతలో 223 పాఠశాలను అభివద్ధికి గాను రూ.89.26 కోట్ల అంచనా వ్య యం తో పాఠ శాలలో మౌళిక సమపాయాలు కల్పించడం జరిగిందని,పట్టణ ప్రగతి కార్యక్ర మం లో రూ. 204 కోట్ల వ్యయంతో 533 అభివద్ధి పనులు చేపట్టగా రూ. 132 కోట్ల నిధులను వెచ్చించి వివిధ అభి వద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.

తెలంగాణలో సుభిక్ష పాలన చేస్తున్న సీఎం కేసీఆర్: ఎమ్మెల్యే చల్లా



ఘనంగా జాతీయ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-పరకాల

దేశంలో తెలంగాణ రాష్ట్రం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు సుభిక్ష పాలన అందిస్తున్నారని అన్నారు .ఆదివారం సెప్టెంబర్ 17 దినమును పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత కెసిఆర్ ఆదేశం సారం రాష్ట్రంలో తెలంగాణ జాతీయ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా జరిపించాలని ఆకాంక్షతో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పట్టణంలోని స్థానిక అమర ధామంలో నిజాం నిరంకుశ పాలనలో అమరులైన వీరుల త్యాగ త్యాగ ఫలాని స్మరించుకుంటూ జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో మన ప్రాంతం అనేక రంగాల్లో నష్టం జరిగిందని ముఖ్యంగా నిరుపేదలను ఘోరమైన రీతిలో దాడులు, మానభంగాలు చేసి చంపిన నీచ చరిత్ర అని వాటి గడియలను స్మరించుకుంటూ తెలంగాణ పోరాట యోధులు ఐక్యతగా ఏర్పడి నిజాం రజాకార్లను వెంబడించి వేటాడి తరిమి తరిమి కొట్టారు వాటి ఫలితమే ఈ దినోత్సవ వేడుకలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, టిఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌సీపీ నుండి బీఆర్ఎస్ లో చేరికలు

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో ఆదివారం హన్మకొండలోని నివాస క్యాంపు కార్యాలయంలో వైయస్సార్సీపి పార్టీ నుండి నడి కూడా మండలంలోని పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్సిపి పార్టీని వీడి టిఆర్ఎస్ లో చేరడంతో ఎమ్మెల్యే చల్లధర్మ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీని నమ్ముకున్న వారికి అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించడంతోపాటు అభివృద్ధి జరుగుతుందన్నారు.

స్ఫూర్తినందిస్తున్న జాతీయ సమైక్యత దినోత్సవం: ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ -నర్సంపేట

జాతీయ సమైక్యత దినోత్సవం దేశ ప్రజలకు స్ఫూర్తినందిస్తుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.ఆదివారం జాతీయ సమైక్యత దినోత్సవం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. జాతీయ జెండా ఎగరవేసి ఎమ్మెల్యే సమైక్యత దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడారు. దేశమంతా కలిసి ఉండాలి, అందరూ సమైక్యత భావంతో జీవించాలనే సంకల్పంతో ఆనాడు హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేశారన్నారు. భారత ప్రజాస్వామ్య స్ఫూర్తికి, రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ చూపెట్టే శ్రద్ధకు, గౌరవానికి ప్రతీకగా నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ సమైక్యత దినోత్సవాన్ని నిర్వహించడం ఎంతో శుభపరిణామన్నారు. ఏ లక్ష్యాల కోసం తెలంగాణను సాదించామో అదే లక్ష్యాల సాధనలో ఈరోజు భారతదేశంలోనే అత్యంత స్ఫూర్తిదాయకమైన పరిపాలన ముఖ్యమంత్రి కేసీఆర్ అందించడం పట్ల ప్రజలు జేజేలు పలికుతున్నారని తెలిపారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజనీ కిషన్, బీఆర్ఎస్ నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, లెక్కల విద్యాసాగర్ రెడ్డి,



పట్టణాధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ భాద్యులు, కౌన్సిలర్లు, పట్టణ కమిటీ భాద్యులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డ పెళ్లికి ఆసరాగా కల్యాణలక్ష్మి: ఎమ్మెల్యే చల్లా



నవతెలంగాణ-సంగెం

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్లకు ఎంతో ఆసరాగా ఉంటూ అండగా నిలిచిందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం సంగెం మండలంలోని పలు గ్రామాలకు చెందిన 76 మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు గాను రూ76లక్షలకు పైగా విలువచేసే చెక్కులను హనుమకొండలోని ఆయన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...సీఎం కేసీఆర్ తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశానికి మార్గదర్శిగా నిలిచారని అన్నారు.పేదలకు పెద్దన్నగా, కల్యాణలక్ష్మితో ఆడబిడ్డలకు మేనమామలాగా సీఎం కేసీఆర్ ఆదుకుంటున్నారని అన్నారు.స్వరాష్ట్రంలో ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. తొమిదేండ్లలో ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు.ప్రతి వర్గానికి ఏదో ఒక రూపంలో న్యాయం జరుగుతుందని అన్నారు.మంచి చేస్తున్నబీఆర్ఎస్ ప్రభుత్వానికి గ్రామాలల్లో ప్రతి పక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను మహిళలు తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, జడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి మండల రైతు బంధు కన్వీనర్ కందగట్ల నరహరి సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి,సర్పంచులు బాబు, కిషోర్, ప్రభాకర్, కుమారస్వామి, రమా శ్రీనివాస్, మంగ్యా నాయక్, ఎంపీటీసీలు నరసింహస్వామి, దుర్గారావు, మల్లయ్య, పద్మ శ్రీనివాస్, పావని యుగంధర్, ఆర్డిఓ వాసుచంద్ర, తహశీల్దార్ రాజకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పసునూరి సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు జగదీష్

నవతెలంగాణ-కాశిబుగ్గ

భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణలో సాగిన సాయుధ పోరాటాన్ని అధికార బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు వక్రీకరిస్తున్నాయని సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు జగదీష్ మండిపడ్డారు. ఆదివారం దేశాయిపేటలో సిపిఎం వరంగల్ జిల్లా కమిటీ సభ్యుడు అక్కినపల్లి యాదగిరి అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభకు జగదీష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు సాగించిన పోరాటాన్ని బిజెపి హిందూ ముస్లిం కొట్లాటగా చూపించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. . దొరల అరాచకాలకు వ్యతిరేకంగా, వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టులు నాలుగువేల గ్రామాలలో భూ పోరాటం నిర్వహించి 10లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పోరాటంలో వందలాది మంది వీరులు తమ ప్రాణాలను అర్పించినట్లు తెలిపారు. కమ్యూనిస్టుల పోరాటం వల్లనే హైదరాబాద్ సంస్థానం సెప్టెంబర్ 17న భారత ప్రభుత్వం విలీనమైందన్నారు. ఈకార్యక్రమంలో సీపీఎం వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య, కాశిబుగ్గ ఏరియా కమిటీ కార్యదర్శి ఎండి బషీర్, స్థానిక నాయకులు రవిరాకుల ప్రసంగి, కళావతి, చిలువేరు సుస్మిత, శైలజ, రాజలింగం, ప్రమోద్, సలీం, ఎస్కే పాషా, రవి, నాగరాజు,ఉమా, శ్రీను, రాజు, మల్లికార్జున్ పాల్గొన్నారు.



ఘనంగా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు

నవతెలంగాణ-నల్లబెల్లి

తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలోని మారెల్లి కుమారస్వామి స్థూపం వద్ద సిపిఎం మండల పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తూ నినాదాలు చేశారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి కడియాల మనోహర్ మాట్లాడుతూ దున్నే వాడికి భూమి, వెట్టి చాకిరి పోవాలని ఎదురు తిరిగి పోరాడి సాధించిన ఫలితమే తెలంగాణ. సాయుధ పోరాటంలో ప్రాణ త్యాగాలు చేసిన తెలంగాణ అమరవీరులను స్మరిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బోడిగే సమ్మయ్య, నారాయణస్వామి, గంగారపు లింగయ్య, రాజేష్, రాజయ్య, మల్లారెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని లేంకాలపల్లి, దస్తగిరిపల్లి ఇతర గ్రామాల నుండి కాంగ్రెస్ బిజెపి ఇతర పార్టీలకు చెందిన 50 కుటుంబాలు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిక. తెలంగాణ రాష్ట్రంలో, నర్సంపేట నియోజకవర్గంలో రోజురోజుకు జరుగుతున్న అభివద్ధిని చూసి మండలంలోని ఇతర పార్టీలకు చెందిన నాయకులు పెంబర్తి మల్లయ్య, లద్దునూరి లక్ష్మణ్, కుమ్మరి సంపత్, తప్పల్ల సుభాష్, నత్తి లింగయ్య, మంద ఉప్పలక్క, కన్న నరసయ్య, బండి రమేష్, బోయిని సురేష్, హరీష్, కొత్తపల్లి అఖిల్, కొలిపాక శ్రీకాంత్, బల్ల ఫణిందర్, తదితరులు బీఆర్ఎస్ లో చేరుతున్నారని నల్లబెల్లి మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. నర్సంపేట నియోజకవర్గం లో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ప్రతిపక్షం లేకుండా నియోజకవర్గం బీఆర్ఎస్ బాట పడుతుందని పిఎసిఎస్ డైరెక్టర్ చెట్టుపల్లి మురళీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ ఇన్చార్జిలు, తదితరులు పాల్గొన్నారు.

జంక్షన్ కు చత్రపతి శివాజీగా నామకరణం



నవతెలంగాణ-మట్టెవాడ

నైజాం నవాబు పాలన నుండి విముక్తి పొంది బారత దేశంలో ఐక్యం అయినా తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని అదే స్ఫూర్తితో 80 ఫీట్ రోడ్డు జంక్షన్ కి చత్రపతి శివాజీ జంక్షన్ గ నామకరణ ఉత్సవంతో పాటు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని చత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో . ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి కార్యాలయం ముందు చత్రపతి శివాజీ కమిటీ గౌరవ సలహాదారులు గుండా ప్రభాకర్ గుప్తా చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. తెలంగాణ విమోచన దినోత్సవం ఎలా ఏర్పడిందని భారత ప్రభుత్వం తీసుకున్న సైనిక, చర్య సర్దార్ వల్లభాయ్ పటేల్ , అంకుటిత దీక్ష తో తెలంగాణ ప్రజల బానిస సంకెళ్ల ఎలా తెగాయి అనేదానిపై బాల సత్యనారాయణ పోకల రమణ, నవీన్లు సవివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ అధ్యక్షులు తౌటం గోపి, చైర్మన్ పోకల రమణ, కార్యదర్శి వేల్పుగొండ రవీందర్, కోశాధికారి రామగిరి మోహన్ బాబు ,శశిధర్, ఎర్రగొల్ల శ్రీనివాస్ , భరత్ వీర ,పాల సత్యనారాయణ, శ్రీనివాస్, శ్రీకాంత్ ,కష్ణ, రమేష్, తీగల శ్రీనివాస్ ,కుదిరామ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను ప్రోత్సహించేందుకు జానపద మహోత్సవాలు



నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కతిక శాఖ సౌజన్యంతో పర్వతగిరి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కరుణశ్రీ ఈవెంట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డం రాజశేఖర్ (కరుణాకర్)ఆధ్వర్యంలో జానపద మహెూత్సవాలు 2023 ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్వతగిరి పట్టణ ప్రధాన రహదారుల్లో ర్యాలీ నిర్వహించారు.జానపద మహెూత్సవాలు 2023 లో భాగంగా నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ కమల, పర్వతగిరి గ్రామ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రత్యేక తెలంగాణను కొట్లాడి తెచ్చుకున్నామన్నారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చాకే సీఎం కేసీఆర్ పాలనలో కళాకారులకు గుర్తింపు వచ్చిందని చెప్పారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్యమైన కళాకారుల పేరిట అవార్డులు అందజేసి రాష్ట్రంలోని కళాకారులని గుర్తింపునివ్వడమే కాదు. వారిని సన్మానించి ముఖ్యమంత్రి కేసీఆర్ భరోసా కల్పించారన్నారు.ఈ సందర్భంగా కరుణశ్రీ ఈవెంట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డం రాజశేఖర్ (కరుణాకర్) మాట్లాడుతూ నిత్యం ఏదో ఒక పనితో ఒత్తిడికి లోనయ్యే ప్రజలు, పుస్తకాలతో కుస్తీ పడే చిన్నారులు సెలవు రోజుల్లో వినోదాన్ని కోరుకుంటారన్నారు.ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడుతా యన్నారు.ఈ కార్యక్రమంలో పర్వత గిరి ఎంపిటిసి మాడుగుల రాజు, మాజీ జడ్పీటిసి పంతులు నాయక్, జెడ్పి కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ సర్వర్, ఇస్లావత్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఇస్లావత్ రమేష్, పర్వతగిరి ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగు కుమార్,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టి బెదిరించడం పెద్ది నైజం

నవతెలంగాణ-చెన్నారావుపేట



ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టి బెదిరింపులకు గురిచేయడం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, నైజమని బహుజన సమాజ్ పార్టీ నర్సంపేట ఇన్చార్జి గుండాల మదన్ కుమార్ విమర్శించారు. ఆదివారం మండల పరిధిలోని జల్లి గ్రామానికి చెందిన ఉద్యమకారులు అక్రమ కేసులు పెట్టి రిమాండ్ కు తరలించిన తొగరు చెన్నారెడ్డి, ఎంపీపీ బాదావత్ విజేందర్ ల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాజకీయంగా ఆదుకున్న కుటుంబానికీ అన్యాయం చేసిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తిన్న ఇంటి వాసాలు లెక్కపెట్టే నీకు రాజకీయ పతనం మొదలైందని హెచ్చరించారు. పేదలకు జరుగుతున్న అన్యాయాన్ని, దళితులకు జరుగుతున్న దళిత బంధు దోపిడిని , రైతుల ఇన్స్ టే సబ్సిడీలో జరుగుతున్న అక్రమాలపై ప్రశ్నించినందుకు బెదిరింపులకు గురి చేస్తూ అక్రమ అరెస్టులకు భయపడే ప్రసక్తి లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఇన్చార్జి బుర్రి సాగర్,బీఎస్పీ మండల కన్వీనర్ ఒంటరి రాములు, మంచాల హరీష్, వెంకటేశ్వర్లు, కర్రె శ్రీనివాస్, చందు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ముల్కలగూడెం ఉత్సవ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఐనవోలు

ముల్కలగూడెం బొడ్రాయి, ధ్వజస్తంభ, దుర్గామాత ఉత్సవ కమిటీని గ్రామ సర్పంచ్ బండి పర్వతాలు అధ్యక్షతన నూతన ఉత్సవ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా ఐదుగురిని , కమిటీ సభ్యులు గా 20 మంది ఎన్నుకోవడం జరిగింది. ఈ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా సర్పంచ్ బండి పర్వతాలు, అధ్యక్షులుగా జున్ను ఐలయ్య,ఆలయ కమిటీ చైర్మన్ గా గుండెకారి కరుణాకర్, కమిటీ సభ్యులుగా ఉప సర్పంచ్ నాయిని రమేష్,బేతి భూపాల్ రెడ్డి,ఆకారపు శ్రీనివాస్,ఆకారపు చెన్నమలు,బోయిని రాజు,జక్కుల వినీత్,సకినాల భాస్కర్,బైకన్ ఉప్పలయ్య, గుండెకాయ మహేందర్, గుండెకారి రాజు, కుసుంబా కోటేశ్వరరావు, కందుగల రాజేశ్వరరావు,గుండెకారి రాజయ్య,రూపి రెడ్డి రవీందర్ రెడ్డి,బైరి సత్యనారాయణ,బైరి రవి,శ్రీరామోజు సతీష్, పాలడుగుల కష్ణమూర్తి,రామిండ్ల వెంకటస్వామి,బోల్ల వెంకటస్వామి,గువ్వల వెంకటేష్, కొనకటి రాఘవులు,ఎండి సలీం, ఎండి మీరా మోహ్దీన్ ని ఎన్నుకున్నారు.

పరకాల లో కొండా మురళి నీ భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

నవతెలంగాణ-ఆత్మకూర్



మాజీ మంత్రి,ఎమ్మెల్సీ కొండా సురేఖ-మురళీధర్ రావు ను పథకాల నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని మాజీ ఎంపీపీ బీరం సునంద సుధాకర్ రెడ్డి,ఆత్మకూర్ సర్పంచ్ ఉత్తమ రాష్ట్ర అవార్డు గ్రహీత పర్వతగిరి రాజు అన్నారు. ఆదివారం హైదరాబాద్ తుక్కుగుడా లో తలపెట్టిన కాంగ్రెస్ పార్టీ విజయభేరి మహాసభకు మండలంలోని అన్ని గ్రామాల నుండి భారీ ఎత్తున తరలి వెళ్లారు. అనంతరం వారు మాట్లాడుతూ దళిత బంధు,మూడెకరాల భూమి, డబుల్ బెడ్రూమ్ ఇండ్లు, నిరుద్యోగ భతి ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. పాక్స్ చైర్మన్ ఏరుగొండ రవీందర్,గుడిపాటి శ్రీధర్ రెడ్డి,బోరిగం స్వామి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, గ్రామ అధ్యక్షులు బయ్య కుమారస్వామి, వివిధ గ్రామాల అధ్యక్షులు, యువజన నాయకులు పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున తరలి వెళ్లారు.

సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి: సీపీఎం



నవతెలంగాణ-హన్మకొండ

భూమి కోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో నేడు పాలిస్తున్న పాలకులపై పోరాడాలని, అదేవిధంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్నా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ లకు బుద్ధి చెప్పాలని సీపీఎం హన్మకొండ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కాళోజీ సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు సీపీఎం హన్మకొండ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా సీపీఎం హన్మకొండ కార్యదర్శి వర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి, సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ హాజరై మాట్లాడారు. జగీర్దార్లు రజకార్లకు వ్యతిరేకంగా పోరాడింది కమ్యూనిస్టులేనని, అసలు సాయధ పోరాటం చేసే సమయంలో లేని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ లు ఓట్లు సీట్ల కోసం సాయధ పోరాట పటిమను నిసిగ్గుగా బరితెగించి పోటాపోటీగా నిర్వహించడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టు పార్టీలే అన్నారు. పదిలక్షల ఎకరాల భూమి పంచిన ఘనత కమ్యూనిస్టులదే అన్నారు. బీజేపీ గొప్పగా చెబుతున్న పటేల్ సైన్యాలు 2500 మందిని కాల్చి చంపారని, తెలంగాణలో ప్రతి అంగుళం భూమి కమ్యూనిస్టు రక్తంతో తడిసిందని అన్నారు . తెలంగాణలో 10 లక్షల ఎకరాల హక్కు కల్పించేదాకా పోరాడింది కమ్యూనిస్టులే అని అన్నారు.ఆ పోరాటంలో నాలుగు వేల మంది ప్రాణాలు అర్పించి, 50 వేలమంది చిత్రహింసలు పడి కారాగాలకు వెళితే కమ్యూనిస్టులు ప్రస్తావన రాకుండా ఉత్సవాలు జరిపే నీచ బుద్ధి బీజేపీ అని ఈ కుట్రలు కుతంత్రాలు తెలంగాణ గడ్డపై చెల్లవని, నాటి అమరుల ఆశయాలను, పోరాటాల లక్ష్యాలను ముందుకు తీసుకెళ్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దూడపాక రాజేందర్, నోముల కిషోర్, కంచర్ల కుమరస్వామి, అలకుంటా మల్లయ్య, పల్లకొండ శ్రీకాంత్, సప్పిడి మనోహర్, సాంబరాజు శ్వేతా, పగిడే రాణి, సుధాకర్,భారతి, ముసపురి కష్ణ, జాడ రమేష్, సంపత్, స్రవంతి, చామంతి, దుర్గ, అనిత, కావ్యశ్రీ, విజయ, సుకర్ణ, స్రవంతి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

భూములను ఆక్రమించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

దళిత సమాధుల భూములను ఆక్రమించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, మా భూములు మట్టి మాఫియా అరికట్టి మా భూమి మాకు ఇప్పించాలని మండలంలోని రాపాకపల్లి గ్రామానికి చెందిన కొట్టే సురేందర్, కొట్టే బాబు, కొట్టే వీరన్న, కొట్టే చిరంజీవి ప్రభుత్వాన్ని, ప్రజా ప్రతినిధులను అధికారులను కోరారు. శనివారం రాపాక పల్లి గ్రామంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. రాపాకపల్లి గ్రామము మడిపల్లి శివారులోని సర్వే నంబర్ 499, 500 సర్వే నంబర్లు దాదాపు 6ఎకరాలు 20 గంటల మా తాతల తండ్రుల కాన్నాలి వస్తున్న భూమి ఉన్నది.ఈ భూమిని కొందరు అక్రమార్కులు అన్యకాంతం చేస్తూ, రాత్రికి రాత్రి దొంగతనంగా అక్రమంగా మట్టిని తరలిస్తూ ఉన్నారని ఆరోపించారు. ఇప్పటివరకు మా తాతల తండ్రుల సమాధులు కూడా ఉన్నాయన్నారు.వాటిని కూడా అక్రమార్కులు తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.ఎలాంటి సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్, తహిల్దర్,పోలీస్ అధికారులను అగ్రహించిన సమస్య సమస్యగానే ఉందన్నారు. మా దళితుల భూములను మాకు ఎపించలని కోరారు.లేని పక్షంలో ఉద్యమాల నిర్వహించేయనా మా మాకు ఇప్పించాలని ఈ సందర్భంగా సమావేశంలో కొట్టే వెంకటయ్య, కొట్టే సురేందర్, కొట్టే అనిల్, కొట్టే భాగ్యమ్మ, కొట్టి ఎలీషా, కొట్టే రత్నమ్మ, కొట్టే మనీలా, కొట్టి అమత, కొట్టే కొమరమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సర్పంచ్‌కి తోడుగా ఉంటాం

నవతెలంగాణ-ఆత్మకూర్



ఆత్మకూరు మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ పర్వతగిరి రాజు కు గ్రామ ప్రజలు, యువత ఎల్లపుడు తోడుగా ఉండి అభివృద్ధికి సహకరిస్తామని పాక్స్ చైర్మన్ ఎరుగొండ రవీందర్ గౌడ్,డైరెక్టర్ జయపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం గ్రామ పంచాయితీలో తెలంగాణ జాతీయ సమైఖ్యత దినోత్సవం పురస్కరించుకొని సర్పంచ్ రాజు కు జిల్లా మరియు రాష్ట్ర స్థాయి ఉత్తమ గ్రామ పంచాయితీ అవార్డు వచ్చినా సందర్భంగా శాలువాతో సన్మానించి బొకే అందించి మాట్లాడారు. గ్రామానికి ఇలాంటి అవార్డులు మరెన్నో తెచ్చి గ్రామాన్ని ఇంకా అభివద్ధి చేయాలనీ జాతీయ అవార్డు కూడా వచ్చేటట్టు కషి చేయాలనీ అభినందనలు తెలిపారు.గ్రామా అభివద్ధికి పార్టీలకతీతంగా ప్రజలు, యువత సాహయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, గ్రామ అధ్యక్షులు బయ్య, ఎస్సీ సెల్ నాయకులు బరుపట్ల కిరీటి, నియోజకవర్గ ఓబీసీ కోఆర్డినేటర్ బయ్య తిరుపతి,మాజీ సర్పంచ్ సామెల్,యూత్ నాయకులు తనుగుల సందీప్,రాజ్ కుమార్, వార్డు సభ్యులు కాడబోయిన రవి,పొదిల సదయ్య శరీఫ్ ,అయోధ్య గ్రామ ప్రజలు,యూత్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మెట్టుగుట్టపై స్వచ్ఛ సర్వేక్షన్..

నవతెలంగాణ-కాజీపేట

ఓరుగల్లు మహా నగరం లో అతి ప్రాచీనమై, దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి,సీతా రామచంద్ర స్వామి దేవస్థాన ప్రాంగణంలో ఆదివారం స్వచ్ఛ సర్వెక్షన్ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా నగర మేయర్ గుండు సుధారాణి హాజరై మెట్టు రామలింగేశ్వర స్వామి వారిని దర్శించి, ప్రత్యేక అభిషేకాలు, రామాలయంలో సీతా రామచంద్ర స్వామికి ప్రత్యేక అర్చనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె ఇటీవల కురిసిన వర్షాలకు గుట్ట ప్రాంగణంలోని పోచమ్మ గుడి నుండి గుట్ట పైకి వెళ్లే రహదారి బతుకమ్మ కుంట వద్ద పాడైనందున వాహనాలు గుట్ట పైకి రావడానికి ఇబ్బందిగా ఉన్నదని, అట్టి రహదారి మార్గముని మరమ్మత్తు చేయించాలని ఆలయ సిబ్బంది కోరగా అట్టి ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయ అభివద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని, భక్తుల సౌకర్యార్థం గుట్ట పైకి వాహనాలు రావడానికి రోడ్డు మరమ్మతులు చేయిస్తామన్నారు.ఈ కార్యక్రమం ఆలయ కార్యనిర్వహణాధికారి శేష భారతి, చైర్మెన్ దువ్వ నవీన్, అర్చకులు పరాశరం విష్ణు వర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారాయణ శర్మ, కార్పొరేటర్లు మునిగల సరోజన కరుణాకర్, ఆవాల రాధిక రెడ్డి,ధర్మకర్తలు నార్లగిరి కుమారస్వామి, చింతకుంట్ల భూపాల్ రెడ్డి, బుర్ర సంధ్యారాణి, ఓర్సు రాజు, పెద్ది ప్రభాకర్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్వరాష్ట్రమై తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుంది

జాతీయ సమైక్యత దినోత్సవంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం

నవతెలంగాణ-హనుమకొండ

76 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో తెలంగాణ 60 సంవత్సరాల పాటు అస్తిత్వం కోసం ఉద్యమించింది నేడు స్వరాష్ట్రమై అన్ని రంగాల్లో అద్భుతమైన అభివద్ధిని సాధిస్తూ అనతి కాలంలోనే దేశంలోనే అగ్రగామిగా రాష్ట్రం అభివద్ధి సాధిస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆదివారం తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురష్కరించుకొని హనుమకొండలోని పోలీసు పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేసిన అనంతరం దాస్యం ప్రసంగించారు. తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర సమరయోధులకు, ప్రజా ప్రతినిధులకు ,మేధావులకు, తెలంగాణ ఉద్యమకారులకు, విద్యార్థిని విద్యార్థులకు జర్నలిస్టులకు జిల్లా ప్రజలందరికీ హదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. భారతదేశంలో ఈరోజు కనిపిస్తున్న పరిపాలన స్వరూపంలో ఎప్పుడూ లేని విధంగా అన్ని రంగాల్లో అగ్రగామిగా దూసుకుపోతుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి సంక్షేమ పథకాలను జిల్లా పురోగతిని వివరించారు

వ్యవసాయ శాఖ:

రైతు బంధు పథకం ద్వారా జిల్లాలో రైతన్నకి ప్రతి ఎకరాకు 5000 చొప్పున పెట్టుబడిగా ఈ వానాకాలం ఇప్పటివరకు 1,43 వేల 913 మంది రైతులకు 132.56 కోట్ల రూపాయల పంట పెట్టుగా ఇవ్వడం జరిగిందని రైతు భీమా పథకం ద్వారా ఇప్పటివరకు 2022- 23 సంవత్సరంలో బీమా కాలానికి 335 మంది రైతు కుటుంబాలకు 17 కోట్ల రూపాయలు మంజూరు చేసామన్నారు.

పౌరసరఫరాల శాఖ:

జిల్లాలో దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న 2 లక్షల 28 వేల 207 తెల్ల రేషన్ కార్డుదారులకు ఒక్కరికి ఆరుకులను చొప్పున అంతియోదయ ఆహార భద్రత కార్డులకు 35 కిలోలు అన్నపూర్ణ కారుదారులకు పరిధిలో చెప్పిన బియ్యం అందిస్తున్నామని జిల్లాలో 11 1సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు ప్రతినెల 1579.87 టన్నుల బియ్యాన్ని మధ్యాహ్న భోజన పథకం ద్వారా 572 పాఠశాలల విద్యార్థులకు 455.40 టన్నుల బియ్యం అందించి వారి పౌష్టికాభివద్ధికి తోడ్పడుతున్నామన్నారు.

విద్యాశాఖ:

2023 - 24 విద్యా సంవత్సరానికి 42,304 మంది విద్యార్థులకు యూనిఫామ్ డ్రెస్సులకు అందించమని మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా 176 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించమన్నారు.



అలాగే జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ తెలంగాణకు హరితహారం, ఆసరా పెన్షన్లు, షెడ్యూల్డ్ కులముల అభివద్ధి శాఖ, మైనారిటీ సంక్షేమం, కార్మిక శాఖ ,గిరిజన సంక్షేమ శాఖ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, ఉద్యానవన శాఖ, పరిశ్రమల శాఖ, మెప్మా ఇలా అన్ని ప్రభుత్వ పథకాలు ద్వారా లక్షలాదిమంది పేదలకు సహాయం అందిస్తున్నామని అలాగే ఈ సంవత్సరం గహలక్ష్మి పథకంలో సొంత స్థలం మరియు ఆహార భద్రత కార్డు కలిగి ఉన్న పేద లబ్దిదారులకు ఒకరికి మూడు లక్షల చొప్పున జిల్లాకు 8400 గహాలు కేటాయించామని తెలిపారు.

దళిత బంధు:

అట్టడుగు ఎస్సీ కులాల లబ్ధిదారులకు ఒక్కరికి పది లక్షల అందించే మహత్తర పథకం దళిత బంధు ఏ విధమైన బ్యాంకు గ్యారంటీ లేకుండా ఒక్కో కుటుంబానికి 10 లక్షలు అందజేసే మహత్తర పథకం దళితమంది పథకం అని ఇప్పటివరకు దళిత బంధు పథకం ద్వారా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో 4182 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి తొమ్మిది లక్షల 90 వేల చొప్పున 114 కోట్ల ఒక లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేశామని అన్నారు. ఆనాడు తెలంగాణ సమస్త జనులు ఏకమై చేసిన పోరాట పటిమ చరిత్రలో నిలిచిపోయిందని సకల జనులు విశ్వాసంతో తెలంగాణ సాధిస్తున్న అభివద్ధిని ఇలాగే కొనసాగిస్తూ జాతీయ సమైక్యత దినోత్సవ స్ఫూర్తితో జాతి సమగ్రతను నిలబెట్టుకుంటూ ప్రజల మధ్య ఐక్యతను చదరనివ్వకుండా కాపాడుకుందాం అని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నగర సి.పి. ఏ.వి.రంగనాథ్, జిల్లా కలెక్టర్ శ్రీమతి సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ సి. హెచ్.మహేందర్ జీ, ట్రైనీ కలెక్టర్ శుద్ధ శుక్లా, జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి: చీఫ్ విప్ దాస్యం



స్కిల్ డెవలప్‌మెంట్ కోసం ప్రతి జిల్లాకు కార్మిక భవన్

నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఒకవైపు సంక్షేమం, మరొక వైపు అభివద్ధి కార్యక్రమాలు చేస్తూ సమాజంలో ఉన్నటువంటి పేద,బడుగు, బలహీన వర్గాల అభివద్ధి కోసం అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అమలుపరుస్తూ, ప్రత్యేకించి భవన నిర్మాణ కార్మికుల కోసం అనేక పథకాలు చేపట్టినటువంటి ప్రభుత్వం దేశంలో ఉన్నది అంటే అది తెలంగాణ ప్రభుత్వం, కేసీఆర్ ప్రతి ఏటా నిర్వహించే కార్మిక మాసోత్సవం సాధించిన ఘనత ఈ కార్మిక ఆత్మగౌరా భవనాలు అని అన్నారు. కార్మికుల అభివృద్ధి కోసం కార్మిక భవనాలు నిర్మాణం చేస్తున్నామన్నారు.వరంగల్ జిల్లాలో ఉన్న కార్మిక వర్గం అంతా కూడా కార్మికుల ఆత్మగౌరవ భవన నిర్మాణం కావాలి, కార్మిక భవన్ ఏర్పాటు చేయాలంటే కేవలం వరంగల్ కే కాదు, హనుమకొండకే కాదు, తెలంగాణ ప్రాంతమంతా కూడా ప్రతి జిల్లాకు ఒక కార్మిక భవన్ ఏర్పాటు చేయాలని చెప్పి, మరి స్థలాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.భవన నిర్మాణానికి సరిపడా నిధులు తీసుకొచ్చే బాధ్యత నాదేనని అన్నారు.అనేకమంది కార్మిక సంఘం వాళ్ళందరూ కూడా ఈ స్థలంలో భూమి పూజ నిర్వహించడం జరిగిందన్నారు.అతి త్వరలో ఇక్కడ ప్రభుత్వమే బ్రహ్మాండంగా కార్మిక కుటుంబాలు శుభ కార్యక్రమాలు చేసుకోవడానికి, కార్మిక సమస్యలు చర్చించుకుంటానికి అనుగుణంగా, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా కూడా కార్మిక పిల్లలకు నైపుణ్యాలు నేర్చుకునే విధంగా ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు.ఇది ఒక పవిత్ర భవనంగా,అందరు కూడా ఆత్మగౌరంభావంతో ఉండి,కార్మికుల పిల్లలందరూ కూడా డెవలప్మెంట్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఈరోజు ఒక తాపీ పట్టిన మేస్త్రి,వారి కుటుంబంలో మరొక్కసారి తాపీ పట్టకుండా చేసే కార్యక్రమమే ఈ కార్మిక భవన్. కార్మికుల అన్ని సమస్యలు చర్చించుకోవడంతో పాటు ప్రభుత్వ పథకాలు అన్ని కూడా అమలు చేసే విధంగా తోడ్పడుతుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు మామిండ్ల రాజు, నెక్కొండ కవిత కిషన్, గుంటి రజిత శ్రీనివాస్, కార్మిక నాయకులు మల్లేశం, బిక్షపతి, రాజు, సాధిక్, సారంగపాణి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట లక్ష్య సాధనకై పోరాడాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి పిలుపు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రైతాగ సాయుధ పోరాటం నైజం,ఫ్యూడల్ పాలనను అంత మొందించి ఈ ప్రాంత ప్రజలను వెట్టి చాకిరి ,సామాజిక అణిచివేత నుండి విముక్తి చేసి భూమిని పంపిణీ చేసిన గొప్ప పోరాట స్ఫూర్తిని తీసుకొని భూస్వామి వ్యవస్థను కూకటి వేళ్లతో పేకలించెలా పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి ప్రజలకు పిలుపునిచ్చారు.ఈరోజు హనుమకొండలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా డబ్బాల సెంటర్ నుండి కేయూ ఫస్ట్ గేట్ వరకు డప్పు చప్పులతో భారీ ర్యాలీ సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈర్యాలీలో ముఖ్యఅతిథిగా చక్రపాణి పాల్గొని మాట్లాడుతూ. ప్రభుత్వ భూములను కొంతమంది రియల్ ఎస్టేట్ లు ఆక్రమిస్తున్నారు. ప్రభుత్వ భూములను రక్షించాలి. లేకుంటే పేదలకు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సాయుధ పోరాట లక్ష్యాలు ఇంకా మిగిలిపోయే ఉన్నాయని ఆ లక్ష్య సాధన కోసం ఉద్యమించడమే సాయుధ పోరాట అమరవీరులకు ఘనమైన నివాళులర్పించడమని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పెండ్యాల రవి,గాదె రమేష్, సందీప్, హరీష్ ,వినోద, అనుష, రవి, సాంబరాజు ,రమేష్ ,సదానందం ,శ్రీను ,రాధా, కళ్యాణి, సూర్యనారాయణ, పుష్ప, రాజయ్య అనురాధ, అరవింద్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



సమాజంలో ఉపాధ్యాయుడి పాత్ర కీలకం: చీఫ్ విప్ దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

యూనివర్సిటీ క్రాస్ రోడ్ లో గల విద్యారణ్యపురిలోని భారతి విద్యా భవన్ పాఠశాలలో ఆదివారం హడుప్స వారి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు వి. జనార్ధన్ సభాధ్యక్షతన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈరోజు జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా అనేక కార్యక్రమాలు ఉన్నప్పటికిని ఇక్కడికి హాజరు కావడం జరిగిందన్నారు. ప్రైవేటు,ప్రభుత్వ పాఠశాలలు రెండు కళ్ళ లాంటివని, ఈ పోటీ ప్రపంచంలో లోకల్ టూ గ్లోబల్ అనే విధంగా ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ఆధునికతను సంతరించుకొని పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పడం జరుగుతుందన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో వ్యవస్థ మొత్తం దెబ్బతిన్నా కానీ, ఒకరికొకరు సహాయం చేసుకుని బడ్జెట్ స్కూళ్లలో అనేక సమస్యలు ఉన్నాయని ఉపాధ్యాయులు కరోనా సమయంలో వాటిని ఎదుర్కొ న్నారని అన్నారు. హడుప్స కు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉన్నప్పుడు అందులో ఏ ఒక్కరికి ఆపద వచ్చిన మిగతా వారి సాయ సహకారాలు అందించే వారని ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదని అన్నారు. మానవీయ విలువలను పెంపొందించేందుకే ఈ సొసైటీలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు. ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులు ర్యాంకులు సాధించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రకతిని కాపాడుకుంటేనే మనము సమాజంలో ఉండగలుగుతామని, పర్యావరణ హితం కోసం ప్రకతిని పూజించాలని అన్నారు.వినాయక చవితి పండుగను మట్టి వినాయకులకు పూజిస్తూ చేసుకోవాలని అన్నారు. ఒకరి కంటే ఒకరు పెద్దగా ఎత్తులో విగ్రహాలను ఏర్పాటు చేయాలని అనుకోవడం తప్పని, విలువలను కాపాడుకుంటూ మట్టి విగ్రహాలను పూజించాలని అన్నారు. అనేక రసాయనాలతో కూడినటువంటి వినాయకులను పూజించకూడదని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ద్వారా హానికరం జరుగుతుందని తెలిపారు. ప్లాస్టిక్ పువ్వులు,ప్లాస్టిక్ ఆకులతో పూజ చేయడం మానుకోవాలని, ఔషధ గుణాలు ఉన్న ఆకులతో దేవున్ని పూజించాలని అన్నారు. భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్, హడుప్సా నాయకులు బుచ్చిబాబు, వెంకటరమణ,శ్రీనివాస్ రెడ్డి, శివానంద్, సంతోష్ రెడ్డి, శంకర్, ప్రభాకర్ రెడ్డి, సతీష్ కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితలవుతున్న నాయకులు: ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ- శాయంపేట



అధికార బిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు అధికార పార్టీలో చేరుతున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో కొంరాజు ప్రశాంత్, మామిడి శంకర్, కుమ్మరి రవి, రమేష్, రాజేందర్, మొగిలి, సురేందర్, రాజు, వినయ్, సుగుణ, ప్రమీల, రాజమ్మ భద్రమ్మ తో పాటు 50 మంది పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, ఎంపిటిసి మేకల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు సామల మధుసూదన్ పాల్గొన్నారు.

సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బిజెపి: సీపీఎం



నవతెలంగాణ-ఐనవోలు

భూమి కోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్నా బీజేపీ. ఆ పోరాటాన్ని ముస్లిం, హిందువుల మధ్య జరిగిన పోరాటం అని బిజెపి మాట్లాడడం సిగ్గు మాల చర్య అనీ, ఆ పోరాటంపై జరుగుతున్న కుట్రను ప్రజలు, మేధావులు ఖండించాలని కాడబాయి లింగయ్య పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ ఐనవోలు మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఈ నెల 7 నుండి 17 వరకు నిర్వహించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం మండల కేంద్రంలోని తెలంగాణ విగ్రహం దగ్గర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమర వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో దొరలు, జమీందారులు, రజకార్లకు వ్యతిరేకంగా దోపిడి పీడనకు గురి అవుతున్న ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహించింది కమ్యూనిస్టులేనని, అసలు సాయధ పోరాటం చేసే సమయంలో లేని బీజేపీ పార్టీ ఓట్లు, సీట్ల కోసం సాయధ పోరాటాన్ని ముస్లిం, హిందువుల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించడం సిగ్గుమాలిన చర్య తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వాములకు, నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా ప్రజల ఐక్యం చేసి పోరాటం చేసిన ముగ్దం మోహినొద్దిన్, షోయబుల్లాఖాన్, షేక్ బందగి వీరితో పాటు అనేకమంది ముస్లిలు నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించారు. వీరే కాదు అనేక మంది ముస్లింల త్యాగాలు చాలా గొప్పవని కాడబోయిన లింగయ్య అన్నారు. ఈ చరిత్ర తెలవని బిజెపి, ఆర్ఎస్ఎస్ లు హిందూ, ముస్లిం పోరాటంగా అభివర్ణించడం సాయుధ పోరాటాన్ని వక్రీకరించడమే. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టు పార్టీలే అన్నారు. సాయుధ పోరాటంలో 4వేల మంది కమ్యూనిస్టులు అసువులు బాసి పదిలక్షల ఎకరాల భూమి పంచిన ఘనత కమ్యూనిస్టులదేనని లింగయ్య అన్నారు. బీజేపీ గొప్పగా చెబుతున్న పటేల్ సైన్యాలు 2500 మందిని కాల్చి చంపారని, తెలంగాణ నేల కమ్యూనిస్టు రక్తంతో తడిసిందనని అన్నారు . కమ్యూనిస్టుల పోరాటాలు వారి త్యాగాలు ప్రస్తావన రాకుండా ఉత్సవాలు జరిపే నీచపు బుద్ధి బీజేపీది. బిజెపి కుట్రలు కుతంత్రాలు తెలంగాణ గడ్డపై చెల్లవని, నాటి అమరుల ఆశయాలను, పోరాటాల లక్ష్యాలను ముందుకు తీసుకెళ్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుండెకారి మహేందర్, గబ్బెట రామ్ కుమార్, రాయపురం కొమురయ్య, లెంకలపెల్లి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేసిన ఎంపీపీ

నవతెలంగాణ-ఎల్కతుర్తి

బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గోడిశాల సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు పురస్కరి ంచుకొని పర్యావరణ పరిరక్షణగా ,మట్టి గణేష్ ప్రతిమలను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ పంపించడం జరిగింది. హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ సూచన మేరకు,ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద ఉదయం 400 చిన్న మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరు మట్టి గణపతులను పూజించుకుంద%శీ% పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం మట్టి గణపతి ప్రతిమలు పంపిస్తున్న బోయినపల్లి వినోద్ కుమార్ గారికి మరియు శాసనసభ్యులు సతీష్ కుమార్ కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ ,ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పో రెడ్డి రవీందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్, రాష్ట్ర నాయకులు గొల్లే మహేందర్, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్, యూత్ కన్వీనర్ మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి , అల్లకొండ రాజు,లోకిని సూరయ్య, కాగితాల శ్రీనివాస్, సమ్మయ్య, మండ పోచయ్య, యూత్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, అంబాల రాజ్ కుమార్, అంచనగిరి స్వామి, అనిల్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ భూమయ్య కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని నేరేడుపల్లి గ్రామానికి చెందిన ఎం సి పి ఐ (యు) రాష్ట్ర కమిటీ సభ్యులు పరికరాల భూమయ్య గుండెపో టుతో ఇటీవల మరణించారు. అదే గ్రామానికి చెందిన అనంతలక్ష్మి, మైలారంలో ఏఆర్ కానిస్టేబుల్ అరికిల్ల శ్రీధర్, నూర్జహాన్ పల్లెలో పరకాల ఏఎంసీ మాజీ డైరెక్టర్ జరుపుల తిరుపతి తండ్రి లింగ నాయక్, కాట్రపల్లిలో బలిజ సాంబయ్య, సూర్యనాయక్ తండాలో రూప్లా నాయక్, తోట కనకమ్మ, చాడ రుక్మిణి లు మరణించగా ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి సందర్శించి వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు మడికొండ కుమార్ తండ్రి సాంబయ్య అంతిమయాత్రలో పాల్గొన్నారు. కొప్పుల గ్రామ రేషన్ డీలర్ సామల మల్లయ్య తల్లి రాధమ్మ గుండా రపు రాజయ్యలు అనారోగ్యాలతో బాధపడుతుండగా ఎమ్మెల్యే సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. నేరేడు పల్లెకు చెందిన వెంక ట్రాంరెడ్డి, పోరండ్ల చరణ్, సాధోనిపల్లి కి చెందిన సాంబ లక్ష్మి ఆరోగ్య పరిస్థితిని సమీక్షించి, త్వరగా కోలు కోవాలని ఆకాం క్షించారు. మైలారంలో నాలికె సుమలత శోభన్ దంపతుల కుమార్తె పూజిత వస్త్రా_లంకరణ వేడుకలలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, సర్పంచులు అరికిళ్ల ప్రసాద్, గోలి మాధురి మహేందర్ రెడ్డి, ఆకుతోట రాజేష్, ఎంపిటిసి మేకల శ్రీనివాస్, నాయకులు ఆకుతోట సమ్మిరెడ్డి, బొమ్మెన రమేష్, సామల మధుసూదన్, ఉపసర్పంచ్ సుమన్ పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-జఫర్‌గడ్

మృతిని కుటుంబానికి స్నేహితులు అండగా నిలచి ఆర్థిక సహాయం అందజేశారు. మండల కేంద్రంలోని వడ్డేగూడెంకు చెందిన మంచాల సాంబరాజు అనారోగ్య సమస్యతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పదో తరగతి స్నేహితులు ఆదివారం ఇద్దరు ఆడపిల్లల పైన 45 వేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్, 5 వేల నగదు, 75 కిలోల బియ్యం ఇతర సరుకులు అందించారు. మా మిత్రులందరి సహాయం ఎప్పుడైనా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సముద్రాల సోమనర్సయ్య, రాజు, అరుణ్, కే.అనిల్, జితేంద్ర ప్రసాద్, బి.అనిల్, సురేందర్, రామతార, అశోకు, రవి, కిరణ్, కృష్ణ, నరేష్, రమేశ్, యాదగిరి మొదలైన మిత్ర బృందం పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన యాదవ, కురుమ సంఘం నాయకులు



నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన యాదవ, కురుమ సంఘం నాయకులు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మరాఠీ కృష్ణ, కుల అధ్యక్షుడు మరాఠీ మల్లేష్, కుల నాయకులు కంచర్ల మల్లేష్, చిందం కొమురయ్య, చిందం అంజయ్య, కంచర్ల ఉప్పలయ్య, ఎల్లబోయిన కొమురయ్య, కెమిడీ అంజయ్య, చిందాల శ్రీశైలం, తాటిపెల్లి ఉప్పలయ్య, మరాటి సోమయ్య, మరాటి దయాకర్, కంచర్ల సోమయ్య, చిందం మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట స్ఫూర్తితో బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించండి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్





నవతెలంగాణ-జనగామ

సాయుధపోరాట స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో బూర్జువ భూస్వామ్య పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్‌లను రాబోయే ఎన్నికల్లో ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్ పిలుపు నిచ్చారు. ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలో సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ బస్టాండ్ నుండి నెహ్రూ పార్క్ మీదుగా కామాక్షి ఫంక్షన్ హాల్ వరకు భారీర్యాలీ నిర్వహించారు. డప్పు చప్పులతో తెలంగాణ రైతంగ సాయుధ పోరాట పాటలు పాడుతూ, నినాదాలు చేస్తూ ఈ ర్యాలీ సాగింది. అనంతరం ముగింపు సభ జిల్లా కార్యదర్శి ఎం.కనకా రెడ్డి అధ్యక్షతన జరగగా అబ్బాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రాంతంలో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వారసులు కమ్యూనిస్టులేనని అన్నారు. కానీ నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి దేశ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందన్నారు. సాయుధ పోరాటం ఆనాడు దోపిడీకి, అణచివేత, పీడనకు, అంటరానితనంకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని బీజేపీ హిందూ,ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఉన్న అన్ని కులాల మతాలకు చెందిన వారిని ఈ ప్రాంతంలో ఉన్న నైజాం రజాకాలతో పాటు జామీన్దా, జాగీర్దారులు దోపిడీ చేశారన్నారని మండిపడ్డారు. వాస్తవాలను చెప్పకుండా బిజెపి వక్రీకరించే ప్రయత్నం చేస్తుందన్నారు. ఇలాంటి వక్రీకరణను ప్రజలు నమ్మొద్దని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రజల సమస్యలు పరిష్కరించకుండా ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి పాలన చేస్తుందన్నారు. ధరలు పెంచి ప్రజలపై భారం వేస్తుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరుతో పేద రైతుల భూములు భూస్వాములకు అప్పజెప్పి రైతులను కూలీలుగా చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు భూదోపిడి చేస్తూ ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు. పది సంవత్సరాల కాలంలో పేదలకు ఇల్లు,ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో విఫలమైన కారణంగా ప్రజలు పనులు లేక ఇల్లు కిరాయి కట్టలేక దారుణమైన పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను రాబోయే ఎన్నికల్లో ఓడించి దేశాన్ని కాపాడాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రాజు ఎస్.యాదగిరి, ఈ.అహల్య,ఆర్.సోమయ్య, ఎస్,రమేష్ జిల్లా కమిటీ సభ్యులు బి.గోపి, ప్రకాష్, పి.ఉపేందర్, బి.వెంకటేష్, బి.నరేందర్, ఎండి అజారుద్దీన్, పి.నాగరాజు, ఎండి షబానా, బి.చందు నాయక్, నాయకులు ఏం.సారయ్య, జి.మహేందర్, దేవదానం, బి.శ్రీనివాస్, ఎండి దస్తగీర్, బి.చంద్రయ్య జి .శంకరయ్య, పి.లలిత, కళాకారులు బొట్టు శివ, పి.శంకర్, జి.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పుల : కృష్ణమూర్తి ఫ్యూడల్ రాచరిక పాలనకు, కులవివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించి దళాలుగా ఏర్పాడి ఈ ప్రాంత భూస్వాముల, దేశ్ ముఖ్ గుండెల్లో రైళ్ల పరిగెత్తించిన మహావీరుడు కాసం కృష్ణమూర్తి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్ అన్నారు. మండలంలోని నీర్మాల గ్రామంలో ఆదివారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా అ గ్రామశాఖ కార్యదర్శి పయ్యావుల బిక్షపతి ఆధ్వర్యంలో కాసం కృష్ణమూర్తి స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సింగారపు రమేష్ మాట్లాడుతూ సాయుధ పోరాటం ఆరంభంలో కృష్ణమూర్తి జైలు నుంచి తప్పించుకొని పార్టీ పిలుపులో భాగంగా సహాయ నిరాకరణ ఉద్యమాన్ని తెలంగాణ పల్లెల్లోకి విస్తృతంగా తీసుకపోయాడన్నారు. ధాన్యాన్ని వసూలు చేయకుండా అడ్డుకోవడం, పటేల్, పట్వారీల వద్ద గల రికార్డులను లాక్కోవడం, పన్ను వసూళ్ళు నిరాకరించడంలో పాల్గొన్నారని తెలిపారు. మోత్కూరు ప్రాంతంలో గడ్డం అమీన్ ఆగడాలు పెట్రేగిపోయి, రజాకారులతో కలిసి అనేక గ్రామాలపై దాడి చేసిన సమయంలో కృష్ణమూర్తి ధాన్యాన్ని బండ్లపై పోలీసులు తీసుకువెళుతుంటే ప్రతిఘటించి ఆ ధాన్యాన్ని ప్రజలకు పంపిణీ చేశాడన్నారు. ఉద్యమంలో పుచ్చలపల్లి సుందరయ్య, రావి నారాయణరెడ్డి, నంద్యాల శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి పని చేశాడని తెలిపారు. సుందరయ్య సూచనతో రక్షణ నిమిత్తం రాచకొండ ప్రాంతానికి వెళ్ళి అక్కడ దళాలను సిద్ధం చేసి గ్రామాల్లోకి వెళ్ళి ప్రదర్శనలు చేశారు. గ్రామీణ ప్రజలకు కమ్యూనిస్టుల గురించి తెలియజెప్పి, చైతన్యాన్ని తీసుకువచ్చిన మహనీయుడుగా సుపరిచితుడైన కాసం ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, రవి, యాకయ్య కూమర్, నీల రమేష్, ఉప్పలయ్య నర్సింహులు, యండి మహ్మద్, అంజయ్య, షపద్ధిన్, యాదగిరి పాల్గొన్నారు.

కొత్త రోడ్డుకు కంకర పోసి వదిలేశారు..?



ఇబ్బందులు పడుతున్న ప్రజలు, వాహనదారులు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

మండలంలోని కిష్టాపురం తండా నుండి ఎన్టీఆర్ నగర్‌కు కొత్తగా రోడ్డు ఫార్మేషన్ దాదాపు రెండున్నర కిలోమీటర్లు ఉన్న రోడ్డుకు మార్చి నెలలో కంకర పరిచారు. కిష్టాపురం తండా నుండి తమ్మడపల్లె ద్వారా జఫర్గడ్ పోవుటకు సౌకర్యంగా ఉంటుందన్న ఉద్దేశ్యంతో లింక్ రోడ్డు వేశారు. కిష్టాపురం తండా రాఘవపురంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు జఫర్గడ్ పోవుటకు లింకు రోడ్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానిక ప్రజలు అంటున్నారు. కంకర పరచి ఆరు నెలలైనా ఏ కారణంగా ఆగిందో తమకు తెలియదని ప్రయాణికులు అంటున్నారు. నిత్యం కాలినడకన వెళ్లే రైతులకు, ద్విచక్ర వాహనదారులకు కంకరతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటున్నారు. సంబంధిత కాంట్రాక్టర్ వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతు పూర్తిచేయాలని పరిసర గ్రామాల ప్రజలు రైతులు కోరుతున్నారు. పంచాయతీ డిఈ రామలింగయ్య చారి, స్థానిక ఎంపీపీ నల్ల నాగి రెడ్డిలను **'నవతెలంగాణ'** రిపోర్టర్ ఫోన్ ద్వారా సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

తెలంగాణ జాతీయ సమైక్యతా సంబరాలు

నవతెలంగాణ-స్టేషన్ ఘన్ పూర్

తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తన క్యాంపు కార్యాలయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. రెవెన్యూ డివిజన్, తహశీల్దార్,మండల ప్రజా పరిషత్, వ్యవసాయ మార్కెట్, పోలీస్ స్టేషన్ కార్యాలయాలు, పలువురు అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ రామ్మూర్తి, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఏసీపీ శ్రీనివాస్ రావు, సీఐ రాఘవేందర్, ఎస్సై నాగరాజు, ఇంచార్జీ ఎంపీడీఓ శ్రీధర్, సర్పంచ్ సురేష్ కుమార్, ఎంపిటిసి దయాకర్, గన్ను నర్సింహులు, ఈఓ సత్యం, తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలకు అవార్డుల పంట



నవతెలంగాణ-పాలకుర్తి

అభివృద్ధిలో దూసుకుపోతున్న గ్రామ పంచాయతీలకు స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని గూడూరు, దర్దేపల్లి, తీగారం గ్రామ పంచాయతీలకు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులను పంపిణీ చేసినట్లు ఆయా గ్రామాల సర్పంచులు ఇమ్మడి ప్రకాష్, మంద కొమురయ్య, పోగు రాజేశ్వరి శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జాతీయ సమైక్యత దినోత్సవ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కలెక్టర్ శివలింగయ్య, ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి చేతుల మీదుగా అవార్డులను స్వీకరించినట్లు ఆయా గ్రామాల సర్పంచులు తెలిపారు. ఈ అవార్డులతో తమ మీద మరింత బాధ్యత పెరిగినట్లు గ్రామాల అభివృద్ధికి మరింత శక్తివంచన లేకుండా కృషి చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వనపర్తి అశోక్ కుమార్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

విజయభేరి సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-పాలకుర్తి

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన విజయభేరి సభకు ఆదివారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు త్రివర్ణ పతాకాన్ని కాంగ్రెస్ నాయకులు ఎగురవేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి గౌడ్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం నాయకురాలు ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో పాలకుర్తి నుండి సుమారుగా 100 వాహనాలలో నాయకులు కార్యకర్తలు విజయభేరి సభకు తరలి వెళ్లారని తెలిపారు.

హైదరాబాద్‌కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం నుండి హైదరాబాద్ తుక్కుగుడాలో కాంగ్రెస్ నిర్వహించే విజయ భేరీ భారీ సభకు దొమ్మటి సాంబయ్య సహకారంతో ఆదివారం కాంగ్రెస్ నేతలు బయలుదేరి వెళ్లారు. సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య, ఎంపీటీసీ కెమిడి భిక్షపతి, సిరిపురం నుండి ఎంపీటీసీ బర్ల మాధవి కుమార్, జీడికల్ గ్రామం నుండి గ్రామ శాఖ అధ్యక్షులు మహేష్, వోబీసీ సెల్ సభ్యులు కొండబోయిన రాజు, జోగు రాజు, యూత్ నాయకులు గైని ప్రవీణ్, సముద్రాల శ్రీధర్, కందగట్ల భాస్కర్, ఆకుల సాయి, గోలనుకొండ నాగరాజు, గుగ్గిళ్ల ప్రభాకర్, వార్డు సభ్యులు గుగ్గిళ్ల యాకలక్ష్మి, అబ్బాసాయిలు వెళ్లారు.

నియంత పాలన నుండి విముక్తి కలిగిస్తాం

నవతెలంగాణ-బచ్చన్నపేట

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చి నియంతపాలెం నుండి విముక్తి చేస్తామని కాంగ్రెస్ జిల్లా నాయకులు జంగిడి విద్యనాథ అన్నారు. ఆదివారం తుక్కుగూడలో జరిగే బహిరంగ సభకు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో 100 వాహనాలలో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ల కోసం నెరవేరని హామీలను అమలు చేస్తూ పథకాలను పూర్తిస్థాయిలో అందకుండా చేస్తూ ప్రభుత్వఉద్యోగులకు సరైన టైంలో వేతనాలు ఇవ్వకుండా జాప్యం చేస్తున్న ఈ ప్రభుత్వం గద్దె దిగాల్సిందేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నల్లగొనీ పుష్ప బాలకృష్ణ గౌడ్, అలవాల రాధా ఎల్లయ్య, గోలి బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేయాలి : వజ్రయ్య



నవతెలంగాణ-లింగాలఘనపురం

నిబద్ధతతో పని చేసినప్పుడే ఉపాధ్యాయులకు సమాజంలో గౌరవంతో పాటు తగిన గుర్తింపు లభిస్తుందని దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆంధ్ర, తెలంగాణ కార్యనిర్వాహక సభ్యులు యెనగందుల వజ్రయ్య అన్నారు. ఆదివారం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో ఉపాధ్యాయ మిత్రమండలి ఆధ్వర్యంలో ముగ్గురు ఉపాధ్యాయులు ఉప్పల శ్రీ హరి, జోతిర్మయి నడిగోటి బాస్కర్‌లను నెల్లుట్ల ఉపాధ్యాయ మిత్రమండలి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

పేద బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు సన్మాన గ్రహీతలు ఉత్తమ ఉపాధ్యాయులు తెలిపారు. వృత్తి నిబద్ధతతో పనిచేస్తేనే సంతృప్తి కలుగుతుందని వక్తలు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యెడ్ల యాదయ్య, బిట్ల రవి శంకర్, చంద్రయ్య, దామెర రామచంద్రం, కొయ్యడ వేణుగోపాల్, మిత్రమండలి కార్యదర్శి బి. సత్యనారాయణ, బాల నర్సయ్య, గాడిపెల్లి ఉపేందర్, మాచర్ల హరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకం : నాగిళ్ల శంకర్

పాలకుర్తిలో వీరనారిపై పాట ఆవిష్కరణ



నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకమని చాకలి ఐలమ్మ సంఘం వ్యవస్థాపకుడు నాగిళ్ల శంకర్ పేర్కొన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ పై శంకర్ రూపొందించిన గీతాన్ని ఆదివారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో చాకలి ఐలమ్మ విగ్రహం ఎదుట విప్లవాల ఆస్తివమ్మ చాకలి ఐలమ్మ...' గీతాన్ని చాకలి ఐలమ్మ ముని మనవరాలు చిట్యాల ఆశ్రిత చేతుల మీదుగా ఆవిష్కరించారు. అంతకుముందు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. సంఘ కన్వీనర్ కొలుకులపల్లి రాధిక అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నాగిళ్ల శంకర్ మాట్లాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటిచెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఏళ్ల తరబడి కొనసాగిన తెలంగాణ పోరాటంలో చాకలి ఐలమ్మ పేరు వినని రోజు, ఉద్యమం లేదన్నారు. ఆమె పోరాట స్ఫూర్తితో పలు విధాలుగా ఉద్యమాన్ని నిర్వహించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. ఈ భూమి నాది పండించిన పంట నాది దానిని తీసుకెళ్ళడానికి దొర ఎవ్వడు, నాప్రాణం పోయిన సరే పేదలకు పట్టెడన్నం పెట్టె ఈ భూమి మీకు దక్కనివ్వను అంటూ మాటల్ని తూటాలుగా మార్చి దొరల గుండెలను దడదడ లాడించిన వీరవనిత ఐలమ్మ అన్నారు. అదేవిధంగా తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ అలుపెరుగని పోరాటం చేసిన వీరనారి అని కొనియాడారు. రాష్ట్రంలో నేటివరకు వివిధ గ్రామాల్లో 160 వరకు చాకలి ఐలమ్మ విగ్రహాలు నెలకొల్పారని తెలిపారు. ఈకార్యక్రమంలో చాకలి ఐలమ్మ సంఘం కన్వీనర్ కొలకులపల్లి రాధిక, కోఆర్డినేటర్లు ఐతరాజు లక్ష్మణ్, పగిళ్ల సందీప్, చాకలి ఐలమ్మ కుటుంబ సభ్యులు చిట్యాల రామచంద్రం, చిట్యాల యాకయ్య, రాపర్తి మంజుల, చిట్యాల సంపత్, పెద్ద సంపత్, భారతమ్మ, రాణి, అంజమ్మ అండాలు, సంధ్యరాణి తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ : మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-జనగామ

దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో నెంబర్ వన్ స్థానంలో ఉందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం జనగామ జిల్లా వ్యాప్తంగా తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పలువురు ప్రజాప్రతినిధులు జాతీయ జెండా ఎగరవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జండా ఎగురవేసి పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. అమరవీరులకు నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో పలు అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును వివరిస్తూ ప్రసంగించారు.తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో కీలకఘట్టాలు జనగామ ప్రాంతంలోనే ఉన్నాయన్నారు. హక్కులను పోరాడి సాధించుకున్న గడ్డ జనగామనే అన్నారు. చరిత్రలో 1948 వ సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీకి ఒక విశిష్టత ఉంది అన్నారు.75 సంవత్సరాల క్రితం ఇదే రోజునే మన తెలంగాణ భారతదేశంలో అంతర్భాగంగా మారిందని తెలిపారు. రాచరిక పరిపాలన నుండి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందిందని అందుకే ఈ సందర్భంగా జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఆనాటి అపూర్వ ఘట్టాలు జాతి జీవనంలో నిరంతరం సజీవంగా నిలిచిపోయాయని, ఆ ఉజ్వల ఘట్టాలను, ఆనాటి యోధుల వెలకట్టలేని త్యాగాలను తలుచుకోవడం మనందరి బాధ్యతన్నారు.ఆదివాసీ యోధుడు కుమ్రం భీమ్, తన అమరత్వంతో చరిత్రను వెలిగించిన దొడ్డి కొమురయ్యలతో పాటు నాటిపోరాటానికి నాయకత్వం వహించిన మహనీయులు రావి నారాయణ రెడ్డి, స్వామి రామానంద తీర్థ, భీంరెడ్డి నర్సింహారెడ్డి, వీర వనిత చాకలి ఐలమ్మ ప్రజా ఉద్యమానికి సేనాధిపతిగా నిలిచిన ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్, దేవులపల్లి వేంకటేశ్వర్ రావు, బద్దం ఎల్లారెడ్డి, ప్రజా గెరిల్లా పోరాట యోధుడు, నిఖార్సైన యుద్ధ వీరుడు నల్లా నర్సింహులు వంటి ప్రజానేతల త్యాగాలను సగర్వంగా స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తమ అక్షరాలతో ప్రజల్లో ఉత్తేజాన్ని నెలకొల్పిన సురవరం ప్రతాపరెడ్డి, ప్రజాకవి కాళోజి, మగ్దూం మొహియుద్దీన్, దాశరథి కృష్ణమాచార్య, సుద్దాల హనుమంతు, బండి యాదగిరి, షోయబుల్లాఖాన్ వంటి సాహితీమూర్తులకు ఘనమైన నివాళులర్పిద్దాం అన్నారు. 76 ఏళ్ళ స్వతంత్ర భారతంలో తెలంగాణ 60 సంవత్సరాల పాటు అస్తిత్వం కోసం ఉద్యమించిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమునా లింగయ్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కష్టారెడ్డి, డిసిసి సీతారాం, అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, సుహాసిని, ఆర్డీవో మురళీ కృష్ణ, ఎసిపి దేవేందర్‌రెడ్డి, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, గ్రామాల కార్యదర్శులు,ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ స్ఫూర్తితో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు సేవలు

లయన్స్ క్లబ్‌లో సభ్యునిగా చేరిన మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి

లయన్స్ క్లబ్ స్ఫూర్తితో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గల శుభమస్తు కన్వెన్షన్ హాల్లో జరిగిన లయన్స్ క్లబ్ సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి సభ్యునిగా చేరారు. జిల్లా గవర్నర్ వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ సమాజ సేవలో లయన్స్ క్లబ్ పాత్ర మరువలేనిదన్నారు. సేవల నిలయంగా వెలుగొందుతున్న పాలకుర్తి మహనీయులకు జన్మనిచ్చిన గడ్డ అని కొనియాడారు. రామాయణ కావ్య సృష్టికర్త వాల్మీకి, ఆదికవి, తొలి తెలుగు విప్లవ కవి పాల్కురికి సోమనాథుడు, సహజకవి బమ్మెర పోతన జన్మించిన పాలకుర్తి నియోజకవర్గం ధార్మిక కేంద్రంగా వెలుగొందే విధంగా ప్రభుత్వం ద్వారా కోట్ల రూపాయలు వెచ్చించి చారిత్రక, ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుచున్నామని తెలిపారు. 320ఎఫ్ జిల్లా కేంద్రం వరంగల్‌లో లయన్స్ సేవా భవనం నిర్మాణం కోసం కావలసిన అనువైన భూమి ప్రభుత్వం నుండి ఇప్పించడానికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సదస్సులో స్థానిక ప్రజాప్రతినిధులతోపాటు మల్టిపుల్ చైర్మన్ తీగల మోహన్ రావు, గ్లోబల్ యాక్షన్ టీం నాయకులు ఆవుల గోపాల రావు, గోలి అమరేందర్ రెడ్డి, మనోజ్ కుమార్ పురోహిత్, జి.చెన్నకిషన్ రెడ్డి, జిల్లా పూర్వ గవర్నర్లు కన్న పరశురాములు, ముచ్చా రాజిరెడ్డి, టి.లక్ష్మీ నరసింహారావు, కే.సి. జాన్ బన్నీ, డాక్టర్ రాజేందర్ రెడ్డి, పోకల చందర్, కే.అంజయ్య, వైస్ జిల్లా గవర్నర్లు కుందూరు వెంకట్ రెడ్డి, డా. చంద్రశేఖర ఆర్యా, కార్యక్రమ కో ఆర్డనేటర్‌లు వి.ప్రసాద రావు, డాక్టర్ అజిత్ కుమార్, ఎర్రబెల్లి రాఘవరావు, లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ రాపాక విజయ్, లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షులు పుస్కూరి సోమేశ్వరరావు పాల్గొన్నారు.

పద్మశాలీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట...

పద్మశాలీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని మంత్రి దయాకర్ రావు అన్నారు. ఆదివారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి ఎర్రబెల్లిని పాలకుర్తి పట్టణ పద్మశాలీలు కలిసి పలు సమస్యలపై విజ్ఞాన పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలకుర్తిలో అసంపూర్తిగా ఉన్న పద్మశాలీల సామాజిక భవనానికి వెంటనే 15లక్షల నిధులు మంజూరు చేస్తామన్నారు.పాలకుర్తిలో నాటిపోరాటయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ, నల్లా నర్సింహులు విగ్రహాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.మంత్రిని కలిసిన వారిలో పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం నాయకులు చిలకమారి వెంకటేశ్వర్లు, కాటబత్తిని రమేష్, చిదురాల ఎల్లయ్య, చిదురాల మార్కండేయ, మేడారపు సుధాకర్, పెనుగొండ వెంకటేశ్వర్లు, సోమశేఖర్, చిలుకమారి సోమేశ్వర్,చిలుకమారి నాగేశ్వర్, చిలుకమారి ఉప్పలయ్య, ఎనగందుల శ్రీనివాస్, కామారపు సత్యం, దేవగిరి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-జనగామ

సత్యశోధక్ సమాజ్ 150 సంవత్సరాల వార్షికోత్సవ సందర్భంగా ఈ నెల 23న నిర్వహించు చలో హైదరాబాద్ కార్యక్రమంని జయప్రదం చేయాలని సత్యశోధక్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బి.చెన్నయ్య, తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్.ఐలయ్యలు పిలుపునిచ్చారు. ఆదివారం జనగామలోని అంబేడ్కర్ విగ్రహం ముందు సత్య శోధక్ సమాజ్ 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చలో హైదరాబాద్ వాల్ పోస్టర్లు, కర పత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగే సభకు భారత్ ముక్తి మోర్చా జాతీయ అధ్యక్షులు మాన్యులు వామన్ మేశ్రాం, అంబేడ్కర్ యువజన సంఘాల వ్యవస్థాపకులు జె.బి.రాజు ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారని తెలిపారు. బహుజనులు, అంబేడ్కర్ వాదులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ డిగ్రీ కాలేజి లెక్చరర్ల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల శ్రీనివాస్ పాటిల్, తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటర్ పి.జితేందర్, తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు కన్నారపు శివశంకర్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ జనగామ జిల్లా అధ్యక్షుడు భూక్యా వాసు నాయక్, ప్రముఖ అడ్వకేట్ రాగల్ల శ్రీహరి, ఎంఆర్పీఎస్ జిల్లా నాయకుడు గువ్వల రవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవం

నవతెలంగాణ-పాలకుర్తి

విశ్వకర్మ భగవాన్ జయంతి సందర్భంగా ఆదివారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఓంకారశ్వర స్వామి దేవాలయంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవాన్ జయంతిని సందర్భంగా యజ్ఞ మహోత్సవం, అభిషేకం, పూజ కార్యక్రమం, ఆలయ అర్చకులు గంగు రఘు శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు అబ్బోజు యాకస్వామి, కార్యదర్శి కందుకూరి రాజేంద్ర చారి, శ్రీపాద ఉప్పల చారి, కడార్ల భాను చందర్,అరేంద్ర అరవింద్, గాంధారి సంపత్, శ్రీపాద శ్రీరాములు, ముత్తోజు రాజు,నంగునూరు వెంకటేశ్వర్లు, మరోజు బిక్షపతి,పెందోట రవీంద్ర చారి, మత్తోజు రాము, శ్రీపాద సోమేశ్వరా చారీ, గాంధాలా వీరచారీ, కొండోజు సోమనర్సయ్య, విశ్వబ్రాహ్మణ పండితులు కడార్ల లక్ష్మన్న, కాసోజు నాగరాజు,నర్సింగోజు బ్రాహ్మచారీ, కొండోజు వినయ్ చారీ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో జాతీయ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామంలో గల మండల ప్రజా పరిషత్ పాఠశాలలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధాన ఉపాధ్యాయుడు ఉగ్ర రాములు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థులకు తెలంగాణ విమోచన దినోత్సవం గురించి ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, లలిత, వార్డు సభ్యులు యాదగిరి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన కళ్లెం గ్రామస్థులు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని కళ్లెం గ్రామం నుండి యాదవ సంఘం కుల పెద్ద మనుషులు ఎంపిటిసి మార్పు కృష్ణవేణి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఎమ్మెల్సీ,ప్రస్తుత స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం కుల పెద్దలు చౌదరపల్లి విజయభాస్కర్, పుట్ట సిద్దులు, సోమనబోయిన మల్లేశం, వెంకటేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-దేవరుప్పుల

అనారోగ్యంతో భాదపడుతూ జనగామలోని శ్రీ సాయి కృష్ణ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జోగు సోమనర్సయ్యను ఆదివారం మండల బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, జిల్లా నాయకులుపల్లా సుందర్ రాంరెడ్డి, మండల సీనియర్ నాయకులు, బస్వా మల్లేశం గౌడ్, ప్రముఖ పారిశ్రామిక వేత్త, యువజన నాయకులు బబ్బురి శ్రీకాంత్ గౌడ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి,వైస్ ఎంపీపీ, కత్తుల విజయ్ కుమార్, పార్టీ అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు,యువజన నాయకులు కోతి ప్రవీణ్, వంగా అర్జున్,మండల ఎస్సీసెల్ అధ్యక్షుడుమాచర్ల బాబు, పిఎసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజయభేరి సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-పెద్దవంగర

హైదరాబాదులోని తుక్కుగూడలో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి భారీ బహిరంగ సభకు మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఆదివారం భారీ ఎత్తున తరలి వెళ్లారు. సభకు వెళ్లే వాహనాలకు సురేష్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మండల ఇన్చార్జి విజయ్ పాల్ రెడ్డితో కలిసి మాట్లాడారు. తుక్కుగూడ సభతో బీఆర్ఎస్ పతనం ప్రారంభమైందని తెలిపారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వానికి కాలం చెల్లిందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఝాన్సీ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సభకు తరలి వెళ్ళిన వారిలో సీనియర్ నాయకులు ప్రసాద్ రెడ్డి, దుంపల శ్యామ్, పట్టణ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సీతారాం నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గద్దల ఉప్పలయ్య, యూత్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, పట్టణ యూత్ అధ్యక్షుడు అనపురం వినోద్, సుంకరి ఏసయ్య, సంపత్, చంద్రమౌళి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును బేషరతుగా విడుదల చేయాలి

నవతెలంగాణ-కొత్తగూడ

స్కిల్ స్కాం పేరుతో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడం దారుణమని, ఆయనను బేషరతుగా విడుదల చేయాలని టిడిపి మండల అధ్యక్షులు గట్టి సుధాకర్ డిమాండ్ చేశారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఆదివారం మండల కేంద్రంలో టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్సీపి ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతో తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపడం జగన్ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. జగన్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, లేకుంటే రాబోయే రోజుల్లో ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. కేసులను విత్‌డ్రా చేసుకోవాలని డిమాండ్ చేశారు. చంద్రబాబును విడుదల చేసే వరకు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బానోతు బద్రు, బానోతు లక్ష్మణ్, జరుపుల రవి, అజ్మీర కుమార్,జరుపుల నాజ, మల్లెల రమణయ్య పాల్గొన్నారు.

అంటరానితనంపై పోరాడిన యోధుడు పెరియార్ రామస్వామి

గునుగంటి మోహన్



నవతెలంగాణ-నరసింహులపేట

సమాజంలో అంటరానితనం అస్పృశ్యత పై నిరంతరం పోరాడిన ధీరశాలి పెరియార్ రామస్వామి అని సీపీఎం కార్యవర్గ సభ్యులు గునిగంటి మోహన్ అన్నారు. నర్సింహులపేట మండల కేంద్రంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం పెరియార్ రామస్వామి జన్మదిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్ మాట్లాడుతూ దేవాలయాల్లోకి అంటరాని కులాలకు ప్రవేశం లేదని భావించిన ఆయన నిన్న వర్గాలను కదిలించి వివక్షతను రూపుమాపడానికి మహాయజ్ఞం చేశారని, సమాజంలో మూఢనమ్మకాలపై ప్రజలను మేలుకొల్పారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లలిత, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన మంత్రి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని వెల్లికట్ట గ్రామ సమస్యలు వివరించడంతో అభివృద్ధి పనులకు నిధులను మంత్రి దయాకర్ రావు వెంటనే మంజూరు చేసినట్లు స్థానిక సర్పంచ్ పోసాని పుష్పలీల తెలిపారు. ఆదివారం గ్రామంలోని పెద్దమ్మతల్లి ప్రాంగణంలో సెంట్రల్ లైటింగ్, ఆంజనేయ స్వామి గుడి పనులు అభివృద్ధి పనుల విషయంలో నాయకులు మంత్రి దయాకర్ రావును కలిశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భక్తుల మల్లమ్మ యాకయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు దేవేందర్ రావు, పోసాని రాములు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బాలకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ కొమ్ము రాములు, సోషల్ మీడియా నాయకులు కొమ్ము వినయ్, ముదిరాజ్ నాయకులు కొమ్ము రాములు, కొమ్ము కరుణాకర్, కొమ్ము ఎల్లయ్య, కొమ్ము ప్రవీణ్, కొమ్ము మల్లయ్య, కొమ్ము యాకయ్య, కొమ్ము అనిల్, కొమ్ము మహేందర్, కొమ్ము కుమార స్వామి, కొమ్ము వెంకన్న, కొమ్ము కుమార్, కొమ్ము శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రజలను చంపిన రోజును పండగ ఎలా చేస్తారు..?

సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా జిల్లా సహాయ కార్యదర్శి రవి

నవతెలంగాణ-తొర్రూరు

1948 సెప్టెంబర్ 17న ప్రజా కంటక నైజాం నవాబు వల్లభాయ్ పటేల్ నాయకత్వంలోని సైన్యం తెలంగాణ ప్రజలను మూడువేల మందిని చంపితే అది పండుగ ఎలా అవుతుందని సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి ప్రశ్నించారు. సెప్టెంబర్ 17 విద్రోహ దినం అంటూ తొర్రూరులోని అమరవీరుల స్థూపం వద్ద ఆదివారం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ భారత సైన్యం తెలంగాణ ప్రాంతంలో గ్రామాలను తగలబెట్టి స్త్రీలపై అత్యాచారాలు చేసి వేలాది మందిని చంపి వారి రక్తాన్ని ఏరులై పారిస్తే సెప్టెంబర్ 17న విముక్తి అని ఒకరు, సమైక్యత దినమని ఒకరు జరపటం ఆ అమరవీరుల త్యాగాలను అవమానపరచడమే అవుతుందన్నారు. భూస్వాముల నుండి స్వాధీనం చేసుకున్న పది లక్షల ఎకరాల భూములు సాగు చేసుకుంటున్న దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ప్రజల నుండి భారత సైన్యం ఆ భూములను మళ్లీ భూస్వాములకు అప్పజెప్పటాన్ని తెలంగాణ ప్రజలకు విద్రోహం కాక మరేమిటవుతుందని అన్నారు. నాటి చారిత్రాత్మక తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో నేడు యువతరం కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న దేశద్రోహకరమైన విధానాలను, మత విద్వేష రాజకీయాలను, ధరల భారాన్ని తిరస్కరిస్తూ ఉద్యమించాలని రవి అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమరులైన 4000 మందిలో ముస్లింలు, హిందువులు అన్ని కులాల వాళ్ళు ఉన్నారని, అదేవిధంగా తెలంగాణ ప్రాంత ప్రజలను అణచివేసి దోచుకున్న వారిలో హిందూ ముస్లిం మతాలవారు ఉన్నారని ఆయన తెలిపారు. అనంతరం సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని, దళిత బంధు,బీసీ బంధు అర్హులైన వారందరికీ రాజకీయాలకతీతంగా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుగులోతు పూల్సింగ్ అధ్యక్షత వహించగా వెంకన్న, యాకన్న, మురళి, హరి, పుల్లయ్య, సతీష్, సాంబయ్య, పాష, నెహ్రూ, బీమా తదితరులు పాల్గొన్నారు.



విజయభేరి సభకు బయలుదేరిన కాంగ్రెస్ నేతలు

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదవ రెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండలంలోని వివిధ గ్రామాలలో సుమారు 1000 మంది వివిధ వాహనాలలో సభకు బయలుదేరామని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎదల యాదవరెడ్డి, మాజీ జెడ్పిటిసి హెచ్.వెంకటేశ్వర్లు మండల అధ్యక్షుడు ఎదెళ్ల యాదవ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో క్రాస్ రోడ్ వద్ద కార్యకర్తలతో కలిసి జండా ఊపి వాహనాలలో ఆదివారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ చేసిన మోసాలను ఎండగట్టేందుకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన విజయభేరి సభను దిగ్విజయం చేసేందుకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు కదం తొక్కి కదిలామని అన్నారు. కార్యకర్తల అందరం ఐక్యతగా ఉండి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని కార్యకర్తలు కంకణం కట్టుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్ మాజీ మండల అధ్యక్షుడు అశోక్ గౌడ్, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు పూల ప్రణయ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షురాలు రేష్మా మౌలానా, ఓబిసి మండల అధ్యక్షుడు పూర్ణచందర్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు పూర్ణచందర్, ఇట్ట దేవేందర్ రెడ్డి, నవీన్ రెడ్డి, గంజి గోవర్ధన్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

శరవేగంగా తెలంగాణ అభివృద్ధి : మంత్రి

నవతెలంగాణ-మహబూబాబాద్

శరవేగంగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో మంత్రి సత్యవతి రాథోడ్ జాతీయ పతాకాన్ని ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం మంత్రి సత్యవతి మాట్లాడారు. ఆనాటి అపూర్వ పోరాట ఘట్టాలు జాతి జీవనంలో నిరంతరం సజీవంగా నిలిచిపోయాయి. నేటి సందర్భంలో ఆ ఉజ్వల ఘట్టాలను, ఆనాటి యోధుల వెలకట్టలేని త్యాగాలను తలుచుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఆనాటి పోరాట యోధుల ఆదివాసీ బిడ్డ కుమ్రం భీమ్, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, దొడ్డి కొమురయ్య, రావి నారాయణ రెడ్డి, స్వామి రామానంద తీర్థ, భీంరెడ్డి నర్సింహారెడ్డి, చాకలి ఐలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, కమలాదేవి, బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్, దేవులపల్లి వేంకటేశ్వర్ రావు, బద్దం ఎల్లారెడ్డి వంటి ప్రజానేతల త్యాగాలను వినమ్రంగా స్మరించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు, శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్, పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఫరీద్, జిల్లా కలెక్టర్ శశాంక ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం

నవతెలంగాణ-పెద్దవంగర

తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అధికారికంగా జాతీయ సమైక్యత దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వీరగంటి మహేందర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రాజు, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వెనుకదాసుల లక్ష్మీ రామచంద్రయ్య శర్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, మండల అభివద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ సీనియర్ నాయకులు పాలకుర్తి యాదగిరి రావు, కనుకుంట్ల వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, మండల నాయకులు శ్రీరాం సుధీర్, సర్పంచ్ ధరావత్ భీమా, ఎంపీటీసీ సభ్యులు ఎర్ర సబిత, గ్రామ పార్టీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి, నీలం సోమయ్య, రెడ్డబోయిన గంగాధర్, కుకట్ల వీరన్న, భూక్యా దస్రు నాయక్, ఆరుట్ల వెంకట్ రెడ్డి, బానోత్ శ్రీనివాస్, గ్రామ రైతు కోఆర్డినేటర్లు ఈరెంటి శ్రీనివాస్, తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుక బిక్షపతి, బానోత్ గోపాల్, ఎండీ షర్ఫుద్దీన్ పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

కేసముద్రం రూరల్ : కేసముద్రం మండల కేంద్రంలోని సరస్వతి జ్యువెలర్స్ నిర్వాహకులు తంగెళ్ళపల్లి భాస్కరాచారి మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేసముద్రం ఎస్సై కోగిల తిరుపతి హాజరై ఆయన చేతుల మీదుగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ప్రతి సంవత్స రం ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నజీర్ అహ్మద్, గుగులోత్ వీరు నాయక్, రాజేష్ పాల్గొన్నారు.

వెట్టి చాకిరిని ప్రతిఘటించిన సాయుధ పోరాటం











సీపీఎం మండల పార్టీ కార్యదర్శి రామ్మూర్తి

నవతెలంగాణ-మహబూబాబాద్

వెట్టిచాకిరిని ప్రతిఘటించిన పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని సీపీఎం మండల కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తిఅన్నారు.ఆదివారం మహబూబాబాద్ మండలం బలరాం తండా ఆమనగల్లు గ్రామపంచాయతీలలో సీపీఎంమండల పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ గూగుల్ అనిమి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సాయుధ రైతాంగ పోరాటం జరుగుతున్న కాలంలోనే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని, కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య నాయకత్వంలో సాగిన ఈ పోరాటం ద్వారా పేదలకు 10 లక్షల ఎకరాల భూమి పంచారన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం స్ఫూర్తితో ప్రజలంతా తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని రామ్మూర్తి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సభ్యులు ఇస్లావత్ జోగ్యనాయక్, చేపూరి గణేష్, నాగెల్లి సురేష్, గుగులోత్ అనిమీ, గుగులోతు మంకీ, గుగులోత్ గోపి, కిషన్ రావు, శంకర్, రమేష్, ఉమా, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరయ్య

మరిపెడ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలనుకొనసాగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య అన్నారు. ఆదివారం మరిపెడ మండల కేంద్రంలోని తెలంగాణ రైతంగ సాయుధ పోరాట 75వ వార్షికోత్సవ సభను సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక భార్గవ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ ఆర్గనైజర్ బాణాల రాజన్న అధ్యక్షత వహించగా, నాయకులు అలవాల వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 1946 నుండి 1951 అక్టోబర్ 21 వరకు కొనసాగిందని తెలిపారు. 1947 భారతదేశానికి స్వతంత్రం రాగా నిజం సర్కార్ తెలంగాణను భారత దేశంలో విలీనం చేయకుండా నైజాం సర్కార్ ఉస్మాన్ ఆలీ ఖాన్ ఆధీనంలో ఉంచుకున్నారని పేర్కొన్నారు. ఈ పోరాటంలో నైజాం సర్కార్ 1500 మందిని బలిదానం చేసుకోగా, కాంగ్రెస్ నెహ్రూ సర్కార్ 2500 మందిని కాల్చి వేసిందని తెలిపారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో 4000 మంది బలిదానం కాగా 3000 గ్రామాలు వెట్టి చాకిరి నుండి విముక్తి పొందినట్లు వివరించారు. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ విజయోత్సవం కమ్యూనిస్టులు జరుగుతుండగా దీనికి సంబంధం లేని పార్టీలు అటు బీజెపి ఇటు బీఆర్ఎస్ విలీనమా.. విద్రోహమా... గందరగోళ ప్రకటనలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కందాల రమేష్, గంధసిరి పుల్లయ్య, మండల కోఆప్షన్ సభ్యులు ఆల్లి శ్రీనివాస్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, నాయకులు పసుపులేటి యాదగిరి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మధుసూదన్, ఇతర ప్రజాసంఘాల నాయకులు ఉన్నారు.

సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులే...

సీపీఎం జిల్లా కార్యవర్గసభ్యులు బొల్లం అశోక్

తొర్రూర్ రూరల్ : వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే అని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ పిలుపు నిచ్చారు. ఆదివారం సీపీఎం పార్టీ తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల స్థూపాలను మండలంలోని కంటాయపాలెం గుర్తూరు, అమ్మాపురం, హరిపిరాల గ్రామాలలో అమరవీరుల స్థూపాల వరకు బైక్ ర్యాలీ సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకూబ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అశోక్ మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేసి, ధరల స్థిరీకరణ చట్టాలు ఉల్లంఘించి, బిజెపి ప్రజలు వాడుకునే నిత్యవసర వస్తువుల ధరలను ఆహార ధాన్యాలను కత్రిమ కొరత సృష్టించి పేదలపై భారాలు మోపిందని విమర్శించారు. రష్యా భారతదేశానికి కారు చౌకగా ఇస్తున్న వంట గ్యాస్‌ను మన దేశ ప్రజలకు ఇవ్వకుండా బడా కార్పొరేట్ శక్తులైన అదాని, అంబానీలకు దారాదత్తం చేసిన ఘనత బిజెపి మోడీది అన్నారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర తెలిసిన ప్రజలే బిజెపికి గుణపాఠం చెప్తారని అన్నారు. సీపీఎం మండల కార్యదర్శి ఎండి యాకుబ్ మాట్లాడుతూ మతాల మధ్య చిచ్చుపెట్టే బిజెపి ఎజెండానే కెసిఆర్ అమలు చేస్తున్నాడని విమర్శించారు. దళితులకు ఇవ్వవలసిన దళిత బంధు బీఆర్ఎస్ బంధుగా మారిందని ఆయన విమర్శించారు. తెలంగాణ అంటేనే కమ్యూనిస్టులు కమ్యూనిస్టులు అంటేనే తెలంగాణని ఎప్పుడైనా తెలంగాణ కమ్యూనిస్టుల అడ్డేనని అని కమ్యూనిస్టుల పోరాటాలను ప్రజలంతా తొందరగా మర్చిపోరని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సోమిరెడ్డి, బోర స్వామి, మార్క సాంబయ్య, గుద్దేటి సాయి మల్లు, జమ్ముల శ్రీను, దోనక దర్గయ్య, కంటాయపాలెం ఉపసర్పంచ్ గజ్జి రామ్మూర్తి, ఉమా గాని యాకయ్య తిమ్మిడి రవి, తాళ్ల వెంకటేశ్వర్లు ,శంకర్, జితేందర్ రెడ్డి, రామ్ రెడ్డి ,కాయల ఎల్లయ్య, కుమార్, సోమన్న , ధరావత్ యాకన్న, సుమన్ ,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నిజాం సర్కారును గద్దె దించింది కమ్యూనిస్టులే..

కేసముద్రం రూరల్ : రజాకారులపై కమ్యూనిస్టు పార్టీ, ఎర్రజెండా బిడ్డలు వీరోచిత పోరాటం సాగించి భూస్వాముల ఆధీనంలో ఉన్న10లక్షల ఎకరాల భూమిని పంచి 3000 గ్రామాలను విముక్తం చేసిన ఘన చరిత్ర కమ్యూనిస్టులదని, ఎర్రజెండా సొంతమని ఇది ఎవరు కాదనలేని నగ్నసత్యం అని సీపీఎం మండల కార్యదర్శి మోడేం, వెంకటేశ్వర్లు రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి బొబ్బల, యాకూబ్ రెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ సాయుధ పోరాట 75వ వార్షికోత్సవ సభ చాగంటి కిషన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మోడెం వెంకటేశ్వర్లు, యాకూబ్ రెడ్డిలు మాట్లాడుతూ పది లక్షల ఎకరాల భూమిని కమ్యూనిస్టులు ప్రజలకు పంచిపెడితే మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో 17 లక్షల కోట్ల పైచిలుకు రూపాయలను మోడీ అనుచర గణం భారత ప్రజానీకం యొక్క డబ్బులను దోచుకుని దేశం విడిచి పారిపోయిన కార్పొరేట్ బడా చోరులకు వత్తాసు పలుకుతూ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి ఇప్పటికైనా నిజం తెలుసుకొని మాట్లాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు,రైతు సంఘం మండల అధ్యక్షులు కావటి నరసయ్య, ఐద్వా నాయకురాలు వేల్పుగొండ సావిత్ర, సీపీఎం నాయకులు గోడిశాల వెంకన్న , పుట్ట ముత్తయ్య, కదిరే రాజు, ముద్ర కోలా శ్రీను, ఏనుగు సూరారెడ్డి, ఎండి పాష, మల్లెపాక యాకయ్య, నూకల లక్ష్మయ్య మాన్సింగ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

మోడి, కేసీఆర్ పాలనను అంతమొందించాలి

గార్ల : భూ స్వాముల నుండి పేదలకు భూమి పంపిణీ చేసి,వెట్టి చాకిరీ నుండి పేదలను విముక్తి చేసిన మహత్తరమైన వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో మోడి, కేసీఆర్ పాలనలపై తిరుగుబాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాన్ని స్థానిక సీపీఎం కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయుధ పోరాట అమరవీరులు దొడ్డి కొమరయ్య,చాకలి ఐలమ్మ,జాటోత్ ఠానునాయక్, మల్లు స్వరాజ్యంల చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన వార్షికోత్సవ సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ సాయుధ పోరాటంలో లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచడం జరిగిందని, నాలుగు వేల మంది కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు ప్రాణాలు అర్పించారని,లక్షల మంది నిరాశ్రయులుగా మిగిలారన్నారు. బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రైతాంగ సాయుధ పోరాట చరిత్ర కు ఎన్ని మతం రంగులు పూసిన ముమ్మాటికి తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే అని స్పష్టం చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో కేంద్రంలో మతోన్మాద బీజెపి, రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నియంత పాలనను అంతమొందంచటానికి సీపీఎం పార్టీ నిర్వహించే పోరాటాలకు ప్రజలు కలిసి రావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు గడ్డిపాటి రాజారావు, యం.నాగమణి, ఎ.వీరాస్వామి, బి.లోకేశ్వరావు, ఆర్.శ్రీను, రామకృష్ణ, జి.వీరభద్రం, జి.శ్రీను, టి.నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కె.మహేశ్వరావు తదితరులు ఉన్నారు.

చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీనీ తిప్పికొట్టండి

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునగంటి రాజన్న

నెల్లికుదురు : తెలంగాణ సాయుధ పోరాటం నడిపిన ఘన చరిత్ర కమునిస్టులదని, దీనికి మతరంగు వేయడానికి బీజేపీ చేసే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని భారత కమ్యునిస్టు పార్టీ (మార్క్సిస్ట్) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునగంటి రాజన్న పిలుపు నిచ్చారు. సీపీఎం నెల్లికుదురు మండల కమిటి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్స వాల సమావేశాన్ని ఆదివారం ఈసంపల్లి సైదులు అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ1946-51 మధ్య సాగిన వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటానికి ప్రపంచ స్థాయి పోరాటాలలో ఒకటిగా గుర్తింపు వచ్చిందని చెప్పారు. హిందూ భూస్వాములు ముస్లిం రజాకార్లు ఒక్కటై పేద రైతుల్ని చిత్రహింసలు పెడ్తుండగా అన్ని కులాల, మతాల ప్రజలను సాయుధులుగా తీర్చిదిద్ది కమ్యూనిస్టులు జరిపిన పోరాటం వల్ల 10లక్షల ఎకరాల భూములు పేదలు స్వాధీనం చేసుకోగలిగారు. ఈ సుదీర్ఘ పోరాటంలో గ్రామాలు విముక్తి అయ్యాయని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్, నాయకులు బాబుగౌడ్, తొట నర్సయ్య, పుల్లయ్య, బానాల యాకయ్య, ఘణపురం ఎల్లయ్య, వెంకన్న పాల్గొన్నారు.

ఉధృతంగా అంగన్వాడీల పోరాటం..!







నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ అంగన్వాడీల పోరాటం ఉధృతంగా మారుతుంది. ఈ మేరకు ఆరవ రోజు సమ్మెలో భాగంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని అంగన్వాడి టీచర్స్ అండ్ అల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ ఆధ్వర్యంలో అంగన్వాడీల పోరాటాని ఉధృతం చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై సుమారు గంటపాటు ఎర్రని ఎండని సైతం లెక్కచేయకుండా రోడ్డుపై గంటసేపు రాస్తారోక నిర్వహించారు. జాతీయ రహదారిని దిగ్బందించడం ఏమిటని మహిళా ఉద్యోగులపై ఎస్సై చెయి చేసుకునే ప్రయత్నం చేశారు. మహిళా ఉద్యోగులు చేస్తున్న ఆందోళనకు మహిళా కానిస్టేబుల్ తీసుకోని రాకుండా వచ్చిన ఎస్ఐ అంగన్వాడి ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసులు పెడతాం జైల్లో పెడతాం అంటూ ఆందోళన చేస్తున్న అంగన్వాడి మహిళలను ఎస్సై హెచ్చరించారు. దీంతో పోలీసులకు అంగన్వాడి టీచర్లకు మధ్య వాగ్వాదం జరిగింది. ప్రజా అభిప్రాయాన్ని గమనించిన అంగన్వాడీలు రాస్తారోకోను విరమింప చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాణాల రాజన్న మద్దతుగా నిలుస్తూ వారికి సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అబ్బాయి పాలెం సెక్టార్ లీడర్లు రాములమ్మ స్వరూప మంగమ్మ, ధర్మారం సెక్టార్ లీడర్లు నీలమ్మ, లక్ష్మి, ఎల్లంపేట సెక్టార్ నాయకురాలుజ్యోతి, కవిత, నిలుకుర్తి సెక్టార్ నాయకురాలు ఉమా, తాళ్ల ఉకల్ సెక్టార్ లీడర్ రమా, స్వర్ణ, మరిపెడ సెక్టార్ నాయకురాలు కళమ్మ, పుష్ప, తదితరులు ఉన్నారు.

బీఎస్పీ మద్దతు...

మరిపెడ మండల కేంద్రంలో గత ఆరు రోజులుగా అంగన్వాడీ టీచర్లు అండ్ హెల్పర్లు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సంపూర్ణ మద్దతును ఇస్తున్నట్లు బిఎస్పి మహిళ జిల్లా కన్వీనర్ గూగులోత్ పార్వతి రమేష్ తెలిపారు. ఆదివారం వారు చేస్తున్న రాష్ట్ర రాస్తారోకో మద్దతు ప్రకటించారు. అనంతరం వారి సమ్మెకు సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అయినాల పరశురాములు, కార్మిక శాఖ విభాగం నాయకులు ఎడెల్లి అఖిల్, ఇతర విభాగాలకు చెందిన జిల్లా నాయకులు పాల్గొన్నారు.

నర్సింహులపేట : గత 7 రోజులుగా అంగన్వాడీ సిబ్బంది తమ డిమాండ్లను తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మెరుపు సమ్మెకు దిగి రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం నుండి మెయిన్ సెంటర్ వరకు అంగన్వాడి టీచర్లు ఆయాలు ర్యాలీ తీశారు.అనంతరం అంగన్వాడి సంఘం అధ్యక్షురాలు సంపేట లలిత మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కాలంలో ఉద్యమంలో ముందుండి కొట్లాడిన అంగన్వాడీలకు స్వరాష్ట్రంలో అన్యాయం జరిగిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన నిత్యవసర ధరల వల్ల అంగన్వాడీల యొక్క కుటుంబాలు చాలీచాలని వేతనాలతో పూట గడవని పరిస్థితిలో ఉన్నాయని ఆమె అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకుబూ పాల్గొన్నారు.

గార్ల : ప్రభుత్వ సంక్షేమ పథకాలలో తమ వంతు పాత్ర పోషిస్తున్న అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి సీఎం కేసీఆర్ వెంటనే చొరువచూపాలని సిఐటియు మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు నీలా దేవిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా తెలంగాణ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్‌లో చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం ఏడవ రోజు బతుకమ్మలతో ప్రదర్శన నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బతుకమ్మలతో పట్టణ పురవీధులలో ప్రదర్శన నిర్వహించి, స్థానిక నెహ్రూ సెంటర్‌లో బతుకమ్మలతో మానవహారం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు టి.పద్మ, వి.సుజాత,కె.వసంత, బి. క్రి ష్ణ కుమారి, భాగ్య లక్ష్మీ కనకతార, శ్రీలక్ష్మీ, ఉపేంద్ర, ఎమ్మాల్య పాల్గొన్నారు.

మరోసారి సమ్మెకు సిద్ధమవుతున్న జీపీ సిబ్బంది

భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి

నవతెలంగాణ-తొర్రూరు

గత రెండు నెలల క్రితం తమ డిమాండ్ల పరిష్కారం కోసం 34 రోజుల నిరవధిక సమ్మె చేసినా ప్రభుత్వం పట్టించుకోకపోవటానికి నిరసనగా మరోసారి జేఏసీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెకు సిద్ధమవుతున్నారని భారత కార్మిక సంఘాల సమాఖ్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. ఆదివారం తొర్రూర్ లోని స్థానిక ఐఎఫ్టియు కార్యాలయంలో జరిగిన గ్రామపంచాయతీ కార్మికుల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ 34 రోజుల సమ్మె తర్వాత రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమ్మె విరమించండి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి నేటికి 60 రోజులు గడిచిన ఎలాంటి స్పందన లేదని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులపై చూపుతున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా మరోసారి సెప్టెంబర్ 21న సమ్మె నోటీస్ ఇవ్వాలని జేఏసీ నిర్ణయించిందని రవి తెలిపారు. దానికంటే ముందుగా సెప్టెంబర్ 20 నుంచి 24 వరకు గ్రామాలలో ప్రజల వద్దకు పోయి సంతకాల సేకరణ చేయాలని,25,26,27 తేదీలలో జిల్లా కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ మండల అధ్యక్షుడు గుండాల సోమ నరసయ్య అధ్యక్షత వహించగా మాలోతు యాకయ్య,, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను ఎదుర్కోవాలి : గౌని ఐలయ్య

నవతెలంగాణ-కొత్తగూడ



ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా ప్రజల దృష్టిని మళ్లించడానికి పాలకవర్గ పార్టీలు చేస్తున్న చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను గట్టిగా ఎదుర్కోవాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య పిలుపు నిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని న్యూడెమోక్రసీ పార్టీ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో విలీనం కాదు విమోచనం కాదు సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమే అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన గౌని ఐలయ్య మాట్లాడుతూ తెగించి పోరాడి సాధించుకున్న తెలంగాణ ప్రజల్లో మత విద్వేషాలను రెచ్చగొట్టే విధానాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కుట్రలు కుతంత్రాలను, వారు చేసే ప్రయత్నాలను తిప్పికొడుతూ ప్రతిఘటించాలన్నారు. హిందుత్వ ప్రచారాలకు మోసపోకుండా సెప్టెంబర్ 17ను విద్రోహ దినంగానే జరుపుకోవాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ సదస్సులో నాయకులు పుల్లన్న, బూర్క బుచ్చి రాములు, యాదగిరి యుగంధర్, గజ్జి సోమన్న, గట్టి సురేందర్, జోగ రణధీర్, ఆగబోయిన నర్సక్క, సిద్ధ బోయిన జీవన్, పసునూరి రాజమల్లు, రాసమల్ల శ్రీను, ఈసం జగ్గారావు, ఈసం సారన్న, ఇరుప ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహమే...

నవతెలంగాణ-మహబూబాబాద్

సెప్టెంబర్ 17 ను విద్రోహ దినంగా పాటిస్తూ సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విద్రోహమే అని తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో దోపిడిని అంతం చేసే వరకు బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించాలని పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలావత్ లింగ్యా, ఎస్‌కే బాబు, పర్వత కోటేష్, జబ్బార్, నిజాముద్దీన్, గుండెల కృష్ణ, మంద పద్మ, అల్లి ఏకాంబరం, జంపాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమే...

నవతెలంగాణ-బయ్యారం

సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విద్రోహ దినమే అని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య, బయ్యారం ఎస్‌డిఎల్‌సి కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో తెలంగాణ సాయిధ రైతంగా పోరాట అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ మండల నాయకులు రామచంద్రుల మురళి, రాసమల్ల ఉప్పలయ్య, చల్లా కష్ణ, మెరుగుమల్ల శంకర్, నందగిరి సత్యం, ఏర్పి వెంకటేష్, కొత్త రాందాస్, నిమ్మర బోయిన సహదేవ్, వల్లాల బిక్షం పాల్గొన్నారు.

సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో...

సెప్టెంబర్ 17 విగ్రహ దినం కార్యక్రమాన్ని సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ తెలంగాణ అమర వీరుల స్థూపం దగ్గర నివాళి అర్పించారు.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం మండల అధ్యక్షులు రామగిరి బిక్షం మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో నైజాం రజాకార్లు దోపిడీ దౌర్జన్యాలు, గట్టి చాకిరి, అణచివేతకు అరాచకాలు అరాచకాలకు వ్యతిరేకంగా వారికి వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటం 1946 నుండి 1952 సాగిన పోరాటం సాగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాధం శెట్టి నాగేశ్వరావు, తుడుం వీరభద్రం, జేర్రిపోతుల బుచ్చయ్య, మురళి, రమేష్, శేషు, కూనూరి యుగందర్ పాల్గొన్నారు.

అనుమతులు తప్పనిసరి



నవతెలంగాణ-మహదేవపూర్

వినాయక చవితి సందర్భంగా గణేషుడి విగ్ర హాలు పెట్టుకునేవారు పోలిస్, విద్యుత్‌శాఖ అనుమతి తీసుకోవాలని సీఐ కిరణ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కమిటీ నిర్వాహకులు పోర్టల్‌లో విగ్రహం పెట్టు స్థలం, విగ్రహం ఎత్తు, సభ్యుల పేర్లు, ఫోన్ నెంబర్‌లు, నిమజ్జనం తేది తదితర వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఎవరిని ఇబ్బంది పెట్టకుండా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా విధిగా పోలీసుల సూచనలు పాటించాలని అన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని సీఐ కోరారు.

బ్లడ్ డోనర్స్ ఆర్థికసాయం



నవతెలంగాణ-మంగపేట

తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మండ లంలోని కమలాపురం గ్రామానికి చెందిన కొరి కొప్పుల సత్యం కుటుంబానికి ఆదివారం ఏటూరు నాగారం మండలానికి చెందిన బ్లడ్ డోనర్స్ సయ్యద్ వహీద్, ఎర్ర మనేని సతీష్ రూ.25,000 ఆర్థిక సాయన్ని అందించారు. కేబుల్ ఆపరేటర్‌గా పనిచేసే సత్యం మూడు సవంత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని దాతల సహకారంతో సహాయం అందించినట్లు వహీద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం బ్లడ్ డోనర్స్ తడక సుమన్, ఎండీ అజరుద్దీన్, మెరుగు హరీష్ , బండపల్లి సంతోష్, విజయ భాస్కర్, కొయ్యల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో పరుగులు తీస్తున్న ములుగు జిల్లా

ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ ఎమ్మెస్ ప్రభాకర్ రావు





నవతెలంగాణ - ములుగు

అభివద్దిలో ములుగు జిల్లా పరుగులు తీస్తున్నదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ ఎమ్మెస్ ప్రభాకర్‌రావు అన్నారు. ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు ఆదివారం ఘ నంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ ఎం ఎస్ ప్రభాకర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, పోలిస్ గౌరవ వందనం స్వీకరించారు. అనం తరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ... చరిత్రలో 1948వ సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీకి ఒక విశిష్టత ఉంద న్నారు. భారతదేశ నిర్మాణంలో తెలంగాణ భాగం పంచు కున్న ఈ రోజును తెలంగాణ జాతీయ సమైక్యత దినంగా జరుపుకుంటున్నామన్నారు. నాటి పోరాట యోధులు, మహనీయులను తలచుకోవడం అందరి బాధ్యత అన్నారు. 76 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో తెలంగాణ 60 సంవ త్సరాల పాటు అస్తిత్వం కోసం ఉద్యమించి,. నేడు స్వరాష్ట్ర మై అన్ని రంగాల్లో అద్భుత అభివృద్ధి సాధిస్తోందన్నారు. అన తికాలంలో దేశం లోనే అగ్రగామి రాష్ట్రంగా రూపుదాల్చిం దన్నారు. ములుగు జిల్లాలో రైతుబంధు ద్వారా ఇప్పటి వరకు 78వేల26 మంది రైతులకు రూ.83 కోట్ల 22 లక్షలు వారి ఖాతాలలో జమ చేశామన్నారు. 1030 మంది రైతు కుటుంబాలకు రైతు బీమా ద్వారా రూ.51 కోట్ల50 లక్షలు నామినీల ఖాతాలలో జమ చేశామన్నారు. అలాగే పంట రుణమాఫీ చేశామన్నారు. ములుగు వైద్య కళా శాల నిర్మాణానికి రూ.180 కోట్లు మంజూరు చేశారన్నారు. జిల్లాకు గిరిజన విశ్వవిద్యాలయాన్ని కూడా కేటాయించార న్నారు. జిల్లా డయాగ్నస్టిక్ హబ్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రులను కార్పోరేట్ ఆస్పత్రులకు ధీటుగా అభివద్ది చేసి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. జిల్లాలో కేసీఆర్ కిట్లు, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ చేశామన్నారు. జిల్లాలో జూన్‌లో ఆరోగ్య మహిళ పథకం ప్రారంభించి ఇప్పటి వరకు 3892 మందికి పరీక్షలు చేసినట్లు చెప్పారు. ధరణి పోర్టల్ ద్వారా 91.19 శాతం సమస్యలు పరిష్కరించామన్నారు. యునె స్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం వద్ద మౌలిక సదుపాయాల పనులు చేపట్టామన్నారు. రూ.13కోట్ల42 లక్షలతో మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయం వద్ద అభివద్ది పనులు చేశామని అన్నారు. ఇలా జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. వచ్చే 2024 మేడారం మహా జాతర విజయవంతం చేయుటకు గాను 75 కోట్ల నిధుల మంజూరుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ గౌస్ ఆలం, జిల్లా ఇంఛార్జి అదనపు కలెక్టర్ డిఎస్ వెంకన్న, ఒస్డి అశోక్ కుమార్,ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి, అదనపు ఎస్ పి సదానందం, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య, ఎంపీపీలు గండ్ర కోట శ్రీదేవీ, శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీలు గై రుద్ర మదేవి, హరిబాబు, సీఈఓ ప్రసూన్న రాణీ, వైద్యాధికారి అప్పయ్య, డీసీఓ సర్దార్ సింగ్, డీపీఓ గౌస్ హైదర్, తదితరులు పాల్గొన్నారు.



21న డ్రైవింగ్ లైసెన్స్ మేళా...

సద్వినియోగం చేసుకోవాలి : జీఎంఆర్‌ఎం ట్రస్ట్

నవతెలంగాణ-చిట్యాల

యువతకు ఈనెల 21న జీఎంఆర్‌ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాని సద్వినియోగం చేసుకోవాలని జీఎంఆర్‌ఎం ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ గండ్ర గౌతంరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రతి మండలంలో యువతకు ఉచితంగా డ్రైవింగ్ నేర్పించి లైసెన్స్ ఇస్తున్నట్టు తెలిపారు. చిట్యాల మండల యువతకు 21న జూకల్‌లోని బీఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 9 గంటలకు ఆధార్, ఫోటో, డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్స్‌తో రావాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి హాజరవుతు న్నట్టు తెలిపారు. వివరాలకు 8008387496,9000094717, 7702455175లో సంప్రదించొచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, యూత్ మండల అధ్యక్షులు నవీన్, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్, ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్, సర్పంచ్ పూర్ణచేందర్‌రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కూర మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్ చిలుముల వసంతచారి, తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్ట్ కల నెరవేర్చుతాం..

ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

ఎన్నో ఏండ్లుగా ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టుల కల నెరవేర్చుతామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. త్వరలోనే ప్రభుత్వం తరపున ఇండ్ల స్థలాల పట్టాలు అందిస్తామని హామీ ఇచ్చారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పని చేస్తున్న 37 మంది అర్హులైన జర్న లిస్టులకు ప్రభుత్వం తరపున ఇండ్ల స్థలాలు కేటయించడానికి లిస్ట్ ప్రకటిం చారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఇటీవల ఘణపురం తహసీల్దార్ 37మంది జర్న లిస్టుల సమక్షంలో డ్రా పద్ధతిలో ఇంటి స్థలాల ప్లాట్ల నెంబర్లు కేటాయించారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అభివద్ది కమిటీ కన్వీనర్ తిక్క ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిని జర్నలిస్టులు మర్యాద పూర్వకంగా కలిసారు. జర్నలిస్టుల స్థల కేటాయింపునకు సహకరించిన ఎమ్మెల్యే కు పుష్పగుచ్చం అందించి శాలువాలతో సన్మానించి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అభివద్ది కమిటీ కో కన్వీనర్లు రంజిత్, చిరంజీవి కమిటీ సభ్యులు అల్లం హరి, ఎర్రం సతీష్ కుమార్, బండారి రాజు, విజయ్, బెల్లం తిరుపతి జర్నలిస్టులు పాల్గొన్నారు.

దేశంలో అగ్రగామిగా తెలంగాణ..

అభివృద్ధి కార్యక్రమాల్లో స్ఫూర్తిదాయకం భూపాలపల్లి
రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి
ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం



నవతెలంగాణ-భూపాలపల్లి

76 ఏండ్ల స్వతంత్ర భారతంలో తెలంగాణ 60 సంవత్సరాల పాటు అస్తిత్వం కోసం ఉద్యమించిందని, నేడు స్వరాష్ట్రంలో దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా నిలిచిందని రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు పళ్ళ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం జాతీయ సమైక్య దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పళ్ళ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. సంక్షేమ, అభివద్ది కార్యక్రమాల అమలులో జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. జిల్లా కేంద్రంలో నూతన వైద్య కళాశాలతోపాటు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, గోరుకొత్తపల్లి మండలంలో నూతన తహసీల్దార్ కార్యాలయాలు ఇటీవల ప్రారంభించుకొని సేవలందిస్తున్నట్టు చెప్పారు. త్వరలో సమీకత జిల్లా కార్యాలయల భవనాన్ని, ఎస్పి కార్యాలయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్టు తెలిపారు. భూపాలపల్లి మారుమూల ప్రాంతాన్ని జిల్లా చేసి అన్ని రంగాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ అభివద్ది చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ, అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ట్రైయినీ కలెక్టర్ ఉమా శంకర్, ఎస్పీ కరుణాకర్, గ్రంధాలయసంస్థ చైర్మెన్ బుర్ర రమేష్, డీఎస్పీ రాములు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ కళ్ళేపు శోభ రఘుపతి రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గెం వెంకటరాణి సిద్దు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.



ఓటర్ నమోదులో పొందుపర్చాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

18 ఏండ్లు నిండిన యువత అర్జీలను పరిగణలోకి తీసుకొని సెప్టెంబర్ 19 కల్లా ఓటరు నమోదు జాబితాలో పొందుపర్చాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. ఆదివారం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో తహసీల్దా ర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఓటరు బదిలీ, ఓటరు నమోదు, చనిపోయిన వారి పేర్లను ఓటర్ లిస్టు నుండి తొలగిం చడంపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ తహసీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి



నవతెలంగాణ-వాజేడు

తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూ నిస్టులేనని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. వాజేడు మండలంలో గుడిసె వాసుల పోరాట కేంద్రంలో ఆదివారం తెలం గాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ గుగ్గిల దేవయ్య అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో తుమ్మల వెంకట్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 1946 నుండి 1951 వరకు తెలంగాణలో వెట్టిచాకిరికి, భూస్వాములకు వ్యతిరేకంగా ప్రజలు స్వచ్ఛందంగా తిరుగుబాటుకు నాయకత్వం వహించింది ఆంధ్ర మహాసభ కమ్యూ నిస్టు పార్టీ మాత్రమేనని అన్నారు. నాలుగున్నర వేలమంది అమరవీరుల త్యాగ ఫలంతో రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచారన్నారు. అలాంటి వీర తెలంగాణ సాయుధ పోరాటాన్ని కేంద్ర బీజేపీ పాలకులు విమోచన దినంగా పేర్కొ నడం సరికాదన్నారు. ముస్లిం రాజుకు వ్యతిరేకంగా, హిందువులు చేసిన పోరాటంగా వక్రీకరిసూ జాతీయ సమైక్యతను దెబ్బతీయడం తగదన్నారు. రాష్ట్ర ప్రజలందరూ దీనిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు తెలంగాణ సాయుధ స్ఫూర్తితో రాష్ట్రంలో 67 కేంద్రాల్లో గుడిసెలు వేసుకున్నారని అన్నారు. వారిపై రాష్ట్ర ప్రభుత్వం దాడులు చేస్తున్న దని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో భూ పోరాటాలు, ఇండ్ల స్థలాల పోరాటాలు ఉదతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు గ్యానం వాసు, ఎండి దావూద్, సిపిఎం వాజేడు మండల కమిటీ సభ్యులు బచ్చల కష్ట బాబు, బచ్చల సౌమ్య, కుమారి, తోలం ముత్తయ్య, జాగటి చిన్న తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ మహాదేవపూర్ మండల కార్యదర్శి గోమాస నరేష్

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని బీసీ బాయ్స్ హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి గోమాస నరేష్ డిమాండ చేశారు. ఆదివారం మండల కమిటీ ఆధ్వర్యంలో బీసీ బాయ్స్ హాస్టల్‌ను ఆయన సందర్శించి మాట్లాడారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని, మౌలిక సదుపాయాలు కూడా కల్పించట్లేదన్నారు. హాస్టల్ విద్యార్థులు అనేక సమ స్యలతో ఇబ్బందులు పడుతున్నా వార్డెన్ పట్టించుకోవట్లేదన్నారు. జిల్లా అధికా రులు విచారణ చేపట్టి వార్డెన్‌పై చర్యలు తీసుకోకుం ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, కార్తిక్, అశోక్, రోషన్ శ్రీ వాస్తవ, భరత్, అంజన్న, ఎస్ఎఫ్ఐ బీసీ హాస్టల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భారత జాగృతి మండల కమిటీల నియామకం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల పరిధి కొయ్యూర్ గ్రామం నాగులమ్మ ఆలయ పరిధిలో ఆదివారం భారత జాగతి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి హాజరై మండల కమిటీలు నియమించారు. మండల అధ్యక్షుడిగా గిట్ల మల్లా రెడ్డి, బీజెవైఏప్ మండల అధ్యక్షుడిగా మేకల సంజు యాదవ్, బీజేఎస్ఏఫ్ మండల అధ్యక్షుడిగా పులుగంటి ప్రణీత్‌ను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జాగతి బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కషిచేయాలని కోరారు. మన సంస్కతి సాంప్రదాయాలను పరిరక్షించి ముందుతరాలకు అందించే బాధ్యత అందరిపై ఉందని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందించే పథకాలపై ప్రజలలో చైతన్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రైతుబంధు సమితి అధ్యక్షులు గోనె శ్రీనివాసరావు, జాగతి నాయకులు వెన్నంపల్లి మహేష్, ఎలుబాక, సుజాత, చీకటి గణేష్, మాజీ మండల అధ్యక్షులు తాజుద్దీన్, అయూబ్‌ఖాన్, నర్సయ్య, రాజమణి, చంద్రకళ, రామన్న, రఘువరన్, గణేష్, సందీప్‌గౌడ్, బద్దెల వంశీ, సాయికుమార్, శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.



మత్స్య సంపదను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-మంగపేట

మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న (చేప పిల్లలు) మత్స్య సంపదను సద్వినియోగపరచుకోవాలని జిల్లా ఫిషరీష్ అధికారి శ్రీపతి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మండలంలోని మత్స్యకారులకు సంబంధించి 36 చెరువులకు గాను 6లక్షల69వేల చేపపిల్లలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి కోసం చేపట్టిన ఈ పథకాన్ని ఉపయోగించుకుని నీలి విప్లవం తీసుకువచ్చి ఆర్థిక పురోగతి సాధించాలని సూచించారు.

అంగన్‌వాడీల సమ్మె @ 7వ రోజు







నవతెలంగాణ-మల్హర్‌రావు

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తాడిచెర్ల, కొయ్యూర్ సెక్టార్ల అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు మండల కేంద్రమైన తాడిచెర్లలో తహ సీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 7వ రోజు కొనసాగింది. సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మెలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, రిటైర్డ్ బెనిఫిట్ టీచర్‌కు రూ.10 లక్షలు, ఆయాకు రూ.5లక్షలు ఇ వ్వాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యు యేట్ వర్తింపజేయాలని, హెల్త్ కార్డు రూ.5లక్షలు ఇవ్వాలని, జీతంలో సగం పింఛన్ ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు, టీఏ, డీఏలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జయప్రద, అరుణ, రమాదేవి, పద్మ, అన్నపూర్ణ, వెంకట నర్సమ్మ పాల్గొన్నారు.

మోకాళ్ళ పై నిల్చొని నిరసన

ములుగు : అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేసి, వారి డిమాండ్ల పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ ములుగులో అంగన్ వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివరా 7వ రోజు కొనసాగింది. అంగన్‌వాడీలు మోకాళ్ళ పై నిల్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె సరోజన పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ హక్కుల ను కాలరాసే విధంగా, ప్రభుత్వం,అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరారు. పద్మ రాణి, మోక్ష రాణి, రేణుక,భాగ్య లక్ష్మి, విజయ, అనసూర్య, కల్పన, రాధిక, సన, మానస బాణమ్మ స్వరూప, అలివేలు, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలి

తాడ్వాయి : అంగన్‌వాడీ టీచర్లను పర్మినెంట్ చేయాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా అధ్యక్షురాలు కురెందుల సమ్మక్క డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 11 నుండి ప్రారంభమైన అంగన్వాడీల నిరవధిక సమ్మె ఆదివారం 7వ రోజు కొనాసాగింది. మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు వినూత్నంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా సమ్మక్క పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని, తమ నాయకులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్చలు జరిపి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

ఆర్మ్ జాతీయ మహాసభలకు జిల్లా ప్రతినిధిగా గొంది రాజేష్



నవతెలంగాణ-గోవిందరావుపేట

తమిళనాడులో ఈనెల 19, 20, 21 తేదీలలో జరగబోయే ఆర్మ్(ఆదివాసి అధికార రాష్ట్రీయ మంచ్) అఖిలభారత మహాసభలకు ములుగు జిల్లా నుండి గొంది రాజేష్ ప్రతినిధిగా ఎంపికైనట్టు ఆదివాసీ గిరిజన సంఘం సహాయ కార్యదర్శి కోటి కష్టారావు ఆదివారం తెలిపారు. గొంది రాజేష్ ఎన్నిక పట్ల తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఆదివాసీ ఉద్యమాలలో పాల్గొన్న పలువురు నాయకులు మాత్రమే ఈ సమావేశాల్లో పాల్గొంటారని అన్నారు. దేశవ్యాప్తంగా 500మంది ఈ మహాసభకు హాజరవుతున్నారని, అనేక విషయాలు చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తారని అన్నారు. ములుగు జిల్లా నుండి గొంది రాజేష్ ఎన్నికవ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఇతని ఎన్నిక పట్ల జిల్లా నాయకులు , ఆదివాసీ ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు సెంట్రల్ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.


గుడుంబా తయారీ కేంద్రాలపై పోలీసుల దాడులు...

1500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

నవతెలంగాణ-వెంకటాపురం

మండల పరిధిలోని బెస్తగుడెం గ్రామ సమీపంలో గుడుంబా తయారీ కేంద్రాలపై సీఐ బండారి కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై తిరుపతిరావు, సీఆర్పిఎఫ్, స్పెషల్ పార్టీ పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 1500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. 30 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నారు. సమ్మక్క, ముత్తమ్మ, నాగరాజు, నరసిం హారావు, వెంకటేష్, నాగేశ్వరరావు, నర్సింహారావును అదుపులోకి తీసుకున్నారు. గ్రామాల్లో గుడుంబా తయారు చేస్తే వెంటనే పోలీసులకు సమాచారాన్ని అందించాల న్నారు. గుడుంబా తయారు చేసినా, విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ కుమార్ హెచ్చరించారు.

న్యాయం కోసం బాధితురాలి ధర్నా..



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి మరో యువతితో ఎంగేజ్మెంట్ చేసుకున్నాడని ఆరో పిస్తూ ప్రయుడి ఇంటి ముందు బాధితురాలు ధర్నాకు దిగిన సంఘటన భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి పెద్దకుంటపల్లిలో ఆదివారం చోటుచేసుకుంది. బాధితులురాలు తెలిపిన వివరాల ప్రకారం భూపాల పల్లి మున్సిపల్ పరిధి 11వ వార్డు పెద్దకుంటపల్లికి చెందిన భూక్య దేవ్‌సింగ్ కమల దంపతుల కుమా రుడు భూక్య జంపన్న, అదే పెద్దకుంటపల్లికి చెందిన కృష్ణవేణి రెండేండ్లుగా ప్రేమించుకుంటున్నారు. తనను పెళ్లి చేసుకుంటానని జంపన్న నమ్మబలికి ఆమెను శారీరకంగా లొంగదీసుకున్నాడు. ఈ క్రమంలో తనకు తెలియకుండా జంపన్న వేరే యువతితో ఎంగేజ్మెంట్ చేసుకోగా కృష్ణవేణి ప్రశ్నించగా నీకు దిక్కున్న చోట చెప్పుకో అంటూ బెదిరింపులకు గురి చేశాడు. దీంతో తనను పెళ్లి చేసుకోవాలని జంపన్న ఇంటికి వెళ్లగా జంపన్న, అతని కుటుంబ సభ్యులు తనను తీవ్రంగా కొట్టి హత్య చేయాలని ప్రయత్నించారని బాధితురాలు తెలిపింది. దీంతో చేసేదేమి లేక స్థానిక భూపాలపల్లి పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా జంపన్న ప్రేమించలేదని దాటవేస్తున్నాడని, సంబంధిత ఆధారాలు తన వద్ద ఉన్నాయని తెలిపింది. ఏమి చేయాలో తెలియక భూక్య జంపన్న ఇంటిముందు న్యాయ పోరాటం చేస్తున్నానని, తనకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని ఆపేది లేదని బాధితురాలు కృష్ణవేణి పేర్కొంది. ఆమె పోరాటానికి మహిళ సంఘాలు సైతం మద్దతు తెలిపాయి.

గొర్రె రమేష్ మృతి పార్టీకి తీరనిలోటు

సంతాప సభలో సిరికొండ ప్రశాంత్



నవతెలంగాణ-గణపురం

బీఆర్ఎస్ మండల యూత్ మాజీ అధ్యక్షుడు గొర్రె రమేష్ మృతి పార్టీకి, సిరికొండ కుటుంబానికి తీరనిలోటని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి తనయుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సిరికొండ ప్రశాంత్ అన్నారు. రమేష్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా ఆదివారం మైలారం గ్రామంలో ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ఆధ్వర్యంలో సంతాప సభ ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ నాయకులతో కలిసి సిరికొండ ప్రశాంత్ పాల్గొని రమేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిరికొండ ప్రశాంత్ మాట్లాడుతూ.. ఉద్యమ కాలంలో పార్టీ పట్ల, పార్టీ ఆశ యాల పట్ల అంకితభావంతో పని చేశారని కొనియాడారు. రమేష్ కుటుంబానికి సిరికొండ కుటుంబం అండగా ఉంటుందని చెప్పారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సిరికొండ యవసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
సోమవారం | సెప్టెంబర్ 18, 2023 | www.navatelangana.com

ఎన్నో పట్టణాలను నిర్మించిన వ్యక్తి 'విశ్వకర్మ'

నవతెలంగాణ- ములుగు



విశ్వకర్మ హిందూ పురాణాల ప్రకారం ఎన్నో పట్ట ణాలను విశ్వకర్మ నిర్మించాడని జిల్లా వెనుకబడిన తరగ తుల అభివృద్ధి ఆధికారి ఎస్ లక్ష్మన్ అన్నారు. ఆది వారం జిల్లా సంక్షేమ భవన్‌లో ములుగు జిల్లా వెనుకబ డిన తర గతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో విరాట్ విశ్వకర్మ జయం తిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా ప్రెసిడెంట్ ఎల్కతుర్తి రాజన్న, విశ్వకర్మ సంఘం నాయకులు అమతచారి, కొండపర్తి రాజయ్య చారి, వేలిసోజు ప్రేమసాగర, మందోజు పరిపూర్ణ చారి, జెబింకి రమణచారి, కందోజుసత్య నారాయణచారి, బీసీ కార్యాలయ సిబ్బంది హాజరై మాట్లాడారు. సకల ఉద్యోగ సంగాల అధ్యక్షులు నాగేశ్వర్‌రావు, జిల్లా అధ్యక్షుడు సంజీవయ్య, సంక్షేమ భవన కార్యాలయ సిబ్బంది, బిసి వెల్ఫేర్ శాఖా ఉద్యోగులు సరిత, జీవన్ విజయ్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంతి

నవతెలంగాణ-గోవిందరావుపేట



సకల వృత్తులకు ఆధ్యుడైన విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విశ్వకర్మ జయంతి వేడుకలు ఆదివారం పస్రా గ్రామంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు అర్చకులు ముమ్మడి ఉపేంద్రచారి పూజలు చేశారు. అనంతరం విశ్వకర్మ జయంతోత్సవ సందర్భంగా ఆయన మాట్లాడారు. పురాతన గుళ్ళ దగ్గర నుంచి అధునాతన అయోధ్య రామ మందిరం వల్లభాయ్ పటేల్ విగ్రహం, సమతా మూర్తి విగ్రహం వరకు, అనేక రకాల శిల్పకళాకృతులను సృష్టించిన చరిత్ర విశ్వకర్మ కే దక్కిందన్నారు. శగ్గోజు రవి,గాజోజు వెంకటాచారి, ,తాటికొండ శ్రీనివాస చారి, తుంగతుర్తి రామాచారి, తుంగతుర్తి రవి, కూర కోటి చారి, మరియు చల్ల ప్రసాద్,కళ్లెం రవి, నూకల కష్ణ, కంచర్ల కష్ణ ప్రసాద్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏజెన్సీ నేతకానీలను ఎస్టీ కేటగిరీలో చేర్చాలి : జాడి ఈశ్వర్

నవతెలంగాణ-గోవిందరావుపేట



ఏజెన్సీ నేతకాని కులస్తులను ఎస్టీ కేటగిరీలో చేర్చాలని నేతకాని పోరాట సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జాడీ ఈశ్వర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పస్రా గ్రామంలో నేతకాని కుల సంఘం సమావేశం స్టీరింగ్ కమిటీ చైర్మన్ జనగాం రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. జాడి ఈశ్వర్‌తో పాటు సీనియర్ నాయకులు దుర్గం రమణయ్య హాజరై మాట్లా డారు. నేతకాని సమస్యలపై భవిష్యత్ కార్యాచరణలో భాగంగా పాదయా త్రకు సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. త్వరలో నేతకాని సమస్యలపై ప్రతి రాజకీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కలిసి మా సమస్యలను విన్నవించి వినతిపత్రం ఇవ్వాలని తీర్మానం చేశామన్నారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేయాలని, ప్రభుత్వం స్పందించకుంటే అసెంబ్లీ, పార్లమెంట్‌ను కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎన్నికలకు ముందే రాజకీయ పార్టీలు, సంబంధిత నేతలు తమ డిమాండ్లపై స్పష్టమైన వైఖరి తెలపాలని కోరారు. ఈ సమావేశంలో జారీ ఈశ్వర్, జనగాం రామారావు, దుర్గం సమ్మ య్య, జనగాం వీరస్వామి, జారి వెంకన్న, గాంజర నరేష్, జాడి వినయ్, జారి నరేష్, గాంధాల నిత్యానందం, జాడి రమేష్, జనగాం ముత్తయ్య గోమాసు లక్ష్మణ్, జారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అటవీ అధికారుల వేధింపులు ఉండొద్దు

మేదరి సంఘం జిల్లా అధ్యక్షులు గైని రమేష్

నవతెలంగాణ - కాటారం



మేదరి కులస్తులపై అటవీ అధికారుల వేధింపులు ఉండకుండా చర్యలు తీసుకోవాలని మేదరి సంఘం జిల్లా అధ్యక్షులు గైని రమేష్ అన్నారు. ఆదివారం కాటారం మండలకేంద్రంలో సంఘం మండల అధ్యక్షులు పాడి రాజయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రపంచ వెదురు దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 20న జయశంకర్-భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించే కార్య క్రమాన్ని విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. మేదరులు సంఘటితంగా హక్కుల సాధన కోసం కృషి చేయాలన్నారు. నేటి పరిస్థితిల్లో ప్లాస్టిక్ మహమ్మారి రూపంలో మేదరి వృత్తి ఆదరణకు నోచుకోవట్లేదని వాపోయారు. పర్యా వరణానికి ఎలాంటి హాని తలపెట్టని వెదురు ఈ ప్రాంతంలో కనుమరుగై పోతోందని అన్నారు. కులవత్తిపై ఆధారపడి జీవించే వారు వెదురును ఇతర రాష్ట్రాల నుండి అధిక ధరలు పెట్టి కొనలేక ధరల భారంతో సతమతమ వుతున్నారని అన్నారు. దీంతో పనులు చేయలేని దుస్థితి నెలకొం దన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గడ్డి జాతికి సంబంధించిన వెదురు బొంగులపై ఎలాంటి ఆంక్షలు లేకుండా చూడాలని కోరారు. సహజ సిద్ధంగా వెదురును సమీప ప్రాంతాల నుండి తెచ్చుకునేల ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటే మేదర్లు ఆర్థికంగా ఎదిగే అవకాశాలు ఉంటాయన్నారు. అటవీ శాఖ ఆధ్వ ర్యంలో అన్ని ప్రాంతాలలో వెదురు ప్లాంటేషన్‌లు పెంచాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలల్లో మేదరి కులస్థులకు అధిక ప్రాధా న్యత ఇవ్వా లని కోరారు. జిల్లాలోని అన్ని మండలాల్లో మేదరి కులస్థుల కోసం కమ్యూ నిటీ హల్‌ల కోసం స్థలాలు, భవననిర్మాణాలకు నిధులు మంజూరు చేయా లని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రేపాల మోహన్, జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రేపాల వేణుగోపాల్, జిల్లా యువజన సంఘం ప్రధాన కార్యదర్శి చిలువేరు శ్రీధర్, మండల కోశాధికారి రేపాల రాజేశ్వర్, పాడి రాజేందర్, దీకొండ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాల్సిందే ...

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బట్టు విజయకుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఈనెల 18 నుండి 21 వరకు జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావే శాలలో ఎస్సీలలో ఏబీసీడీ వర్గీకరణ బిల్లు పెట్టాల్సిందేనని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బట్టు విజయ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ సీడబ్ల్యూసీ కమిటీలో వర్గీకరణకు మద్దతుగా తీర్మాణం చేయాలని అన్నారు. బీజేపీ అధి కారంలోకి వస్తే వంద రోజుల్లో వర్గీకరణ బిల్లు పెడతామని చెప్పి మోసం చేసిందదని అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించేలా అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రమేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సిలివేరి పవన్, నోముల సంతోష్, ఎర్ర భద్రయ్య రాజు, రమేష్ నరేష్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు సాయి, ప్రదీప్ రెడ్డి మంత్రి రాకేష్, వేషాల, శ్రావణ్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

బీసీల ఐక్యత కోసం కృషి చేద్దాం...

జాతీయ బీసీ సంఘం జిల్లా ఇన్‌చార్జి సమ్మయ్య నాయి

నవతెలంగాణ-మహదేవపూర్



బీసీల ఐక్యత కోసం కృషి చేద్దామని జాతీయ బీసీ సంఘం జిల్లా ఇన్‌చార్జి సమ్మయ్య నాయి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీసీ కమ్యూనిటీ హాల్‌లో జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు మండల స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీలు సంఘటితమైతేనే రాజ్యాధికారం సాధ్యం అవుతుందని అన్నారు. మరో సారి సమావేశమై మండల స్థాయి క మిటీలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘం కాటారం సబ్ డివిజన్ అధ్యక్షులు ఆత్మకూరి స్వామి, బీసీ కుల సంఘాల నాయకులు పోత వెంకటస్వామి, కన్నెబోయిన ఐలయ్య, గడ్డం స్వామి, చెన్నూరి చంద్రయ్య, నాగుల ధర్మయ్య, పంతకానీ సమ్మయ్య,మంథని రాజేందర్,రెబ్బ ప్రతీప్, తిప్పిరి రవి, వెన్నంపల్లి మహేష్, అడ్లూరి కిష్టయ్య, ఆన్కారి అనీల్, శివ, కనుకుల మధునయ్య, బొనగిరి చిన్నన్న,మచ్చ వెంకటస్వామి,కాసు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

రవీందర్ మృతి బాధాకరం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని సూరారం, మహాదేవపూర్‌లో గతంలో కార్యదర్శిగా విధులు నిర్వహిర్తించిన రవిందర్ ఆదివారం చొప్పదండి వద్ద లారీ ప్రమా దంలో మృతిచెందడం బాధాకరమని మండల ప్రజా ప్రతినిధులు అన్నారు. ఆదివారం బాధిత కుటుంబీకులకు సానుభూతి తెలిపారు. సర్పంచులు శ్రీపతి బాబు, నాగుల లక్ష్మారెడ్డి, ఎంపీపీ రాణిబాయ్, జెడ్పీటీసీ గుడాల అరుణ, ఎంపీడీవో రవీంద్రనాథ్, సిబ్బంది, రెండు గ్రామ పంచా యతీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్

నవతెలంగాణ- ములుగు



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్ తుక్కుగూడలో జరిగే సోనియా గాంధీ విజయ భేరి సభకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు 250 కార్లతో భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ అమరుల తల్లుల కడుపుకోత గుర్తించి సోనియాగాంధీ తెలం గాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. తెలంగాణ వస్తే మన బతుకులు మారుతాయని నమ్మిన ప్రజలను కేసీఆర్ నట్టేట ముంచాడని అన్నారు. 4 కోట్ల ప్రజల ఆకాంక్ష తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీకి రుణపడి ఉండాలని అన్నారు. ములుగు నియోజక వర్గం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని, బీఆర్ఎస్, బీజేపీ లకు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్,మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయుబ్ ఖాన్‌ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న,బై రెడ్డి భాగ్ వాన్ రెడ్డి,మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, ఎండీ అఫ్సర్ పాషా,మైల జయరామ్ రెడ్డి, చిటమట రఘు, తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు మండలం నుంచి....

మల్హర్‌రావు : తుక్కుగూడలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల నుంచి భారీగా తరలివెళ్లినట్టు ఎంపీపీ చింతల పల్లి మలహల్‌రావు తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో భారత దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందన్నారు. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. పార్టీ ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్ర జాతీయ సమైక్యత దినోత్సవం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్





















తెలంగాణ రాష్ట్ర జాతీయ సమైక్యత దినోత్సవ వేడు కల్లో భాగంగా ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ సమైక్యత దినో త్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డితో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు.

ఏటూర్‌నాగారం ఐటీడీఏ : ములుగు జిల్లా ఏటూరు నాగారం ఐటీడీఏ కార్యాలయంలో ప్రభుత్వం తలపెట్టిన జాతీయ సమైక్యత దినోత్సవంను ఆదివారం ఘనంగా నిర్వ హించారు. ముందుగా ఐటీడీఏ పీఓ కొమురం భీం విగ్ర హానికి పూలమాలవేసి, అనంతరం స్వాతంత్ర సమర యో ధులకు నివాళులర్పించారు. గిరిజనులకు గిరిజన సంఘా లకు అధికారులకు ప్రజలకు ప్రజాప్రతినిధులకు సమైక్యత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఐటీడీఏ ఏపీవో వసంత రావు ఎస్ఓ రాజకుమార్, అకౌంట్ అధికారి సంతోష్, డిప్యూటీ డీఎంహెచ్ఓ క్రాంతికుమార్, మేనేజర్ శ్రీనివాస్ ఐటీడీఏ లోని ఇతర అధికారులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ : శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవాలయం కార్యాలయం వద్ద ఆదివారం తెలంగాణ జాతీయ సమైఖ్యతా దినోత్సవం సందర్భంగా ఆలయ ఈఓ ఎస్ మహేష్ త్రివర్ణ పతకంను ఆవిష్కరించారు. ఆలయ ధర్మకర్తలు ఆడప సమ్మయ్య కామిడి రాంరెడ్డి, సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత -మోహన్ రెడ్డి, ఎంపీటీసీ రెవెల్లి మమత -నాగరాజు, సూపరింటెండెంట్ శ్రీనివాస్ దేవాలయం అర్చకులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

సర్పంచ్ శ్రీపతి బాపు ఆధ్వర్యంలో...

మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచా యతీ కార్యాలయంలో ఆదివారం జాతీయ సమైక్యత దినో త్సవం సందర్భంగా సర్పంచ్ శ్రీపతి బాపు జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. తెలంగాణ భూమి పుత్రులుగా కలిసి మెలిసి ఐక్యతతో జీవిద్దామని సర్పంచ్ అన్నారు. తెలంగాణ చరిత్రను వక్రీకరించే వారి కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్, వార్డు సభ్యులు కదార్ల శంకర్, పోత రామకష్ణ,గ్రామ కార్యదర్శి సమ్మయ్య, జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, నాయకులు శీలం లక్ష్మణ్ పాల్గొన్నారు.

మల్హర్‌రావు : తెలంగాణ రాష్ట్ర జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకల్లో భాగంగా మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు, తహసీల్దార్ కా ర్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఆయా గ్రామాల్లోని పం చాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ఆదివారం ఎంపీపీ రాణిబాయి జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఎంపీడీవో రవీంద్రనాథ్, తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య, ఏపీఎం రవీందర్, కార్యాలయం, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అలాగే మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయంలో అన్ని గ్రామపంచాయతీల్లో జెండావిష్కరించారు.

గోవిందరావుపేట : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం నిర్వహించారున. సూడి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఎంపీడీవో జె ప్రవీణ్‌కుమార్, తాసిల్దార్ అల్లం రాజకుమార్, ఎంపీఓ సాజిదా బేగం, వైస్ ఎంపీపీ సూది రెడ్డి స్వప్న, ఎంపీటీసీలు చాపల ఉమాదేవి, గుండెబోయిన నాగలక్ష్మి, ఎలిషాల స్వరూప, లావుడియా రామచందర్, కోఆప్టెడ్ మెంబర్ మొహమ్మద్ బాబర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ ఆధ్వర్యంలో...

ములుగు : జాతీయ సమైక్యత దినోత్సవం సంద ర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో ఆదివారం ఎంపీపీ గంటకోట శ్రీదేవి సుధీర్‌యాదవ్ జాతీయ జెండా ఆవి ష్కరించారు. ముందుగా ప్రజలకు జాతీయ సమైక్యత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీఓ ఇక్బాల్, అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తాసిల్దార్ ఆఫీస్‌లో....

గోవిందరావుపేట : మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తాహసిల్దార్ అల్లం రాజకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పతాక వం దనం స్వీకరించారు. అనంతరం తాహసిల్దార్ మాట్లాడుతూ తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. నేటి తెలంగాణను చక్కదిద్దుకోవాల్సిన బాధ్య త పౌరులందరిపై ఉందన్నారు. కార్యాలయ సిబ్బందితో పాటు, పస్రా పోలీసులు పాల్గొన్నారు.

చిట్యాల : చిట్యాల గ్రామపంచాయతీ కార్యాలయ ఆవ రణలో తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ ఇరుకులపాటి పూర్ణచంద్రరావు జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ విముక్తి కోసం నిజాం రజాకార్లు సాగించిన మారణకాండకు బలైన తెలంగాణ అమర వీరులకు నివాళులర్పించారు. కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని చేపట్టి, ఆంధ్ర వలసవాదుల తీరును ఎండగట్టి, తెలంగాణ సమాజాన్ని ఏకం చేసి, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించాడన్నారు. స్వరాష్ట్ర పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందేలా పరిపాలిస్తున్న నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. పంచాయతీ సెక్రెటరీ రవికుమార్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పలిమెల : మండల కేంద్రంలో ఆదివారం జాతీయ సమాఖ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపీడీవో చల్లా ప్రకాశ్ రెడ్డి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. తహసీల్దార్ స్రవంతి, ఏపీఎం రవికుమార్ ఎంపీటీసీ దండరా కళ్యాణి, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తాడ్వాయిలో ఎంపీపీ ఆధ్వర్యంలో...

తాడ్వాయి : మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ గొంది వాణిశ్రీ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ గొంది వాణిశ్రీ మాట్లాడుతూ దేశానికి 15 ఆగస్టు 1947 నా స్వాతంత్రం వచ్చిన, హైదరాబాద్ సంస్థాన ప్రజలకు మాత్రం 1948 సెప్టెంబర్ 17న స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. తహసీల్దార్ తోట రవీందర్, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, అధికారులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యా లయం సమీపంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఎమ్మెల్సీ పల్ల రాజేశ్వర్ రెడ్డి దర్శించుకున్నారు ఆలయ పూజారులు పూర్ణకుంభాలతో స్వాగతించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయసంస్థ చైర్మన్ బుర్ర రమేష్, జడ్పీ వైస్ చైర్పర్సన్ కళ్ళేపు శోభ రఘుపతి రావు, మున్సిపల్ చైర్పర్సన్ సెగ్గెం వెంకట రాణీ సిద్ధు, మున్సిపల్ వైస్ చైర్ చైర్మన్ కొత్త హరిబాబు, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, జిల్లా ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం

నవతెలంగాణ-కాటారం

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతీయ జెండాను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ గారెపెల్లి పట్టణ అధ్యక్షులు పసుల మొగిలి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఆంగోత్ సుగుణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, ఎంపీటీసీ మహేష్ రవీంద్రరావు, కొట్టె శ్రీహరి, చీమల రాజు, కొట్టె ప్రభాకర్, కుమ్మరి అశోక్, గడవేన దేవేంద్ర యాదవ్, కోడపర్తి తిరుపతి యాదవ్, కొమురయ్య తిరుపతిరెడ్డి, కాసగోని శశి, బిసుల నర్సయ్య, వినయ్, మమత, నాయకులు పాల్గొన్నారు.

జిల్లా ఆస్పత్రిలో తెలంగాణ విమోచన దినం

నవతెలంగాణ-ములుగు



తెలంగాణ విమోచన దినం సందర్భంగా ఆదివారం జిల్లా ఆస్పత్రిలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం జగదీశ్వర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశంత్వానికి చరమ గీతం పాడి తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని అందించిన అమరులను స్మరిస్తూ తెలంగాణ విమోచన దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం కొందరు వైద్య సిబ్బంది ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్‌లో రక్త దాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వైద్యులు, వైద్య సిబంది పాల్గొన్నారు.

'శిశుమందిర్' లో...

మహాదేవపూర్ : తెలంగాణా 75వ విమోచన దినోత్సవం సందర్భంగా మహదేవపూర్ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియంలో ఆదివారం జాతీయ పాతాకావిష్కరణ కార్యక్రమం చేపట్టారు. వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకులనే పూజించాలని విద్యార్థులు మట్టి గణపతులు తయారు చేసి, ఉచితంగా పంపిణీ చేశారు. పాఠశాల కరస్పాం డెంట్ జగన్మోహనచారి, అధ్యక్షుడు గుడాల కష్ణమూర్తి, సభ్యులు ఆరెందుల అంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో

మల్హర్ రావు : మండల కేంద్రమైన తాడిచర్లలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, మంథని ఇన్‌చార్జి చంద్రపట్ల సునిల్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బీజేపీ మంథని నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మోహన్ రావు, మండల ఉపాధ్యక్షులు రాగం సతీష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గంగాధరి సమ్మయ్య, మైనార్టీ సెల్ షేక్ నిషాన్ పాష, నాయకులు ముడితనపెల్లి ప్రభాకర్, నేరేడుకొమ్మ సుగుణాకర్ రావు పాల్గొన్నారు.

పస్రా గ్రమంలో....

గోవిందరావుపేట : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఆదివారం మండలంలోని దసర గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు మద్దినేని తేజ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు మద్దినేని తేజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఏనుగు రవీందర్ రెడ్డి రుద్రారపు సురేష్, మెరుగు సత్యనారాయణ ఏదునూరి రమేష్, బైరు మహిపాల్ రెడ్డి అంతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, రమాదేవి సాంసోత రాజన్న నాయక్, వెంకన్న .పొన్నం రసుపుత్ గణేష్ వినోద్, దావుల స్వప్న బద్దం జనార్ధన్, యార్లగడ్డ నాగేశ్వరరావు, పశువుల బాబురావు పాల్గొన్నారు.

ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- ములుగు

ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు ఆదివారం బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్యా జవహర్ లాల్, సీనియర్ నాయకులు మందల వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తాళ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మోదీ నాయకత్వంలో దేశం పురోగతి చెందుతుం దన్నారు. బీజేపీ నాయకులు తక్కల్లపల్లి సుమన్ రావు, జినుకల కష్ణాకర్ రావు, పైడాకుల మల్లేష్, కాసర్ల సురేష్ కుమార్, ధరమ్ సోత్ ప్రేమ్ సింగ్, కొడారి భద్రయ్య, వెంకటేష్, గణేష్, శ్రీను, రవి పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మండలంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడు కలను ఆదివారం బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహిం చారు. మండల అధ్యక్షుడు శ్రీమన్నారాయణ ప్రధాన కార్య దర్శి సూరం మహేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నాయకులు రాజేందర్, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు

కాటారం : ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో బీజేపీ మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ఫాగే రంజిత్ పాల్గొని మాట్లాడారు. జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, పూసాల రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి గంట అంకయ్య, బొంతల రవీందర్ , జిల్లాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ వర్ధన్నపేట ఇన్‌ఛార్జ్‌గా డాక్టర్ వడ్డేపల్లి

నవతెలంగాణ-కాశిబుగ్గ

బహుజన్ సమాజ్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ కార్యనిర్వహక ఇన్చార్జిగా డాక్టర్ వడ్డేపల్లి విజయ్ కుమార్ నియమితులయ్యారు. ఈమేరకు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా అధ్యక్షుడు మంద శ్యామ్ ఆదివారం నగరంలోని పార్టీ కార్యాలయంలో విజయ్ కుమార్ కు నియామక ఉత్తర్వులు అందించారు. ఈసందర్భంగా మంద శ్యామ్ మాట్లాడుతూ మహనీయులు పూలే, అంబేద్కర్, కాన్షిరం ఇలాంటి ఎందరో త్యాగధనుల ఆలోచనల పునాదులపై నిర్మితమై మాయావతి నాయకత్వంలో నడుస్తున్న బీఎస్పీని శక్తి వంచన లేకుండా శ్రమించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను దొరల గడీల పాలన నుండి విముక్తి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వరంగల్ జోనల్ మహిళా కన్వీనర్ కోల్లూరి రజిత, జిల్లా కన్వీనర్ రాజేశ్వరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ జన్ను అనిల్, వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జి బస్కే నాగరాజు, వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు చాతల్ల వేణుగోపాల్, వర్ధన్నపేట నియోజకవర్గ కార్యదర్శి వస్కుల ప్రవీణ్, తూర్పు నియోజకవర్గం ఇంఛార్జి పుష్పిత్ లయ, వర్ధన్నపేట మహిళా కన్వీనర్ లత, కోకన్వీనర్ పరమేష్ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని మండలం లోని చింత నెక్కొండ గ్రామంలో సర్పంచ్ గటిక సుష్మ ఆధ్వర్యం లో ఆదివారం జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను గ్రామపం చాయతీ కార్యాలయం లో ఎగరవేసిన అనంతరం స్వచ్ఛభారత్ మరియు పల్లె ప్రగతి కార్యక్రమ ంలో భాగంగా ఊరిలో వీధి వీధి తిరుగుతూ ప్లాస్టిక్ నివారణ, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే స్వచ్ సర్వేక్షన్ కార్యక్రమం లో భాగంగా గ్రామపంచాయతీ పాలక వర్గం,సిబ్బంది కలిసి గ్రామ వీధుల్లో చెత్తా చెదారాన్ని వూడ్చే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరిత,వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కరపత్రం విడుదల



నవతెలంగాణ-పర్వతగిరి

ఈ నెల 25న పర్వతగిరి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేయనున్న నేపథ్యంలో ఆదివారం సర్పంచ్ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, మరియు వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్, మాజీ ఉపముఖ్యమంత్రి వర్యులు, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మరియు విద్యావేత్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరవుతారని, జిల్లా నలుమూలల నుండి అన్ని కుల సంఘం ల నాయకులు, కవులు, రచయితలు, కళాకారులు,అంబేద్కర్ వాదులు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని అంబేద్కర్ యువజన సంఘం పర్వతగిరి (మాదిగ కుల సంఘం)నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంగుకుమార్, చిన్న పెల్లి దేవేందర్, జిల్లా ధర్మయ్య, బొట్ల కనకరాజు బొట్ల పెద్ద వెంకటేశ్వర్లు, డాక్టర్ జిల్లా శ్రీనివాస్, సింగారపు రమేష్, బొట్ల చిన్న వెంకటేశ్వర్లు, సుధాకర్,చిన్నపెల్లి శ్రీనివాస్, బొట్ల భాస్కర్, బొట్ల మధు, చిర్ర సునీల్, చిన్న పెల్లి కుమార్, బొట్ల కుమార్ అర్శం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-పరకాల

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17న ఆదివారం స్థానిక అమరధామంలో నిజం నిరంకుశపాలనలో అమరులైన వారిని స్మరించుకుంటూ ఘన నివాళులు మాజీ ఎమ్మెల్యే ములుగురి బిక్షపతి అర్పించారు. అనంతరం అమరులను స్మరించుకుంటూ పూలమాలలతో ఘన నివాళులర్పించారు .అనంతరం బిజెపి రాష్ట్ర నాయకులు ,మాజీ ఎమ్మెల్యే మొలుగురు బిక్షపతి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో నిజాం నిరక్షతో పాలనలో మహిళలు నిరుపేదలను ఊచ కోత కోసిన సంఘటనలు ఈ ప్రాంత బిడ్డగా ఎన్నటికీ మర్చిపోమని వారి స్మరించుకుంటూ ఈ స్తూపం ప్రారంభించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే ధర్మారెడ్డి అమరధామంలో జాతీయ జెండా ఎగరేస అర్హత లేదని అన్నారు .తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక టిఆర్ఎస్ చేతుల్లో తెలంగాణ ప్రాంతం అన్ని రంగాల్లో దోపిడీకి గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు .రాష్ట్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వమని వచ్చే సెప్టెంబర్ 17న రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా విమోచన దినోత్సవ వేడుకలను జరిపి తీరుతామని అన్నారు .ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మార్త బిక్షపతి, డాక్టర్ సంతోష్ కుమార్, డాక్టర్ కాళీ ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

బిజెపి పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలను ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే మొలుగు బిక్షపతి పాల్గొని కేక్ కట్ చేశారు .అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బిజెపి నాయకులు రక్తదానం చేశారు. అదేవిధంగా రోగులకు పండ్లు ,బ్రెడ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్పి జయంతి లాల్ ,రాజు ,నిరంజన్, సోమరాజ్ ,మేఘనాథ్, తదితరులు పాల్గొన్నారు.

తుక్కుగూడకు కదలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-సంగెం

హైదరాబాద్ తుక్కుగూడలోని రాజీవ్ గాంధీ ప్రాంగణంలో జరిగే కాంగ్రెస్ విజయబేరి సభకు మండల కాంగ్రెస్ నాయకులు కదలి వెళ్లారు. పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆదేశాల మేరకు మండలం కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామం నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున్న జెండా ఊపి బయలుదేరారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు విలాసాగరం వెంకటేశ్వర్లు,జనగాంరమేష్, అచ్చనాగరాజు,మెట్టుపల్లి రమేష్,రాధిక, గాలిచేరాలు,బాబు,సారయ్య,శ్రీకర్,ఉమేష్,నరేష్,అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు,కాంగ్రెస్ పార్టీ కార్యాకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సోనియా సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

హైదరాబాదులో జరిగే సోనియాగాంధీ సభకు ఆదివారం వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఓసిటి గ్రౌండ్ నుండి 150కార్లు, 50బస్సులలో బయలుదేరిన వాహనాలను టీపీసీసీ డెలిగేట్ నల్గొండ రమేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండా దంపతుల నాయకత్వంలో తూర్పు నియోజకవర్గం నుండి సోనియా సభకు భారీగా తరలి వెళ్లినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మీసాల ప్రకాష్, దాసరి రాజేష్, కత్తెరశాల వేణుగోపాల్, నారగోని స్వప్న, మురళి గౌడ్, మడిపల్లి కష్ణ, గిరిగిరి పుష్ప, రేణికుంట్ల శివ, ఎండి సాజిద్, ఎండి వసీం, బత్తుల వినోద్, నర్సయ్య, భాస్కర్, ప్రభాకర్, గోవర్ధన్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ గురుకుల విద్యార్థులు మట్టితో గణపతి ప్రతిమలను చేసి గణపతి నవరాత్రులలో మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దామని నినాదాలు చేస్తూ గణపతి ప్రతిమలను తల్లిదండ్రులకు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ యజ్ఞమహోత్సవం

నవతెలంగాణ-గీసుగొండ

వరంగల్ మహా నగర పరిధిలోని 16 డివిజన్ ధర్మారం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని విశ్వకర్మ కులస్థులు, శ్రీ విరాట్ విశ్వకర్మ కు ప్రత్యేక పూజలు చేసి యజ్ఞమహోత్సవం ఘనంగా నిర్వహించారు,అనంతరం విశ్వకర్మ సంఘం కన్వీనర్ కొక్కొండ శ్రీకాంత్ మాట్లాడుతూ విశ్వకర్మ హిందూ పురాణాల ప్రకారం ఎన్నో పట్టణాలను నాలుగు యుగాలలో నిర్మించాడు అని అన్నారు,సత్యయుగంలో దేవతల నివాసం కోసం స్వర్గలోకం నిర్మించాడు అని కొనియాడారు . త్రేతాయుగంలో 7సువర్ణ లంకను శివుని కోసం నిర్మించాడు అభివర్ణించాడు,ద్వాపర యుగంలో ద్వారక నగరాన్ని, కలియుగంలో హస్తినాపురం,పంచభూతాలు పుట్టకపుర్వమే స్వయంభూ గా విశ్వకర్మ వెలిసారు అని మహాబారతం వంటి గ్రంథాల తెలుపుతున్నాయ అని అన్నారు. ప్రభుత్వం చొరవతీసుకొని,విశ్వకర్మలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కన్నోజు మదన్ మోహన చారి, ధనకంటి నవీన్,కట్రోజ్ హరినాథ్,కట్రోజ్ రవీందర్,కట్రోజ్ హరికష్ణ, ఉప్పుల ప్రశాంత్ ఉప్పుల,ఉపేంద్రమ్మ, మాజీ కారోబార్ కొట్టె ముట్టిలింగం,పద్మశాలి సంఘము జిల్లా నాయకులు కిష్టయ్య, సంకతాల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ అడ్మిషన్లకు చివరి అవకాశం

నవతెలంగాణ-గీసుగొండ

డిగ్రీ ఆన్ లైన్ సర్వీస్ తెలంగాణ (దోస్తు)2023-24 గాను డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి గాను అడ్మిషన్ పొందడానికి ఈ నెల సెప్టెంబర్ 21 నుండి 24 వరకు రాష్ట్ర ప్రభుత్వం చివరి అవకాశం కలిపించినదని,అలాగే 19 నుండి 20 తేది వరకు ఒక గ్రూపులు మారడానికి అవకాశం ఇవ్వడం జరిగిందని ధర్మారం ఎస్.ఎస్.డిగ్రీ కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-పర్వతగిరి

జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపీపీ లునావత్ కమల జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం గ్రామ పంచాయతి కార్యాలయం లో డాక్టర్ బి అర్ అంబేద్కర్, మహాత్మ గాంధీ చిత్ర పటాలకు ఎంపీపీ కమల,స్థానిక సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర్ రావు లు కలిసి పూల మాలలు వేసి జాతీయ జెండా ఎగురవేశారు.అలాగే తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ వెంకటస్వామి,పోలీస్ స్టేషన్లో ఎస్సై ఇమ్మడి వీరభద్ర రావు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మండల వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ రాజ్,జెడ్పీ ఎస్ ఎస్,పి ఎస్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జలీల్, చంద్రమౌళి,మోడల్ స్కూల్ లో ప్రిన్సిపాల్ శ్రీదేవి,కేజీబివి పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ నజియా సల్మాసాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో డి సి ఓ సమ్మయ్య, వ్యవసాయ శాఖాధికారి కార్యాలయం లో ఏ ఓ ప్రశాంత్ కుమార్,కల్లెడ సొసైటీ కార్యాలయం లో చైర్మన్ మనోజ్ కుమార్, చౌటపల్లి లో సొసైటీ చైర్మన్ గొర్రె దేవేందర్ అలాగే మండలం లోని ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్ లు జాతీయ జెండా ఆవిష్కరణలు చేశారు.

సంగెం:

జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కందకట్ల కళావతి, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ రాజ్ కుమార్, పోలీస్ స్టేషన్లో ఎస్సై భరత్,వ్యవసాయ కార్యాలయంలో ఏఓ యాకయ్య,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అశోక్,పశువైద్యశాలలో డాక్టర్ వల్లే రాజు, జెండా ఆవిష్కరించి జెండా వందనం చేశారు.మండలంలోని 33 గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఆయా గ్రామాలకు సంబంధించిన సర్పంచులు జెండా ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,వివిధ శాఖల కార్యాలయాల్లో ఉన్నతాధికారులు జెండా ఎగురవేశారు.

పర్వతగిరి:

మండలం లోని చింత నెక్కొండ గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం దేశ ప్రధాని నరేంద్ర మోదీ 73వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కుడికాల శ్రీధర్ మాట్లాడుతూ ఈరోజు మన ప్రధానమంత్రి గారు విశ్వకర్మ యోజన పథకం ప్రారంభించారు.ఈ పథకం ఆర్థికంగా వెనుకబడిన18 రకాల చేతివత్తులు చేసుకునే వారికోసం చేపట్టడం జరిగిందన్నారు. అలాగే నరేంద్ర మోదీ దేశంలోని పేద ప్రజలందరి కోసం కషి చేస్తున్నారన్నారు. కేంద్రంలో మరోసారి నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణలో ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్,నాయకులు వీరారపు పిచ్చిరెడ్డి, బత్తిని దేవేందర్,వినోద్, రాజారాం, పిల్లల రాములు, రాజు, శీను, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి:

మండలం లోని అన్నారం షరీఫ్ లో ఆదివారం నైజాం కబంధహస్తాల నుండి తెలంగాణకు స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా గ్రామంలో నైజాం విముక్త స్వాతంత్ర్య అమతోత్సవ సమితి ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ చేసి తెలంగాణ అమరవీరుల కు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఉత్సవాసమితి కన్వీనర్ చేబెల్లి మహేందర్ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్రం లభించినప్పటికీ మన తెలంగాణ ప్రాంతం నైజాం నిరంకుశ పాలనలో కొనసాగిందని, ఆ పరిపాలనలో మన పూర్వికులు ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని, నైజాంకు వ్యతిరేకంగా పోరాడి ఎందరో ఆత్మబలిదానాలు చేశారన్నారు. నాటి తెలంగాణ పోరాటాల ఫలితంగా అప్పటి భారత హోమ్ మంత్రి ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్ భాయి పటేల్ చేపట్టిన 'ఆపరేషన్ పోలో' కారణంగా 13 నెలల తర్వాత 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రాంతం విముక్తి చెందిందని తెలిపారు.ఈ అమతోత్సవాలను పురస్కరించుకొని నాటి పోరాట యోధుల చరిత్రను, వారి ఆత్మబలిదానాల స్ఫూర్తిని, నేటి తెలంగాణ సమాజానికి అందించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి కార్యదర్శి బల్లె పథ్వీరాజ్, సమితి సభ్యులు, గొల్లపెల్లి రాకేష్,కె.రాజమహేందర్,ఈ.సంతోష్,బత్తిని జలందర్, రామసాని మదు, దొంతమల సుధాకర్, గాడిపెల్లి అజయ్ బుర్ర సంతోష్, రంపే సైదులు గ్రామ పెద్దలు మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

గీసుగొండ:

జాతీయ ఆదర్శ గ్రామాలయిన మరియాపురం,గంగదేవిపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో జాతీయ తెలంగాణ సమైక్యత జెండాను ఎగరవేసిన ఆయా గ్రామాల సర్పంచులు అల్లం బాలిరెడ్డి, గొనె మల్లారెడ్డి ఈకార్యక్రమంలో ఉప సర్పంచులు చిరంజీవి,గాథం శ్రీలత, వార్డు సభ్యులు ,గ్రామస్థులు పాల్గొన్నారు.

నల్లబెల్లి:

మండలంలోని గ్రామ గ్రామాన ఎంతో వైభవంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఆయా గ్రామపంచాయతీ సర్పంచులు, మండల అధికారులు నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో సర్పంచ్ నానేబోయిన రాజారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై నగేష్ జెండా ఆవిష్కరణ చేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్ జెండా ఆవిష్కరణ నిర్వహించారు, తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బి రాజేష్ జండా ఆవిష్కరణ నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో, కార్యాలయాల్లో అధికారులు జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ గందే శ్రీలత శ్రీనివాస్ గుప్తా, పిఎసిఎస్ డైరెక్టర్ చెట్టుపల్లి మురళీధర్ రావు, అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామ పంచాయితీ పాలకవర్గ సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ:

తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ఆదివారం ఓసిటీ లోని తన క్యాంప్ కార్యాలయంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజరికపాలన నుండి తెలంగాణ సమాజం ప్రజాస్వామ్య పరిపాలన దశకు పరివర్తన చెందిందన్నారు. సెప్టెంబర్ 17న సువిశాల భారతదేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

నడికూడ:

జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని నడికూడ తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను మండల తహసిల్దార్ నాగరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిటి సత్యనారాయణ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లవుడియా హేమానాయక్, శ్రీధర్, తిరుపతి, రాజు, ప్రభాక,ర్ మహేష్, అలాగే విఆర్ఏలు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి: ఎసిపి

నవతెలంగాణ-మట్టెవాడ



నగరంలో ట్రాఫిక్కు ఎటువంటి అంతరాయం కలగకుండా గణపతి నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని వరంగల్ ట్రాఫిక్ ఏసిపి ముక్కెర భోజరాజు ప్రజలకు సూచించారు. శనివారం వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ సూచనల మేరకు గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ట్రాఫిక్ పై ఇబ్బందులు తలెత్తకుండా పలు సూచనలను తెలియజేస్తూ, ప్రజలకు తగు జాగ్రత్తలను వివరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకునే గణపతి నవరాత్రులలో తోటి ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా గణపతి మంటపాల నిర్వహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రధాన రహదారిలలో రద్దీగా ఉండే ప్రాంతాలలో గణపతి మండపాలు నిర్వహించేవారు ముందు జాగ్రత్తగా వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చూసుకోవాలని , ఇరుకైన గల్లీలలో నిర్మించే మండపాలలో రోడ్లను పూర్తిగా మూసి వేయకుండా బాధాచారులు ద్విచక్ర వాహనదారులు వెళ్లేలా ఏర్పాటు చేయాలని, మండపాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంలో ప్రజలు గుమిగుడి రోడ్డుపై నిలబడకుండా చూసుకోవాలని, కల్చరల్ ప్రోగ్రామ్ భారీ ఎత్తున ఉంటే ముందస్తుగా, లోకల్ పోలీసులకు గాని, ట్రాఫిక్ పోలీసులకు గాని తెలియజేయాలని అన్నారు. భక్తి పరమైన, పాటలు నత్యాల ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహిస్తే తమ వాహనాలను రోడ్డుపై పార్కింగ్ చేయరాదని రహదారిపై ఎటువంటి కార్యక్రమాలు చేయకూడదని , భక్తి పరమైన కార్యక్రమాల్లో ప్రజలు లగ్నమై ఉన్న సమయంలో పిల్లలు రోడ్డుపై పరిగెత్తితే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉన్నందున చిన్నపిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మండపాల వద్ద యుద్యుత్ దీపాలు వైర్ల పట్ల జాగ్రత్త వహించాలని, సామాజిక మాధ్యమాల్లో వ్యాప్తి చెందే వదంతులను నమ్మకూడదని ఎవరికైనా ఏమైనా సమస్యలు తలెత్తుతే 100కు డయల్ చేయాలని ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రజలు, గణపతి మండపాల నిర్వహకులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ట్రాఫిక్ సిఐ వెంకన్న, ఎస్సైలు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

వివేకానందుని విగ్రహం బస్టాండ్‌ను పునర్నిర్మించాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలో హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 6 లక్షల వ్యయంతో నిర్మించిన స్వామి వివేకానందుడి విగ్రహం, ఆర్టీసీ బస్టాండ్ ను ఎట్టి పరిస్థితుల్లో తొలగించకూడదని, రోడ్డు నిర్మాణ పనులకు ఇవేమీ అడ్డుగా లేవని... హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ప్రతినిధులు, గ్రామస్తులు ఆదివారం బస్టాండ్ సెంటర్లో ఆందోళన చేపట్టారు. ఇటీవల కూల్చివేసిన బస్టాండ్ ను మళ్ళీ అదే చోట నిర్మించాలని, బస్టాండ్ మధ్యలో వేసిన కరెంటు స్తంభాన్ని తక్షణమే తొలగించాలని, విగ్రహం తొలగింపు పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు వేములపల్లి రాజు మాట్లాడుతూ... గతేడాది మార్చి నెల 5 వ తేదీన అంగరంగ వైభవంగా ప్రారంభోత్సవం చేసిన విషయాన్ని వేములపల్లి రాజు గుర్తుచేశారు. రోడ్డు చివరన 35- 40 ఫీట్ల దూరంలో రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విగ్రహం, బస్టాండ్ ఉన్నాయని... ప్రజలకు ఉపయోగపడే వాటిని ఎట్టి పరిస్థితుల్లో తొలగించవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తూటి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ చెవ్వ రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షులు వరంగంటి సంతోష్, కోశాధికారి నూనె సతీష్, కార్యదర్శులు ననుమాస కర్ణాకర్, దొంతి సంతోష్, సంకటి బాబు, తాళ్లపెల్లి రమేష్, బొనగాల శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు ఈగ సత్యనారాయణ, గ్రామస్తులు అన్న కుమారస్వామి, మరాటి నర్సయ్య, హంస విజయరామరాజు, గొట్టె కుమార్, వనపర్తి కొమురయ్య, సూత్రపు సుధాకర్, మంగ సాంబయ్య, మంకు ప్రదీప్, మంచిక సదానందం, మాచర్ల ఎల్లగౌడ్, వీరమల్ల సుదర్శన్ రెడ్డి, వాకిటి విక్రమ్, వల్ల వేణు, కంప సారయ్య, రాంసింగ్, మైనాల రాజు, కందకట్ల కుమార్ పాల్గొన్నారు. ఆందోళన అనంతరం ఫౌండేషన్ ప్రతినిధులు, గ్రామస్తులంతా కలిసి... చెన్నారావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లి... స్థానిక సర్పంచి కుండె మల్లయ్య, వార్డు సభ్యులకు వినతి పత్రం ఇచ్చారు. విగ్రహానికి ఎలాంటి ఆటంక కలిగించవద్దని, బస్టాండు ను పునర్నిర్మించాలని, మధ్యలో వేసిన కరెంటు స్తంభాన్ని తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఆ తర్వాత సర్పంచ్ కుండె మల్లయ్య, ఎంపీటీసీ సభ్యుడు కంది కష్టారెడ్డి, పాలకవర్గ సభ్యులు జున్నూతుల శ్రీధర్ రెడ్డి, గట్ల శ్రీవిద్య రాంబాబు, రాసమల్ల సతీష్, మరాటి నర్సయ్య, మాచర్ల అనూష ఎల్లగౌడ్, మాజీ ఉప సర్పంచి జున్నూతల మహేందర్ రెడ్డి, సాదు కట్టారెడ్డి తదితరులు వివేకానందుడి విగ్రహం, బస్టాండ్ వద్దకు వెళ్లి పరిశీలించారు.

శ్రీ విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో విశ్వ బ్రహ్మ విశ్వకర్మ ఐక్య సంఘం మండల అధ్యక్షుడు ఆసం చంద్రమౌళి ఆధ్వర్యంలో శ్రీ విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను ఆదివారం ఎంతో వైభవంగా నిర్వహించారు. విశ్వకర్మ సంఘం జెండా ఎగురవేసి ప్రయాణికులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ గుడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, ముఖ్య అతిథిగా హాజరై విశ్వకర్మ భగవాన్ కి పూలమాలవేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రమణాచారి, ఉపాధ్యక్షుడు చంద్ర చారి, గొట్టిముక్కల రమణాచారి, జిల్లా కమిటీ సభ్యులు వడ్లూరి లక్ష్మయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, నల్లబెల్లి అధ్యక్షుడు సదాచారి, సంతోష్, నరసింహ స్వామి, కొత్తపల్లి బిక్షపతి, లింగమూర్తి, శ్రీనివాస్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీకి స్వర్గారోహణ వాహన బహూకరణ

నవతెలంగాణ-ఖానాపురం



మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామపం చాయతీకి స్వర్గారోహణ వాహనాన్ని అందించినట్లు గ్రామ సర్పంచ్ వెన్ను శతి తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఏర్పాటు చేసుకున్న విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ వారు యువతను, ప్రజలను అనుసంధానం చేసుకుంటూ ఆరు లక్షల 50వేల రూపాయలతో స్వర్గ రథాన్ని కొనుగోలు చేశారు. అనంతరం స్వర్గ రథాన్ని స్వర్గరోహన వాహనము గా మోడీపికేషన్ చేసి, ఆదివారం గ్రామ పంచాయితీ కి వారు వాహనాన్ని అందజేసినట్లు వారు తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలు, యువత అందరూ కలిసి విలేజ్ డెవలప్మెంట్ సొసైటీని స్థాపించుకొని గ్రామ అభివద్ధికి తోడ్పాటు చేస్తున్నారని తెలిపారు. గతంలో గ్రామానికి లైబ్రరీ అవసరమని నాలుగు లక్షల రూపాయలు విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ వారు గ్రామానికి అందించి వారి సేవా గుణాన్ని చాటుకున్నారని తెలిపారు . ప్రభుత్వ పాఠశాల అభివద్ధి కొరకై ఐదు లక్షల రూపాయలు సొసైటీ వారు కేటాయించారని అన్నారు. తల్లిదండ్రులు కోల్పోయి అనాధలుగా మారిన పిల్లలకు స్థానిక పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో పిల్లల పేరు మీద నాలుగు లక్షల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేసి అండగా నిలబడినారని తెలిపారు. విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ వారు గ్రామ అభివద్ధికి చేస్తున్న కషికి సర్పంచ్ వారికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో కూడా విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ వారు గ్రామ అభివద్ధికి తోడ్పాటు గా ఉండాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో విల్లేజ్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు కత్తాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి తోట రవి, ఉపాధ్యక్షులు వెన్ను పూర్ణచందర్, ఫౌండర్ ప్రెసిడెంట్ చెంచాల కష్ణ, వార్డు సభ్యులు కొండ సురేందర్, సొరపు నవీన్ , బైరగొని సుధాకర్, పోతరాజు కరుణాకర్,కుస కుమార్,మూడు బాలు, లెంకలపెళ్లి రవి,చెంచాల లక్ష్మీ నారాయణ,బత్తిని ఉమేష్,లింగబత్తుల యాకస్వామి అన్ని యువజన సంఘాల బాధ్యులు, గ్రామ పంచాయతీ బాధ్యులు పాల్గొన్నారు.

కాశిబుగ్గలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నిరసన

నవతెలంగాణ-కాశిబుగ్గ

పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కోరుతూ ఆదివారం ఎంఎస్పి తూర్పు ఇంచార్జ్ ఈర్ల కుమార్ మాదిగ ఆధ్వర్యంలో కాశిబుగ్గ అంబేద్కర్ జంక్షన్ లో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంద రాజు మాదిగ మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టకపోతే బిజెపి సిద్ధాంతకర్త అయిన పండిత్ దీన్ దయాల్ ఆశయానికి తూట్లు పొడిచినట్లే అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం పరిష్కారం చేయవలసిన సమస్యలలో వర్గీకరణ అంశం మొదటి స్థానంలో ఉందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను మధుకర్, నాయకులు కవ్వంపల్లి రవి, పోలేపాక యాదగిరి, లింగాల ఇమాన్యుల్, పోలేపాక ప్రశాంత్, వస్కుల విజయ్, డేవిడ్ రాజ్, సుదర్శన్, అమత రావు, రాజు, రవి పాల్గొన్నారు.

అవినీతి పాలన నుండి రాష్ట్రాన్ని రక్షించుకుందాం

నవతెలంగాణ-నల్లబెల్లి

అవినీతి పాలన నుండి రాష్ట్రాన్ని రక్షించుకుందాం కేంద్ర సహకారంతో అభివద్ధి చేసుకుందామని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్లో ఆదివారం భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వ సహకారంతో అద్భుతంగా అభివద్ధి చేసుకోవచ్చని, రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివద్ధి సాధించే విధంగా కేంద్రం సహకారం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి తీసుకువస్తే అభివద్ధి పరంగా నూతన అధ్యాయం మొదలవుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను, ప్రయోజనాలను సామాన్య ప్రజానీకానికి అర్థమయ్యే విధంగా ప్రతి కార్యకర్త కషి చేయాలని పిలుపునిచ్చారు. అద్భుతమైన విజన్ ఉన్న నాయకుడు ప్రధాని మోదీ దేశానికి దొరకడం అదష్టం అని అన్నారు ఇలాంటి మహానేత జన్మదినని అందరం కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలను పంచి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రేవూరి నరసింహారెడ్డి, బోట్ల పవన్, వేముల రాజు, నల్లబెల్లి సుదర్శన్ ఇతర మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ

నవతెలంగాణ-సంగెం

ఎంతో మంది అమరుల త్యాగాల ఫలితమే ఈ రోజు మనమనుభవిస్తున్న తెలంగాణ అని, రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర విమోచన దినోత్సవాన్ని నిర్వహించకుండా తెలంగాణ జాతీయ సమైక్యత వేడుకలని నిర్వహించడం రజాకార్ల పాలనలో హతమైన అమరులను అవమానించడమే అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,పరకాల నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బుట్టి కుమారస్వామి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన విజయ్ చందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ...నిజాం రజాకార్ల అకత్యాలపై సాయుధ పోరాటంలో తెలంగాణ పాత్ర ఎంతో కీలకమైనందుకు తెలంగాణ బిడ్డగా గర్విస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బుట్టి కుమారస్వామి,వరంగల్ జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్ చౌకీదార్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బెజ్జంకి శేషాద్రి, నాయకులు వడ్డి దేవేందర్ రెడ్డి,ధామెరుప్పుల చంద్రమౌళి,జక్క చేరాలు,ల్యాదల్ల రమణ,కేసరి వీరయ్య,భూక్యా వెంకన్న,బెజ్జంకి కొమ్మాలు పోలబోయిన సైడి,బోగ కోటేశ్వర్,రంగరాజు కష్ణ,మహేంధర్ నాయక్, సారమ్మ అచ్చ రాజు, రాంబాబు, సతీష్, రాజన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సాయుధ పోరాటం యువతరానికి స్ఫూర్తి

నవతెలంగాణ-సంగెం



ఆనాటి నైజాంకు వ్యతిరేకంగా, పెత్తందారులకు, భూస్వాముల దొరలకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం నేటి యువతకు ఆదర్శంగా, స్ఫూర్తిగా నిలిచిందని ఎంసిపిఐ అనుబంధ సంఘం ఏఐకేఎఫ్ మండల కమిటీ అధ్యక్షుడు కామ్రేడ్ గోనె రామచందర్ అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల వారవోత్సవాలు ఆదివారం మండలంలోని కుంటపల్లి గ్రామంలో జరిగాయి. ఈ సందర్భంగా కామ్రేడ్ గోనే రామచంద్ మాట్లాడుతూ ఆనాడు నైజాంకు వ్యతిరేకంగా,పెత్తందారులకు, భూస్వాములకు,దొరలకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటంలో పురుషులతో పాటు మహిళలు కూడా ముందుకొచ్చి ఒడిశ రాళ్లతో,కారప్పొడితో దొరలకు ఎదురు తిరిగి వారి భూములను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న నాయకులకు ప్రజలంతా సంఘీభావం తెలుపుతూ రైతు భూముల హక్కులను కాపాడుకున్నారు.కానీ ఈ రోజుల్లో కొన్ని గ్రామాల్లో ఆ రోజులల్లో భూములను వదిలేసి పట్నాలకు వలసబోయిన దొరలు మళ్ళీ మా భూమి ఉన్నదని పేద ప్రజల భూములను లాక్కొని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.దీనికి తెలంగాణ సాయుధ పోరాటమే స్ఫూర్తిగా తీసుకొని రానున్న రోజులలో భూ పోరాటాలకు పూనుకొని రైతాంగం వారి భూములను కాపాడుకునే సందర్భం వచ్చిందన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన అమరులకు జోహర్లు అర్పిస్తూ వారి ఆశయాలను ముందుకు తీసుకుపోదామని ఎర్రజెండా పట్టుకొని గ్రామ గ్రామాన అన్యాయం జరుగుతున్న వారికి అండగా నిలబడుతూ ఈ దోపిడిదారులకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాగిరవి,ఎనబోతుల సాంబయ్య,శివకుమార్,స్వరూపక్క,రౌతు శ్రీనివాసు, రమేష్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో అభివృద్ధి చేసిన సర్పంచ్ పర్వతగిరి రాజు

రాష్ట్రానికే ఆదర్శం ఆత్మకూర్



నవతెలంగాణ-ఆత్మకూర్

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో గ్రామాన్ని ఎంతో ఆదర్శంగా అభివద్ధి చేసిన సర్పంచ్ పర్వతగిరి రాజు సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం అవార్డు అందించిందని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం అన్నారు. ఆదివారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో సర్పంచ్ పర్వతగిరి రాజు ను బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం ఆధ్వర్యంలో బిజెపి నేతలు పుష్పగుచ్చాలను అందించి శాలువతో ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామలకు కేంద్ర ప్రభుత్వం ఇదే విధంగా నిధులు ఇచ్చింది కాని సద్వినియోగం చేసుకొని అభివద్ధి చేయడం వల్లనే ఈ అవార్డులు వచ్చాయని మండల పార్టీ అధ్యక్షులు సదానందం కొనియాడారు. ఆత్మకూరు మండలానికి జిల్లా,రాష్ట్ర స్థాయి అవార్డు రావడం ఎంతో ఆనందదాయకం అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకంలోనే సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణము, పల్లె ప్రకతి వనాల నిర్మాణము, ఇంకుడు గుంతలు ఇంటింటికి మరుగుదొడ్లు, సెంట్రల్ లైటింగ్ సిస్టం స్వచ్ఛభారత్ లో, కోటి 70 లక్షలతో పెద్ద చెరువు నుంచి గ్రామం మధ్యలో నుండి రాయకుండా చెరువు వరకు ఈజీఎస్ నిధులతో నిర్మాణం చేశారన్నారు. గ్రామంలో ఎంతో పట్టుదలతో పచ్చదనం పరిశుభ్రత, పరిసరాలను శుభ్రం చేయడం సర్పంచ్ పట్టుదల వలనే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్లు శ్రీకాంత్ రెడ్డి, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి సముద్రాల రవి, బీజేవైఎం నియోజకవర్గ కో కన్వీనర్ ఊగ సాయి కష్ణ,ఓబిసి మండల అధ్యక్షుడు వెల్దే సదానందం, బీజేవైఎం మండల అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి,మండల కార్యదర్శులు రవ్వ శివప్రసాద్, జిట్ట మధు,భయ్య పైడి,సోషల్ మీడియా మండల కన్వీనర్ బలభద్ర దినేష్, బిజెపి నాయకులు భయమాలగం పిస్తాల సాంబయ్య కోరుకొప్పుల ప్రశాంత్, మాచర్ల స్వామి, బలబద్ర సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

దేశ అభివృద్ధి కొరకు తోడ్పాటు అందించాలి

ఘనంగా నిట్ వరంగల్ 21వ కాన్వొకేషన్



నవతెలంగాణ-కాజీపేట

దేశ అభివద్ధి కొరకు ప్రతి ఒక్కరు తోడ్పాటునందించి అభివద్ధిలో భాగస్వాములు కావాలని, నూతన ఆవిష్కరణల కొరకు ప్రతి ఒక్కరు కషి చేయాలని 1998 పద్మశ్రీ,2013 పద్మభూషణ్ అవార్డు గ్రహీత భారతదేశ ఎన్ఐటిఐ ఆయోగ్ సభ్యులు డా. విజయ్ కుమార్ సారస్వత్ అన్నారు. జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్ నందు శనివారం 21వ స్నాతకోత్సవ కాన్వకేషన్ నిట్ ఆవరణలోని ఆడిటోరియం నందు నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా. విజయ్ కుమార్ సారస్వత్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ సాంకేతిక రంగంలో అగ్రగామిగా నిలవడానికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందిస్తూ అభివద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.నిట్ వరంగల్ 21 కాన్వకేషన్ లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలు సాధించడం కొరకు డిగ్రీలను సాధించినందుకు గాను విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలపడం జరుగుతుందని, విద్యార్థులు లక్ష్యాలను సాధించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడానికి తల్లిదండ్రుల కషి గొప్పదని, వేదాల కాలం నుండి కాన్వకేషన్ అనేది పురాతన సాంప్రదాయం, ఇది కేవలం ఆచారం వార్షిక వేడుక కాదన్నారు. విద్యా కార్యకలాపాలలో విద్యార్థులు సాధించిన విజయాలు ఉపాధ్యాయుల జీవితంలో ఒక మలుపు అన్నారు. ప్రతి విద్యార్థి ముందుకు సాగడానికి సాధించుకున్న జ్ఞానంతో జాతీయ అభివద్ధిలో గణనీయంగా దోహదపడే మార్గాలను ఎంచుకోవాలన్నారు. దేశంలో ప్రముఖ విశిష్ట సంస్థలలో ఒకటైన నిట్ వరంగల్ లో చదివిన పూర్వ విద్యార్థులు దేశానికి అనేక విధాలుగా సేవలందిస్తున్నారని, ప్రముఖ సంస్థల్లో గొప్ప చరిత్ర కలిగిన నిట్ వరంగల్ మొదట విద్యలో పేస్ స్టేట్లర్గ స్థాపించబడిన ఆర్ఇసి ఒకటి అన్నారు. గత 64 సంవత్సరాల నిట్ వరంగల్ దేశ సాంకేతిక సామాజిక ఆర్థిక అవసరాలను తీర్చడంలో అత్యుత్తమంగా పరిణితి చెందడం తమకు చాలా సంతోషాన్ని ఇస్తుందన్నారు.నిట్ వరంగల్ జాతీయ ప్రాముఖ్యత కలిగి కష్ణ రివర్ బేసిక్ మేనేజ్మెంట్ స్టడీస్, ఫ్లై ఓవర్ల పర్యవేక్షణ, హైదరాబాద్ కు చెందిన గ్రేడ్ సపరేటర్లు, ఈ అండ్ ఐసిటి అకాడమీ లో 3549 మంది శిక్షణ అందించిందని, టెక్నాలజీ హబ్ తదుపరి తరంగంలో వరంగల్ ఒకటని, ప్రస్తుతరం శాస్త్రవేత్తలు ఇంజనీర్లు మేనేజ్మెంట్ నిపుణుల సవాలు మునుపటి తరానికి చాలా భిన్నంగా ఉన్నాయన్నారు. ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను పొంది దేశ అభివద్ధిలో భాగస్వాములు కావాలని, నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ స్థాపనతో పరిశోధన ఆవిష్కరణలకు నిధులు సమకూరుస్తూ ప్రోత్సహించడం జరుగుతుందని విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దష్టి సారించాలన్నారు.వి. ఈ సంవత్సరం కాన్వొకేషన్లో బయోటెక్నాలజీకి చెందిన నివేదిత ఉలగనాథన్ ఇన్స్టిట్యూట్ గోల్డ్ మెడల్ అందుకున్నట్లు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులు విద్యార్థులకు డిగ్రీలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాన్వకేషన్ చైర్ పర్సన్ కే మధుమూర్తి, బోర్డ్ ఆఫ్ గవర్నర్ సభ్యులు సంస్థ డీన్ లు రిజిస్టర్ పలు విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

గిరిజనులు ఐక్యంగా హక్కుల రక్షణకు పోరాడాలి

నవతెలంగాణ-హన్మకొండ

దేశంలో 15 కోట్ల మంది జనాభా కలిగిన ఆదివాసీ, గిరిజన ప్రజల హక్కులను కలరాస్తూ పరిపాలిస్తున్న బీజేపీ, భిఆరెస్ ప్రభుత్వలను వచ్చే ఎన్నికల్లో గద్దె దించడమే లక్ష్యంగా గిరిజనులు ఐక్యంగా ముందుకు రావాలని హన్మకొండ జిల్లా గిరిజన సంగము (టిజిఎస్) అధ్యక్షలు పల్లకొండ శ్రీకాంత్ అన్నారు. శనివారం హన్మకొండ సౌత్ మండల గిరిజన సంగము సమావేశం హంటర్ రోడ్డు లోని ఎమ్మార్ భవన్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఎం హన్మకొండ జిల్లా కమిటీ సభ్యులు, సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో గిరిజన చట్టాలు హక్కులు సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల హక్కులను విస్మరించి, పోరాడి సాధించుకున్న హక్కులు, రాజ్యాంగం కల్పించిన హక్కులను కలరాస్తూ తెగల మధ్య విద్వేశాలను సష్టించి లబ్ది పొందాలని కుట్రలు చేస్తున్నాయి అని మండిపడ్డారు. కాబట్టి గిరిజనులు అందరూ ఐక్యంగా ప్రభుత్వ వ్యతిరేక విధానాల పై పోరాడాలని అన్నారు. గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పియించడంలో ప్రభుత్వలు విఫలం చెందాయి అన్నారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్, మాల్యా వీరన్న, స్వామి,చత్రు రమేష్, సాంబయ్య, లలిత,శారద, నంకు, భాస్కర్, నాగమణి సుజాత, రేణుక, జ్యోతి తధితరులు పాల్గొన్నారు.

విజయభేరికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు తక్కలపాడు, ముత్యాలపల్లి ,ఊరుగొండ, ఓబులాపూర్ ,దామెర ,వెంకటాపూర్ , సింగరాజుపల్లి ,పసరుగొండ మొదలైన గ్రామాల నుండి హైదరాబాదులోని తుక్కుగూడలో జరుగుతున్న కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లారు.

గీతా కార్మికులను గౌడ కులస్తులను మోసం చేస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణ ఉద్యమం ముందుండి పోరాడిన గీతా కార్మికులను,గౌడ కులస్తులను బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికష్ణ గౌడ్ అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామంలో గౌడ కులస్తుల మహా ధర్నా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గీతా కార్మికులకు గౌడ కులస్తులకు ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు ఇవ్వకుండా వివక్ష చూపుతోందని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో గౌడ కులస్తుల, గీతా కార్మికుల ఆగ్రహానికి గురిగాక తప్పదని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గౌడుల ఐక్యత సత్తా ప్రభుత్వానికి చూపిస్తామని వెంటనే గౌడ కులస్తుల అందరికీ గౌడ బంధు పథకంలో పది లక్షల రూపాయలు కేటాయించకుంటే గుణపాఠం చెబుతామన్నారు. ప్రతి గ్రామంలో గౌడ సొసైటీలకు ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని గీతా కార్మిక సొసైటీకి అందజేయాలన్నారు. సాధారణ మరణం, ప్రమాదవశాత్తు మరణం గానీ జరుగుతే 10 లక్షల రూపాయలు ఎక్సిగేసియా ప్రభుత్వం చెల్లించాలన్నారు. ప్రతి గీతా కార్మికునికి బైకులను అందజేసి గౌడవత్తికి సహకరించాలని లేని పక్షములో గౌడుల సత్తా చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ చిర్రా రాజు, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు గౌని సాంబయ్య , కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ , చింత రమేష్ , మల్లేష్ , మార్క రజనీకర్ , సుమన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విశ్వకర్మ జయంతి యజ్ఞ మహోత్సవం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ చౌరస్తాలోని ఆదివారం రోజున శ్రీ విశ్వకర్మ జయంతి యజ్ఞ మహొత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. విశ్వకర్మ రాష్ట్ర సీనియర్ నాయకులు పెందుట చక్రపాణి మాట్లాడుతూ ఈరోజు నా హనుమకొండ చౌరస్తాలోని విశ్వకర్మ జయంతి సందర్భంగా సుమారుగా 500 మందికి మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మహా యజ్ఞాన్ని కూడా నిర్వహించడం విశ్వకర్మలు చాలా వెనుకబడి ఉన్నారు కాబట్టి తెలంగాణ ప్రభుత్వం వారిని అన్ని రంగాలలో ముందు నడిపించాలని విశ్వకర్మకులకు ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది, వేలాదిమంది విశ్వకర్మ సంఘాల వారు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో విశ్వకర్మ హనుమకొండ పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు పానుగంటి వెంకటరమణ, పానుగంటి శ్రీధర్, శ్రీరామోజు, ప్రవీణ్ శ్రీ రామోజీ, జీలేందర్ కొండపర్తి కిరణ్ స్వర్ణకార సంఘ సభ్యులు, తదితర విశ్వకర్మ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

విద్యుత్ ప్రమాదంలో ఎద్దు మృతి

నవతెలంగాణ -హసన్‌పర్తి

విద్యుత్ ప్రమాదంలో ఎద్దు మృతి చెందిన ఘటన ఆదివారం జయగిరిలో చోటు చేసుకుంది. స్థానికులు, బాదితుల కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే.. మండలంలోని జయగిరికి చెందిన దండెబోయిన రవికి చెందిన ఎద్దు ఆదివారం గ్రామంలో తెగిపోయిన వైరు దాటుతుండగా ప్రమాదావశాత్తు సర్వీస్ వైర్ తొక్కడంతో అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో బాదిత కుటుంబ సభ్యులు లబోదిబోమంటూ కన్నీరు మున్నీరుగా విలపించారు. ఎద్దు మృతితో సుమారు రూ.80 వేల వరకు నష్టం జరిగి ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. బాదిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పెట్రోల్ దొంగల అరెస్టు

నవతెలంగాణ -హసన్‌పర్తి



హసన్‌పర్తి పోలీసు స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాలలో పార్కింగ్‌లో పెట్టిన వాహనాల నుంచి పెట్రోల్, డీజిల్ దొంగతనంతో పాటు అర్ధరాత్రి తాళం వేసి ఉన్న ఇళ్లలో చొరబడి దొంగతనం చేసే ఇద్దరు దొంగలను అరెస్టు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి వెల్లడించారు. ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి కథనం ప్రకారం... హసన్‌పర్తి పోలీసు స్టేషన్ పరిధి పెగడపల్లి హనుమాన్ నగర్ డబ్బాలకు చెందిన బానోతు నవీన్, గుండ్ల సింగారంకు చెందిన కేద్రి భిక్షపతిలు జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతూ ఉంటారు. ఈ క్రమంలోనే వీరిద్దరు కలిసి రాత్రివేళలో పార్కింగ్ చేసిన వాహనాలలో పెట్రోల్, డీజిల్‌తో పాటు తాళం వేసి ఉన్న ఇండ్లలో చొరబడి దొంగతనాలకు పాల్పడేవారు. ఈ క్రమంలో హసన్‌పర్తి నల్లగట్టుగుట్ట వద్ద ఎస్సై ఎండీ.వలీ, ఏఎస్సై జనార్ధన్, క్రైం కానిస్టేబుల్ క్రాంతిలు ఆదివారం వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో అనుమానాస్పదంగా కనిపించారు. వీరిని అదుపులోకి తీసుకొని విచారించగా మడిపల్లి గ్రామానికి చెందినటువంటి ట్రాక్టర్ల యందు డీజీల్ దొంగతనం చేశారని ఒప్పుకొన్నట్లు ఇన్‌స్పెక్టర్ గోపి తీలిపారు. వీరిరువురు గతంలో ఎస్సార్ యూనివర్సిటీ కళాశాలలో ఒక దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. నిందితుల్లో ఒకరైన బానోతు నవీన్‌పై హనుమకొండ, కేయూసీ పోలీసు స్టేషన్ పరిధిలో రెండు దొంగతనాల కేసులో ఉన్నట్లు తెలిపారు. ఇద్దరు దొంగలను చాకచక్యంగా పట్టుకోవడంలో నైపుణ్యం కనబర్చిన ఎస్సై ఎండీ.వలీ, ఏఎస్సై జనార్ధన్, క్రైం కానిస్టేబుల్ క్రాంతికుమార్‌లను ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ గోపి అభినందించారు. ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి హసన్‌పర్తి ప్రజలకు పలు సూచనలు చేశారు. ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లే సందర్భంలో తప్పకుండా సంబందిత పోలీసు స్టేషన్‌లో సమాచారం అందిస్తే పెట్రోలింగ్ నిర్వాహనలో బీట్ కానిస్టేబుళ్లు ఆ ఇండ్లపై నిఘా పెట్టి దొంగతనాల నివారణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ప్రజలు తమ వాహనాలను నిర్మానుష్య ప్రాంతాలలో వదలి వెల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

గ్రామ పంచాయతీకి 10 గుంటల భూమి విరాళం

దాతకు గ్రామస్తుల సన్మానం

నవతెలంగాణ -హసన్‌పర్తి



మండలంలోని బైరాన్‌పల్లి గ్రామ పంచాయతీకి ఇదే గ్రామానికి చెందిన దాత భూ యజమానులు కల్లెబోయిన భిక్షపతి, కాంగ్రేస్ పార్టీ గ్రామ అధ్యఓఉడు కల్లెబోయిన కుమారస్వామిలు తెలంగాణ జాతీయ సమైఖ్యతా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వారి తండ్రి స్మారాకార్థం 10 గుంటల భూమిని విరాళంగా ప్రకటించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ సర్పంచ్ కుందూరు సాంబరెడ్డి, ఎంపీటీసీ జట్టి మంజులకుమారస్వామి, గ్రామస్తులు సన్మానించి అభినందించారు. ఇలాంటి దాతలు ఉండడం వల్లే సమాజంలో ధర్మం నాలుగు పాదాల మీద నడుస్తుందని పలువురు గ్రామస్తులు దాతలను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తరించాలి

జిల్లా గవర్నర్ ఎన్. వేంకటేశ్వర రావు

నవతెలంగాణ -వరంగల్



రాష్ట్ర స్థాయి (మల్టిపుల్ డిస్ట్రిక్ట్-320) నాయకులు ఆదివారం 17 సెప్టెంబర్ 2023 జిల్లా (320 ఎఫ్) జిల్లా గవర్నర్ లయన్ శ్రీ ఎన్.వెంకటేశ్వర్ రావు మరియు తెలంగాణ గౌరవ మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు, మల్టిపుల్ చైర్మన్ లయన్ తీగల మోహన్ రావు, మాజీ జిల్లా 320 ఎఫ్ గవర్నర్లు, డిప్యూటీ గవర్నర్లు, మంత్రివర్గ నాయకులు అతిథులుగా పాల్గొన్నారు. మానవసేవయే మాధవసేవగా భావించే లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్, మిషన్ 1.5 (పదిహేను లక్షల మంది లయన్ సభ్యులు)తో సేవలను మరింత విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది, ప్రతి మనిషికి "గ్లోబల్ యాక్షన్ టీమ్" వివిధ విభాగాలకు 89 లయన్స్ క్లబ్‌లోని ముఖ్య నాయకులకు సేవా భావాన్ని పెంపొందించుకుంది. గ్యాట్ కాంక్లేవ్ (గ్లోబల్ యాక్షన్ టీమ్) అనేది "శిక్షణ, అవగాహన మరియు ప్రేరణ" అందించే కార్యక్రమం. గ్యాట్ కాన్‌క్లేవ్ కార్యక్రమంలో లిలయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ నుండి పీడీజీ పోకల చందర్ అంతర్జాతీయ వ్యవహారాల జిల్లా కార్యదర్శి లయన్ రేవూరి రమణారెడ్డి గారు , సీనియర్ లయన్ లీడర్ నల్ల రాజారెడ్డి గారు , రీజియన్ చైర్మన్ లయన్ కె.సుభాష్ గారు , వీపీ2 లయనెస్ కె.నిర్మల గారు, లయనెస్ కిరణ్మయి గారు , అధ్యక్షుడు , కార్యదర్శి , కోశాధికారి పాల్గొన్నారు.

వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

నవతెలంగాణ -హసన్‌పర్తి

వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం ఏర్పాటు చేయనున్న వినాయక విగ్రహాల ఏర్పాటుకు సంబందిత శాఖలతో పాటు పోలీసుల అనుమతి తీసుకోవాలని ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి అన్నారు. మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ ఆవరణలో వినాయక మండలి నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంబందిత పోలీసు శాఖ వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత సదరు దరఖాస్తుతో హసన్‌పర్తి పోలీసు స్టేషన్‌కు వచ్చి సంప్రదించాలన్నారు. ఇతర వివరాలకు 8712685124 సెల్ నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గార్ల

మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలలో జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మూడ్ శివాజీ చౌహన్, గార్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్,వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎంపిపి శివాజీ మాట్లాడుతూ తెలంగాణ భారత సమైక్యలో విలీనమైన సెప్టెంబరు 17వ తేదీన జాతీయ సమైక్యత దినోత్సవంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా గార్ల మండల ఎంపీపీ ఆఫీస్ నందు జాతీయ జెండాను ఎంపీపీ మూడ్ శివాజీ చౌహన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు స్వాతి బిందు, ఎంపీడీవో రవీంద్రావు, డిప్యూటీ తాసిల్దార్ సుధాకర్, ఎంపిఓ రజిని, పిఆర్ ఏఈ కిషోర్ కుమార్, ఎపివో సజన్ స్వరూప్, పంచాయతీ కార్యదర్శి కె.కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
9
మహబూబాబాద్
సోమవారం | సెప్టెంబర్ 18, 2023 | www.navatelangana.com

సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండలంలోని కోమటిపల్లి గ్రామంలో ఆరు లక్ష నిధులతో సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే భానోత్ శంకర్ నాయక్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ బీఆర్ఎస్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, ప్రతీ గ్రామానికి తండాలో నాణ్యమైన రోడ్డు ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో కేసముద్రం జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, ఎంపీపీ ఓలం చంద్రమోహన్, పిఎసిఎస్ ఛైర్మన్ దీకొండ వెంకన్న, గ్రామ సర్పంచ్ నీలం యాకయ్య, మండల పార్టీ అధ్యక్షులు నజీర్ అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షులు చిర్రగోని యకమూర్తి, గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

నవతెలంగాణ-నరసింహులపేట

మండల కేంద్రంలో ఆదివారం విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం జెండా ఆవిష్కరించి అనంతరం విశ్వకర్మ మండల అధ్యక్షులు పద్మయ్య చారి మాట్లాడుతూ విశ్వకర్మ జయంతి అనేది హిందూ దేవుడు, దైవిక వాస్తుశిల్పి అయిన విశ్వకర్మ పుట్టినరోజున నిర్వహించే పండుగ. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం సెప్టెంబరు 17న విశ్వకర్మ పూజను నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రామాచారి, గ్రామ అధ్యక్షులు నాగేశ్వర చారి, రాము, రవి, రామ్మూర్తి, సోమ నరసయ్య, దక్షిణామూర్తి, రాజు, యకాంబరం, శ్రీనివాస చారి, తోపాటు తదితరులు పాల్గొన్నారు

తొర్రూరులో...

తొర్రూరు : విశ్వకర్మ స్వర్ణకారులంతా ఐక్యతతో ఉండి ప్రభుత్వ పథకాలు సాధించుకోవాలని ఆ సంఘం అధ్యక్షుడు మామిండ్లపల్లి నాగేష్ అన్నారు. ఆదివారం స్థానిక సంఘ కార్యాలయంలో విశ్వకర్మ భగవానుని దీప ప్రజ్వలన చేసి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి, వెంకన్న కోశాధికారి పోలోజు బిక్షపతిలతో కలిసి అధ్యక్షులు మామిండ్ల పల్లి నాగేష్, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ డివిజన్ బులియన్ అధ్యక్షులు తంగళ్ళపల్లి విష్ణు, గౌరవ అధ్యక్షులు గజ్జల ఉపేంద్ర చారి కందగట్ల సోమశేఖర్, అలువాది సత్యనారాయణ, పానుగంటి శ్రీను, ఇటికల రాధాకృష్ణ, ఇటికాల శ్యామ్ సుందర్, గజ్జల శోభన్ బాబు, మోత్కూరి రాజేంద్ర చారి, కల్లూరి శరత్, మడుపు రాఘవాచారి, పూసాల భాస్కరాచారి, ఆకారపు నవీన్, దురుసోజు నాగేశ్వరావు, గజ్జల శ్రీనివాస్, దాసరోజు రమేష్, దాసరోజు జగదీష్ మారోజు శుభాష్ స్వర్ణకారులు పాల్గొన్నారు.

శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో...

కేసముద్రం రూరల్ : మండల కేంద్రంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఆదివారం విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని పురోహితులు నర్సింగోజు లక్ష్మణచార్యుల వేదమంత్రోచరణల నడుమ విశ్వబ్రాహ్మణులు అత్యంత భక్తిశ్రద్ధలతో విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు సత్యనారాయణ, తంగెళ్ళపల్లి భాస్కర్, బోగోజు నాగేశ్వరా చారి,బోగోజు వేణు గోపాల చారి, శ్రీరామోజు జగదీశ్వర్, రామడుగు రవీంద్రాచారి, దురు సోజు ప్రతాప చారి, కత్రోజు శ్రీను బాణాల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మను ఆదర్శంగా తీసుకోవాలి : శర్మ

పెద్దవంగర : విరాట్ విశ్వకర్మను ఆదర్శంగా తీసుకుని ప్రతీ ఒక్కరు సన్మార్గంలో నడవాలని మండల అభివద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు తంగళ్ళపల్లి మల్లికార్జున చారి అన్నారు. ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు బోగోజు భద్రయ్య చారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు బోగోజు రత్నవిలాచారి, బోగోజు కాంతా చారి, బోగోజు వేదాచారి, యాకేశ్వరాచారి, పోలోజు సోమ బ్రహ్మచారి, తేలుకుంట్ల సోమయ్య చారి, తేలుకుంట్ల నరేందర్, తేలుకుంట్ల సతీష్, రామగిరి రాము తదితరులు పాల్గొన్నారు.

సృష్టికి మూలం విశ్వకర్మ...

ఇనుగుర్తి : మండలంలోని చిన్ననాగారం గ్రామంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో ఆదివారం విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని పురోహితులు నార బత్తుల నరసింహచార్యుల వేద మంత్రోచ్ఛరణల నడుమ విశ్వబ్రాహ్మణులు అత్యంత భక్తిశ్రద్ధలతో విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పోలోజు ఈశ్వర చారి, ఉపాధ్యక్షులు రావుల రాజేశ్వర చారి, గౌరవ అధ్యక్షులు పోలోజు సోమేశ్వర చారి, మునిగంటి నరేష్ చారి, నెల్లికుదురు మండలం ప్రధాన కార్యదర్శి పోలోజు వ్యాకరణ చారి, గ్రామ విశ్వకర్మలు అందరూ కుటుంబ సమేతంగా పాల్గొని విశ్వకర్మ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

విశ్వకర్మ జయంతి వేడుకలు...

గార్ల : విశ్వకర్మ జయంతి ఉత్సవాలను గార్ల,డోర్నకల్ మండలాలకు చెందిన విశ్వబ్రాహ్మణులు మండలంలోని తీర్లాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భోల్లోజు రత్నమాచారి-సత్యవతి దంపతుల చేతుల మీదుగా జెండాను ఎగురవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వకర్మ జయంతిని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మూడ్ శివాజీ చౌహన్,ఆలయ కమిటీ అధ్యక్షులు రావూరి సత్యనారాయణ,సంఘం నాయకులు ఆర్.రాముడు, చలపతి రావు, హరిబాబు, కృష్ణమూర్తి, ప్రభాకర్, రమేష్, పానుగంటి రాధాకృష్ణ, తాళ్లూరి వీరాచరి, రాగి కృష్ణ, బ్రహ్మం, రాధాకృష్ణ, వెంకన్న, లక్ష్మణాచారి, మహేష్ పాల్గొన్నారు.

సాంస్కృతిక పండగ ఉత్సవాల్లో సత్తా చాటిన ఏకలవ్య

నవతెలంగాణ-బయ్యారం



మండల పరిధిలోని నామాలపాడు ఈఎంఆర్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు ఈ నెల 13 నుండి 15 వరకు రాష్ట్రస్థాయి ఏకలవ్య గురుకుల పాఠశాల సాంస్కృతిక కళా ఉత్సవ మహోత్సవం 2023-24లో భాగంగా ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ కాగజ్ నగర్‌లో పోటీలు నిర్వహించగా అందులో పాల్గొని తమ ప్రతిభ నైపుణ్యాన్ని ప్రదర్శించి వివిధ రంగాల్లో ఐదు బహుమతులను అందుకున్నారు. వివిధ విభాగాల్లో నందిని, సంజన, అను, సాయికుమార్, భవ్య శ్రీలు బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా బహుమతులు అందుకు న్న విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ కె.రవిబాబు, వైస్ ప్రిన్సిపాల్ గీత, అధ్యాపక బృందం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఎంబీబీఎస్ విద్యార్థినికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గూడూరు



ఎంబీబీఎస్ సీట్ సాధించిన ఆదివాసి విద్యార్థి కుసుమాంజలికి గూడూరు ఆదివాసి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం రాత్రి 40 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. గూడూరు మండల కేంద్రంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన కొట్టెం కుసుమాంజలి నీట్ ఫలితాలలో ఎంబిబిఎస్ సీట్ సాధించింది. అడ్మిషన్ ఫీజు కట్టడానికి డబ్బులు లేక ఇంటి దగ్గరే ఉంటున్న కుసుమాంజలి చూసి ఆదివాసి ఉద్యోగులు 40 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా ఆదివాసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నిరుపేద ఆదివాసి కుటుంబానికి చెందిన కుసుమాంజలికి చాలా మంది ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు దొర పొడుగు కృష్ణమూర్తి, పటేల్ చాపల నాగయ్య, ఉద్యోగ సంఘం నాయకులు పూనెం సమ్మయ్య, ముయబోయిన వెంకన్న, దారం స్వామి, పెనుక ప్రభాకర్, చింత బాలయ్య, కొట్టెం వీరస్వామి, వాసం భద్రయ్య, రమేష్, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యతా దినోత్సవం

నవతెలంగాణ-బయ్యారం

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆదివారం జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కుమారి చేపూరి మౌనిక జాతీయ పతాకావిష్కరణ చేశారు. అదే విధంగా స్వచ్ఛతా సేవ కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ, ఎంపీటీసీ తిరుమల శైలజ రెడ్డి, సర్పంచ్ కోటమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముమ్మాటికి విద్రోహ దినమే : న్యూడెమోక్రసీ

నవతెలంగాణ-గార్ల

సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణకు జరిగింది ముమ్మాటికి విద్రోహ దినమే అని న్యూడెమోక్రసి మండల నాయకులు గౌని భద్రయ్య, సర్పంచ్ కుసిని బాబు రావులు అన్నారు. మండలంలోని మద్దివంచ గ్రామంలో ఎన్‌డి ఆధ్వర్యంలో ఆదివారం విద్రోహ దిన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు విద్రోహం జరిగిన రోజుగా చూడాలని చరిత్రను వక్రీకరించి ఓట్లుగా మార్చుకోవాలని చూస్తున్న పాలకవర్గ పార్టీల కుట్రలను తెలంగాణ ప్రజలు తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. తెలంగాణలో 1946 సంవత్సరంలో కమ్యూనిస్టులు ప్రారంభించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పది లక్షల ఎకరాల భూమిని ప్రజలకు పంచారని, దాదాపు మూడు వేల గ్రామాలను నైజాం, జమీందారు భూస్వాముల నుండి విముక్తి చేసి ప్రజా రాజ్యం కోసం ప్రజలు, కమ్యూనిస్టులు కలిసి చేసిన పోరాటం చివరి దశకు వచ్చి నైజాం కోటగోడలు కూల్చే రోజున అడ్డుకోవడానికి తెలంగాణ ప్రజల చేతుల నుండి నిజాంను రక్షించడానికి నెహ్రూ, పటేల్, నిజాంలు కలిసి ప్లాన్ చేసి 1948 సెప్టెంబర్ 17న మిలిటరీని హైదరాబాద్ రాజ్యం పైకి పంపినట్లు నాటక మాడి నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ప్రజలు, కమ్యూనిస్టులను వెంటాడి నాలుగు వేల మంది కమ్యూనిస్టులను ఊచకోత కోశారని, మహిళలను వివస్త్రలను చేసి చిత్రహింసలకు గురి చేశారని గుర్తు చేశారు.

విమోచనమని ఉత్సవాలు చేయడం సిగ్గుచేటు అనీ సెప్టెంబర్ 17ను ముమ్మాటికి విద్రోహ దినంగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జి. మల్లేశం,యం శ్రీరాములు, మైబెల్లి,యం మహేష్ కుమార్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో ఆదర్శ వివాహం

నవతెలంగాణ-బయ్యారం



సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని వేజెళ్ళ సైదులు రావు భవనంలో దేవులపల్లి సందీప్, సిగ్నా లకు ఆదర్శ వివాహం జరిపించారు. పార్టీ మండల కార్యదర్శి నంబూరి మధు అధ్యక్షుతన ఆచార్యులుగా మండ రాజన్న వ్యవహరించి ఆదర్శ వివాహాన్ని జరిపించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులపాడు గ్రామానికి చెందిన యువకుడికి, అదే గ్రామానికి చెందిన యువతికి పార్టీ ఆధ్వర్యంలో ఆదర్శ వివాహం జరిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా, సాంప్రదాయాలకు భిన్నంగా సముచిత ఆలోచనతో ఆదర్శ వివాహం చేసుకోవడం అభినందనీయమన్నారు. కులం పునాదుల మీద ఒక నీతిని గాని, ఒక స్వచ్ఛమైన జాతిని గాని నిర్మించ లేమని, కులం పునాదులను బద్దలు కొట్టి అంతరాలు లేని సమానత్వ సాధనకై అంబేద్కర్, పూలే, సుందరయ్య లాంటి మహనీయులు కలలు కన్న సమాజం కై కృషి చేయాలన్నారు. కష్టమైన, నష్టమైన, సుఖమైన, దుఃఖమైన ఆదర్శ దంపతులుగా మారిన ఇరువురు అన్నివిషయాలలో సమాజం ఏలెత్తి చూపకుండా సమన్వయం చేసుకుని జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కిరణ్, డాక్టర్ చింతా రమేష్, నాయకులు మోహన్, నన్నే సాహేబ్, రాము, వివిధ సంఘాల నాయకులు, వధూవరుల బంధువులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలో నిఅమీనాపురం గ్రామంలో కృషి విద్యానికేతన్‌హైస్కూల్లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రంలోని కృషి విద్యానికేతన్ హైస్కూల్లో విద్యార్థులు అందరూ కలిసి ఈ వేడుక జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మోడం రవీందర్ గౌడ్ మాట్లాడుతూ 18 సంవత్సరాల క్రితం తమ వద్ద చదువుకున్న విద్యార్థులు మంచి ఉన్నత స్థాయికి ఎదిగి వివిధ రంగాలలో స్థిరపడడం గర్వంగా ఉందన్నారు. ఎవరు ఏ రంగంలో ఉన్న కష్టపడితే మనం అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ కన్న తల్లిదండ్రులను విద్య నేర్పిన గురువులను మర్చిపోకూడదని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం విద్యార్థులు తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను శాలువా మరియు జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోడం శోభరాణి, ప్రభాకర్, అక్బర్, సత్యం, చందా గోపి, భాస్కర్,శ్రీనివాస్, రవికుమార్, రవీందర్, సింగంశెట్టి ఏకాంతం చంటి, మల్లేశం, విద్యార్థులు రాజు, అహ్మద్, శ్రీకాంత్,ఉమేష్, అరుణ్, నజీమా,రమ, రంగ, ప్రవీణ్, కమలేష్, వెంకన్న, శివ కుమార్, రాము, బాలకృష్ణ, శ్రీకాంత్, దయాకర్, వీరేష్, వీరేందర్ పాల్గొన్నారు.

జూలకంటి శ్రీదేవికి ఘన నివాళులు

నవతెలంగాణ-బయ్యారం

మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు జూలకంటి సీతారాం రెడ్డి సతీమణి జూలకంటి శ్రీదేవి(48) అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి కాంగ్రెస్ నాయకులు, సిపిఎం నాయకులు పూలమాలతో నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి, ఎంపిటిసి మోహన్ జీ, బానోత్, సర్పంచ్ లు భాస్కర్, యాప రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న, మండల కార్యదర్శి నంబూరి మధు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

నవతెలంగాణ-నెల్లికుదురు

ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో జాతీయ ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కోడి చింతల రాజు పోలీస్ స్టేషన్లో ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్ స్థానిక గ్రామపంచాయతీలో సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి టిఆర్ఎస్ మండల కార్యాలయంలో బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పరుపాటి వెంకటరెడ్డి జాతీయ సమైక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ యాదగిరి రెడ్డి, ఎంపీటీసీ వెన్నాకుల వాణి, శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ తరంగణి, ఎంపీడీవో శేషాద్రి, ఎంపీఓ బండారు పార్థసారథి, ఎంపీడీవో కార్యాలయ సూపరెంట్ రూపేష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ రేణుక, జూనియర్ అసిస్టెంట్ దీపిక, ఏఎస్ఐ కందునూరి వెంకన్న, పోలీస్ సిబ్బంది, స్థానిక ఉపసర్పంచ్ యాకన్న, శ్రీరామగిరి పిఎసిఎస్ ఐస్ చైర్మన్ భోజ్య నాయక్ ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి : సీఐ

నవతెలంగాణ-బయ్యారం

వినాయక చవితి నవ రాత్రులు, శోభయాత్ర, మిలాద్ ఉన్ నబి పండుగ జరుపుకోను సమయంలో ప్రజా క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని సిఐ బాబురావు పలు సూచనలు చేశారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే వినాయక చవితి, మిలాద్ ఉన్ నబి వేడుకలను హిందూ, ముస్లింలు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఎవరు చేసినా, సోషల్ మీడియాలో పుకార్లు సృష్టించిన, అసత్య ప్రచార సందేశాలు పంపిన కఠిన చర్యలు తప్పవని సోషల్ మీడియా పై ప్రత్యేకంగా నిఘా ఉంటుందని తెలిపారు. వినాయక మండపాల నిర్వాహకులు ఖచ్చితంగా పోలీస్ శాఖ అనుమతి పొందాలన్నారు.

అపోహలు వీడండి . నేత్రదానం చేయండి..!

వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి సిడబ్ల్యుసి చైర్పర్సన్ నాగవాణి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



అపోహలు విడి నేత్ర దానం చేయడానికి ముందుకు రావాలని పలువురు ముఖ్య అతిథులు పిలుపునిచ్చారు. తొర్రూర్ మండలం ఫతేపూర్ గ్రామంలో నివసించే భవిరిశెట్టి లక్ష్మీ సోమయ్య కూతురు శైలజ ఈనెల మృతి చెందగా, లయన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి సూచన మేరకు శైలజ నేత్రాలను దానం చేసి మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించారు. నేత్రదాత శైలజ సంస్మరణ సభను గ్రామంలో సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్రదాత కూతురు గాయత్రి భర్త రాజు కుటుంబ సభ్యులను అభినందించారు. నేత్ర అవయవ దేహదానాలపై అవగాహన కల్పించారు ముఖ్య అతిథులు మాట్లాడుతూ నేత్రదానం చేసి ఇద్దరు అంధులలో వెలుగులు నింపడం అత్యున్నతమైన పుణ్యకార్యమని తెలిపారు. మరణానంతరం నేత్రాలను దానం చేయుటకు లయన్స్ క్లబ్ సభ్యులనుగాని 9492781306లకు ఫోన్ చేయాలని తెలిపి కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభినందన పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు సోమేశ్వర్ అల్లా బాబు, కుల బంధువులు మిత్రులు లైన్స్ క్లబ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

చెత్త రహిత పట్టణం మనందరి బాధ్యత

మున్సిపల్ చైర్మన్ మంగలపల్లి రామచంద్రయ్య, కమిషనర్ సరస్వతి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపాలిటీని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య అన్నారు.ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0లో భాగంగా ఆదివారం మున్సిపల్ పరిధిలోని ఐదవ, ఆరవ వార్డులో,అంగడి యందు ముత్యాలమ్మ టెంపుల్ ఆవరణలో ఉన్న చెత్తను తొలగించడం జరిగిందన్నారు. మున్సిపల్ కమిషనర్ సరస్వతి, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డితో కలిసి అంగడి యందు ముత్యాలమ్మ టెంపుల్ ఆవరణలో చిత్త సేకరణ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశుభ్రమైన మరియు చెత్తరహిత పట్టణం కొరకై ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0 లో నుండి ఇట్టి కార్యక్రమంలో యువత స్వచ్ఛందంగా పాల్గొని చెత్తను తొలగించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, మేనేజర్ కట్ట స్వామి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ఎన్నమనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్లు భూసాని రాము, రోజా, సంగీత రవి, పేర్ల యమునా జంప, సునీత జై సింగ్, గజానంద్, చెకిలేలా అలివేలు, దొంగరి రేవతి శంకర్, కర్నే నాగజ్యోతి నాగరాజు, గూగులోత్ శంకర్, బిజ్జాల మాధవి అనిల్, కొలుపుల శంకర్, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

హాజరైన ఎమ్మెల్యే రెడ్యానాయక్

నవతెలంగాణ-మరిపెడ

జాతీయ సమైక్యత దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఆదివారం మరిపెడ మండల కేంద్రంలోని తాహసిల్దార్, ఉప కోశాధికారి కార్యాలయం, మండల పరిషత్ ఆఫీస్, వ్యవసాయ శాఖ, పోలీస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పిఏసిఎస్ కార్యాలయం మరిపెడ మున్సిపాలిటీ కార్యాలయంతో పాటు మండలంలో ఉన్న వివిధ గ్రామ పంచాయతీల కార్యాలయాలు ప్రభుత్వ ఆఫీసుల ముందు జాతీయ జెండాను ఎగరవేశారు. మరిపెడ మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గూగులోత్ సింధూర డాక్టర్ రవి, ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, జెడ్పిటిసి సభ్యురాలు శ్రీమతి తేజావత్ శారద రవీందర్ నాయక్, పిఏసిఎస్ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి, ఎంపీడీవో కే ధన్ సింగ్, తహసిల్దార్ సైదులు, మున్సిపల్ కమిషనర్ ఏ రాజు, డాక్టరు ప్రవీణ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి వీరసింగ్, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

జాతీయ మాల మహానాడు యుద్ధానికి సిద్ధం

మాల మహానాడు రాష్ట్ర పోల్యుట్ బ్యూరో చైర్మన్ ఆశోద భాస్కర్

నవతెలంగాణ-నెల్లికుదురు



ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా జాతీయ మాల మహానాడు ఢిల్లీ వేదికగా సిద్ధమని మాల మహానాడు రాష్ట్ర బ్యూరో చైర్మన్ ఆసోద భాస్కర్ తెలిపారు. మండల కేంద్రంలో జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్ ఆధ్వర్యంలో తొర్రూర్ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో ఈనెల 20 నుండి 23 వరకు ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలవడం జరుగుతుందన్నారు. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం సరికాదని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేష్, తొర్రూరు డివిజన్ అధ్యక్షులు గొడిషాల నవీన్,జిల్లా నాయకులు పప్పుల వెంకన్న జిల్లా మహిళా నాయకురాలు పప్పుల భాగ్యలక్ష్మి, యనమల రాకేష్, గార రామచంద్రు, గార అనిల్, బొట్టుమంచి యాకన్న, మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

అంగనవాడి సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

సిఐటియు మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు

నవతెలంగాణ-నెల్లికుదురు

అంగన్వాడి టీచర్ల ఆయాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మండల సిఐటియు కార్యదర్శి ఈసంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. మండల కేంద్రంలోని అంగన్వాడీ టీచర్లు ఆయాలు ఆదివారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో కొన్ని ఏండ్లుగా అంగన్వాడీ టీచర్లు ఆయాలు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. గ్రామాలలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పద్మ అనిత, దాసరి కవిత, మాదగాని కవిత, రేణుక, ఆయాలు పొట్టకార్ల లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యంగా గణపతి నవరాత్రులు జరుపుకోవాలి

నవతెలంగాణ-కురవి

గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణపతి మహోత్సవ కమిటీ నిర్వాహకులు మత సామరస్యంగా, ఇతరుల హక్కులకు భంగం వాటిల్లకుండా గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని మహబూబాబాద్ రూరల్ సీఐ బి. రమేష్, కురవి ఎస్ఐ బి. గోపి సూచించారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ సోదరులతో ఉత్సవాల నిర్వహణపై సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకొని మతసామరస్యానికి ప్రతీకగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో గణపతి నవరాత్రుల కమిటీల నిర్వాహకులు పాల్గొన్నారు.

సొంత రాజకీయాలు మానుకోవాలి : బీఆర్ఎస్

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండలంలోని చిన్ననాగారం గ్రామంలో కొన్ని రోజుల క్రితం దళితవాడలో అసత్య ప్రచారం చేశారు. కానీ అది సరికాదు అని బిఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి చెడుపాక యాకూబ్ అన్నారు. ఆదివారం నాడు చిన్ననాగారంలోని దళితవాడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దళిత జాతికి వెలుగునిచ్చే దళిత బంధు పథకం ప్రతి దళిత బంధు, ధనికునికి కాదు ప్రతి పేదవారికి వచ్చేలా కృషి చేస్తామని, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకాలను ఎమ్మెల్యే శంకర్ నాయక్‌ను చిన్న నాగారం గ్రామానికి ఘనంగా స్వాగతం పలికి ప్రతి నిరుపేదకు మంజూరు చేపిస్తామని, సొంత రాజకీయాల కోసం అమాయకపు ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు సురేష్, చెడుపాక వెంకన్న, జల్లె అశోక్, కముటం నాగేందర్, దాసరి అశోక్, దర్గయ్య, వెంకన్న, రమేష్, కార్తీక్, గద్దెల ముఖేష్, వాళ్ల ఎల్లమ్మ, ఉపేంద్ర, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలో రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఆదివారం మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు, జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డితో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని ముప్పారం, పెద్దతండా,శ్రీరామగిరి, మదనతుర్తి, గ్రామాలలో మృతి చెందిన కుటుంబాలను ఆర్థికంగా నష్టపోయిన కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అంతేకాకుండా మండల కోఆప్షన్ సభ్యుడు రహిమాన్ సతీమణి అనారోగ్యంతో బాధపడితే ఆ కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి బీరవెల్లి యాదగిరి, రెడ్డి ఎంపీటీసీ వాణి శ్రీనివాస్,తాసిల్దార్ కోడి చింతల రాజు, ఆర్ఎస్ఎస్ జిల్లా మండల కోఆర్డినేటర్ భూక్య బాలాజీ నాయక్ వెంకటేశ్వర రెడ్డి, సర్పంచ్ మండల అధ్యక్షుడు భీముడు, ఎంపిటిసిలఫోరం మండల అధ్యక్షుడు అనిల్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ గుండా వెంకన్న, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిక్కు నాయక్, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రికి వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ రాష్ట్రంలో ఆర్టికల్ 244(1) అనుసరించి యాజమాన్యాల వారీగా ఉపాధ్యాయులకు మైదాన, ఏజెన్సీ ప్రాంతాలుగా విడివిడిగా బదిలీలు, ఏజెన్సీ ప్రాంతంలో 100 శాతం పదోన్నతులు షెడ్యూల్ ట్రైబల్స్‌కి ఇప్పించాలని రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను ఆదివారం టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మాలోత్ రామారావు నాయకత్వంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీసా చట్టం ప్రకారం గ్రామ సభకు సామాజిక, ఆర్థికాభివృద్ధి, ఉపాధి కార్యక్రమాలలో లబ్దిదారులను గుర్తించుటకు షెడ్యుల్డు ఏరియాలో ప్రత్యేకంగా అమలు చేసే చట్టమని, దీని ద్వారాపూర్తిగా స్థానిక షెడ్యుల్ ట్రైబల్స్ ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాలని తెలియజేస్తుందని పేర్కొన్నారు. ఆర్టికల్ 244(1) ప్రకారంగా షెడ్యుల్ ఏరియాలో షెడ్యుల్ ట్రైబల్స్కు మాత్రమేఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందుటకు అవకాశం ఉన్నందున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమేఏ శాతం ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు పొందుటకు న్యాయసమ్మతమైన నిర్ణయం తీసుకొని న్యాయం చేయగలరనీ ట్రైబల్ టీచర్స్ తరుపున కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పల భన్సీలాల్, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీర బన్సీలాల్, జిల్లా గౌరవ అధ్యక్షుడు ధరావత్ ఏరియా నాయక్, రాష్ట్ర కార్యదర్శి ఆంగోత్ శ్రీను నాయక్, మహబూబాద్ జిల్లా అధ్యక్షులు అజ్మీరా రూప్లా నాయక్, జిల్లా నాయకులు, దారవత్ మంగీలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి శ్రీనివాస్ పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన బచ్చు లచ్చయ్య వృద్ధాప్యంతో మతిచెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్, లచ్చయ్య భౌతికయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మెరబోయిన రవి, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గద్దల స్వామి, సుధాకర్, యూత్ అధ్యక్షుడు ఆలేటి మధు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కాసోజు సోమాచారి, గద్దల ఉప్పలయ్య, గద్దల వెంకన్న, మహంకాళి వెంకన్న, గద్దల సోమనర్సయ్య, గద్దల వెంకన్న, ఎల్లయ్య, వెంకటేష్, శివకుమార్, రాజు, నరసింహా చారి, సంపత్ తదితరులు ఉన్నారు.

తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక

నవతెలంగాణ-నెల్లికుదురు

తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కనక చంద్రం ఆదేశాల మేరకు మహబూబాద్ జిల్లా నూతనంగా రెగ్యులర్ అయినటువంటి అధ్యాపకులతో నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర కో కన్వీనర్ శ్రీ గంగారపు రమేష్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షునిగా నెలకుర్తి నాగిరెడ్డి ,ప్రధాన కార్యదర్శిగా కందికొండ బాబు, అసోసియేట్ అధ్యక్షునిగా దేశెట్టి యాకన్న,వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బండారు రవి, వైస్ ప్రెసిడెంట్‌గా కిరణ్ కుమార్, వీరస్వామి, ట్రెజరర్‌గా అనంతుల బాలకృష్ణ, స్టేట్ కౌన్సిలర్లుగా నాగరాజు, మల్లయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కృష్ణ, లేడీ సెక్రటరీగా కుసుమ, జాయింట్ సెక్రటరీగా వెంకటేశ్వర్లు, సురేందర్. సమాచార సెక్రటరీగా కొమ్మాలు,సెక్రటరీలుగాఉప్పలయ్య, సంతోష్, అడ్వైజరి సెక్రెటరీగా సదాశివుడు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా రామ్మూర్తి, వీరన్న, కృష్ణ, అన్నపూర్ణ, చంద్ర ప్రకాష్, అప్పారావు, స్నేహ, స్వాతి, రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు సీఎం కేసీఆర్, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు, రాష్ట్ర అధ్యక్షులు కనక చంద్రం కోకన్వీనర్ గంగారపు రమేషలకి రాష్ట్ర అధ్యక్షులకు చంద్రంకి కృతజ్ఞతలు తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ కళాశాలల బలో పేతానికి కృషి చేస్తానని తెలియజేశారు.


విజయభేరి సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-గార్ల

హైదరాబాద్‌లోని తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభకు ఆదివారం మండలం నుండి భారీ కాన్వాయిలతో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డిల ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్ళారు. తొలుత మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విమోచన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. అమరవీరుల స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం సోనియాగాంధీ, విజయభేరీ సభకు బయలుదేరి న భారీ కాన్వాయిల ర్యాలీని మండల అధ్యక్షుడు ధనియాకుల.రామారావు,గుండా వెంకట రెడ్డిలు జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. రానున్న ఎన్నికలలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిల నాయకత్వంలో కేంద్రం లోను,రాష్ట్రంలోను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. విజయభేరి సభకు వెళ్లిన వారిలో నాయకులు మండ రాము, గుగులోత్ శ్రీను, జె.శ్రీనివాస్, ఎ.వెంకటేశ్వర్లు, బి.హతిరాం, బాదావత్ రవి, భూక్య నాగేశ్వరరావు, కె.కుమార్ గౌడ్,సురేష్, కె.జగదీష్ తదితరులు ఉన్నారు.

మట్టి వినాయకులనే పూజించండి : ఎస్ఐ

నవతెలంగాణ-నెల్లికుదురు



జరగబోయే వినాయక చవితి పండుగ వేడుకల్లో కేవలం మట్టితో తయారు చేసిన వినాయకులనే కొనుగోలు చేసి పూజించాలని నెల్లికుదురు ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్ అన్నారు. మండల కేంద్రంలోని డి మార్ట్ వారు తయారు చేసిన మట్టి వినాయకులను ఎస్సై క్రాంతి కిరణ్మండల కేంద్రంలోని పారిశ్రామిక వ్యాపారవేత్త వేముల బాబ్జి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణంలో చెడును అరికట్టేందుకు మన వంతు ప్రయత్నం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మంజునాథ ఫర్టిలైజర ప్రొప్రైటర్ యాకన్న డి మార్ట్ ప్రో ఫైటర్ సవీన్ శ్రీకాంత్ పాల్గొన్నారు.